జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | బుధవారం 8 జనవరి 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# టూరిస్ట్ హబ్‌గా కుప్పం



- మరో పార్టీ సింబల్ తెలియని నియోజకవర్గం నాది: సీఎం చంద్రబాబు
- కుప్పంలో చంద్రబాబు రెండో రోజు పర్యటన
- తనపై మూడు బాధ్యతలు ఉన్నాయని వెల్లడి
- టీడీపీ కార్యకర్తలను ఎంటర్ ప్రెన్యూర్లుగా తయారుచేస్తామని వ్యాఖ్యలు
- అప్పుడందరూ వెతుక్కుంటూ కుప్పం వస్తారు
- వివిధ నిర్మాణాలకు శంకుస్థాపన.. అనంతరం 'స్వర్ణ కుప్పం' సభకు హాజరు
- కుప్పం వచ్చే ప్రజల ఆయుష్షు పెరిగేలా చర్యలు తీసుకుంటామన్న చంద్రబాబు
- 2047 నాటికి కుప్పంను దేశంలోనే ఆదర్శ నియోజకవర్గం చేస్తామని వెల్లడి

**కుప్పం**

గత ఐదేళ్లలో ధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్నానని, ఓట్లేసి గెలిపించిన ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత తనపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే లక్ష్యంగా జన నాయకుడు పోర్టల్ ను రూపొందించామని, మొదట కుప్పంలో దీన్ని అమలు చేసి, ఆపై రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ అందుబాటులోకి తెస్తామని చెప్పారు .సీఎం చంద్రబాబు కుప్పం పర్యటన నేడు రెండో రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేనని అన్నారు. తనను 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, ఈ నియోజకవర్గ ప్రజలకు సైకిల్ గుర్తు తప్ప మరో పార్టీ సింబల్ తెలియదని, తనపై మొదటి నుంచి నమ్మకం చూపిస్తున్నారని అన్నారు. మారుమూల ప్రాంతమైన కుప్పం నియోజకవర్గంలో మరో పార్టీ జెండా ఎగరలేదని వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో కుప్పాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా స్వర్ణ కుప్పం విజన్ -2029కి రూపకల్పన చేశామని, ఇప్పుడు కుప్పం ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి న్యాయం చేయడం కోసం జన నాయకుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు వివరించారు. నాపై మూడు బాధ్యతలున్నాయి నేను పార్టీ అధ్యక్షుడిని. కుప్పం ఎమ్మెల్యేని. రాష్ట్ర ముఖ్యమంత్రిని. నాపై మూడు రకాల బాధ్యతలు ఉన్నాయి. ఎన్నికల - మిగతా3లో



## ఒక ప్లాన్ ప్రకారం ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేస్తున్నారు

- మీకు ఆ ఉద్దేశం ఉంది కాబట్టే నెట్‌వర్క్ ఆస్పత్రులకు ఇవ్వాల్సిన బకాయిలు నిలిపేశారు: జగన్
- ఆరోగ్య శ్రీ బకాయిలు రూ.3 వేల కోట్లు ఆపేశారన్న జగన్
- చంద్రబాబు గారూ ఆరోగ్య శ్రీపై మీకు ఎందుకింత కక్ష అంటూ ఆగ్రహం

**విజయవాడ**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు గారూ ఆరోగ్య శ్రీపై మీకు ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే ఒక ప్లాన్ ప్రకారం ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేసిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. మీకు ఆ ఉద్దేశం ఉంది కాబట్టే ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు ఇవ్వాల్సిన రూ.3 కోట్లను బకాయి పెట్టారని ఆరోపించారు. "ఆసుపత్రులకు వెళితే ఆరోగ్య శ్రీ లేదనే మాట వినిపిస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఈ ఎనిమిది నెలల కాలంలో ప్రజలు అప్పులు చేసి, ఆస్తులు తాకట్టు పెట్టి వైద్యం చేయించుకోవాల్సిన దుస్థితి ఎందుకు వచ్చింది? ప్రజల ఆస్తిగా వైసీపీ సృష్టించిన 17 వైద్య కళాశాలలను - మిగతా3లో




## మోగిన నగారా

- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన ఈసీ
- ఈవీఎంల గురించి సమాధానం ఇచ్చిన తర్వాత కూడా కొందరు ఈవీఎంల అవకతవకలపై మాట్లాడుతున్నారు
- ఈవీఎంలలో వైరస్, బగ్ కానీ, చెల్లని ఓట్లు కానీ ఉండవు
- రిగ్గింగ్‌కు అవకాశం లేదు
- ఇండియాలో 99 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు
- ఓటింగ్, మహిళా పార్టిసిపేషన్‌లో ఎన్నికల సంఘం కొత్త రికార్డులు సృష్టించింది
- త్వరలో 100 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లతో సరికొత్త రికార్డు నమోదు కానుంది

## పుస్తకాల బరువు తగ్గించండి...
# నాణ్యత పెంచండి!

- స్కూలు, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై మంత్రి లోకేశ్ సమీక్ష
- ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా సంస్కరణలపై చర్చ
- ఉన్నత విద్యలో క్యూఎస్ ర్యాంకింగ్స్ లక్ష్యంగా మార్పులు
- కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళిక ప్రక్షాళనకు కసరత్తు



**విజయవాడ**

పాఠశాల విద్య స్థాయిలో బాలలకు పుస్తకాల భారం తగ్గించి నాణ్యత పెంచేలా నూతన పాఠ్య ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. 2025-26 విద్యాసంవత్సరంలో కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళిక సమూల ప్రక్షాళనపై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖాధికారులతో మంత్రి లోకేశ్ ఉండవల్లి నివాసంలో 4 గంటలకు పైగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా సంస్కరణలు చేపట్టాలని అన్నారు. స్కూలు ఎడ్యుకేషన్ లో జీవో నెం. 117కు ప్రత్యామ్నాయం విషయంలో ఎమ్మెల్యేలు, స్కూలు మేనేజ్ మెంట్ కమిటీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్లేస్కూలు పాలసీపై కూడా సమావేశంలో చర్చసాగింది. పాఠ్యాంశాల్లో నైతికవిలువల అంశాలను ప్రవేశపెట్టడంతోపాటు సెమిస్టర్ వైజ్ గా వేర్వేరు టెక్స్ట్ బుక్స్ కాకుండా ఒకే పుస్తకాలు రెండుసెమిస్టర్ల పాఠ్యాంశాలు ఉండేలా రూపొందించే అంశాన్ని పరిశీలించాలన్నారు. దీనివల్ల పాఠశాల విద్యార్థులకు పుస్తకాల భారం తగ్గించవచ్చని సూచించారు. ఎటువంటి విమర్శలకు తావీయకుండా పారదర్శకంగా డిఎస్సీని నిర్వహించేలా చర్యలు - మిగతా3లో



## ఫాస్టాగ్ తప్పనిసరి..!

- అక్కడ ఏప్రిల్ 1 నుంచి అన్ని వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరి..!
- వాహనానికి ఫాస్టాగ్ అంటించి ఉంటే టోల్ ప్లాజాల దగ్గర ఆగాల్సిన అవసరం ఉండదు.
- అందరూ ఫాస్టాగ్‌లను తీసుకోకపోవడంతో పూర్తిగా రద్దీ తగ్గడం లేదు.
- అన్ని వాహనాల యజమానులు ఫాస్టాగ్‌లను తీసుకోవడం తప్పనిసరి చేసింది.



## సీఎం నివాసం నుంచి నన్ను మళ్లీ గెంటేశారు

- అతిషి సంచలన వ్యాఖ్యలు
- అవసరమైతే ఢిల్లీ ప్రజల ఇళ్లకు వెళ్లి అక్కడ ఉండటానికి కూడా తాను సిద్ధమే
- బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం నన్ను సీఎం నివాసం నుంచి సోమవారం రాత్రి గెంటేసింది
- ఇలా జరగడం గత మూడు నెలల్లో ఇది రెండోసారి
- ఇళ్లు లాక్కోవడం, మాపై బురదచల్లడం, కుటుంబ సభ్యులపై నిందలు వేయడం వంటి పనులతో మమ్మల్ని పనిచేయకుండా చూడాలనేది బీజేపీ ఆలోచనగా ఉంది.

# ఇరిగేషన్ శాఖ అధికారులకు గుడ్ న్యూస్

- గత జగన్ ప్రభుత్వ హయాంలో.. సంక్షేమంపై దృష్టి పెట్టారు
- దీంతో రాష్ట్రాభివృద్ధిని అంతగా పట్టించుకోలేదు.
- రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండా పోయింది
- గత జగన్మోహన్ రెడ్డి తుగ్లక్ పాలన ఫలితంగా అన్ని శాఖల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారు
- అడ్‌హాక్ పదోన్నతులకు ఉన్న అడ్డంకులను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి**

సమస్యలను పరిష్కరించి.. అడ్‌హాక్ పదోన్నతులకు ఉన్న అడ్డంకులను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఇరిగేషన్ శాఖ అధికారులకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు భరోసా ఇచ్చారు. మంగళవారం విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడిని ఇరిగేషన్ ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. గత ప్రభుత్వ హయాంలో పదోన్నతులు లేక ఎంతో నష్టపోయామని మంత్రి రామానాయుడు దృష్టికి వారు తీసుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో మంత్రి నిమ్మల రామానాయుడు పైవిధంగా స్పందించారు. గత జగన్మోహన్ రెడ్డి తుగ్లక్ పాలన ఫలితంగా అన్ని శాఖల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని ఆయన పేర్కొన్నారు. దీనిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా డీఈ స్థాయి నుంచి సీఈ స్థాయి వరకు వందల సంఖ్యలో ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు లబ్ధిపొందనున్నారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో.. సంక్షేమంపై దృష్టి పెట్టారు. దీంతో రాష్ట్రాభివృద్ధిని అంతగా పట్టించుకోలేదు. దాంతో బటన్ నొక్కే - మిగతా3లో



# మోగిన నగారా

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు-2025 షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో ఎన్నికలను నిర్వహించనున్నట్టు తెలిపింది. ఫలితాలు ఫిబ్రవరి 8న వెలువడుతాయని పేర్కొంది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ ప్లీనరీ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆ వివరాలను వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుంది. జనవరి 17వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. 18న నామినేషన్ల పరిశీలన ఉంటుంది, 20వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

ఢిల్లీలో 1.55 కోట్ల ఓటర్లు ఉన్నారని, వీరిలో 83.49 లక్షల పురుష ఓటర్లు, 71.74 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని, ఐదోసారి ఓటింగ్‌లో పాల్గొంటున్న వారు 2.08 లక్షల మంది ఉన్నారని చెప్పారు. 25.89 లక్షల మంది యువ ఓటర్లు (20-29) ఉన్నట్టు తెలిపారు. ఢిల్లీలో13,033 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**ఎన్నికల్లో అవకతవకలకు తావులేదు**

నిర్దిష్ట గ్రూపులను టార్గెట్ చేసుకుని ఓటర్ల జాబితాలో వారి పేర్లు తొలగించడం, కొందరి పేర్లు చేర్చడం జరిగిందని కొందరు (రాజకీయ పార్టీలు) చేస్తున్న దుష్ప్రచారాన్ని రాజీవ్ కుమార్ తోసిపుచ్చారు. ఈవీఎంల గురించి సమాధానం ఇచ్చిన తర్వాత కూడా కొందరు ఈవీఎంల అవకతవకలపై మాట్లాడుతున్నారని అన్నారు. ఈవీఎంలలో వైరస్, బగ్ కానీ, చెల్లని ఓట్లు కానీ ఉండవని, రిగ్గింగ్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇండియాలో 99 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారని, ఓటింగ్, మహిళా పార్టిసిపేషన్‌లో ఎన్నికల సంఘం కొత్త రికార్డులు సృష్టించిందని, త్వరలో 100 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లతో సరికొత్త రికార్డు నమోదు కానుందని చెప్పారు. మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటడం దేశంలో మహిళా సాధికారతను బలంగా చాటుతోందన్నారు.




కాగా, ఢిల్లీ ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితి ఫిబ్రవరి 23వ తేదీతో ముగియనుంది. 2020 అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను అప్పట్లో జనవరి 6న ప్రకటించగా, ఫిబ్రవరి 8న పోలింగ్ జరిగింది. ఫిబ్రవరి 11న ఫలితాలు ప్రకటించారు. ఆ ఎన్నికల్లో 70 అసెంబ్లీ స్థానాల్లో ఆప్ 62 స్థానాలు గెలుచుకుని విజయభేరి మోగించింది. బీజేపీ 8 సీట్లు దక్కించుకుంది. 2013, 2015, 2020లో జరిగిన ఎన్నికల్లో ఆప్ విజయం సాధించి వరుసగా నాలుగో సారి ఢిల్లీలో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది. ఒక్కసారి ఛాన్స్ ఇవ్వడంటూ అభివృద్ధి మంత్రంతో ఈసారి ఎన్నికల్లో బీజేపీ ప్రజల ముందుకు వెళ్తోంది. కాంగ్రెస్ పార్టీ సైతం బీజేపీ, ఆప్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నందున కాంగ్రెస్ ఒక్కటే ప్రత్యామ్నాయమని, ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేస్తోంది.

ఈవీఎం అవకతవకలు, రిగ్గింగ్‌కు తావులేదు: ఈసీ

నిర్దిష్ట గ్రూపులను టార్గెట్ చేసుకుని ఓటర్ల జాబితాలో వారి పేర్లు తొలగించడం, కొందరి పేర్లు చేర్చడం జరిగిందని కొందరు (రాజకీయ పార్టీలు) చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తోసిపుచ్చారు. ఈవీఎంల గురించి సమాధానం ఇచ్చిన తర్వాత కూడా కొందరు ఈవీఎంల అవకతవకలపై మాట్లాడుతున్నారని అన్నారు. ఈవీఎంలలో వైరస్, బగ్ కానీ, చెల్లని ఓట్లు కానీ ఉండవని, రిగ్గింగ్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇండియాలో 99 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారని, ఓటింగ్, మహిళా పార్టిసిపేషన్‌లో ఎన్నికల సంఘం కొత్త రికార్డులు సృష్టించిందని, త్వరలో 100 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లతో సరికొత్త రికార్డు నమోదు కానుందని చెప్పారు. మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటడం దేశంలో మహిళా సాధికారతను బలంగా చాటుతోందన్నారు

ఎన్నికల జాబితాలో అవకతవకలపై ఇప్పటికీ కథనాలు వస్తున్నాయని, ఈ విషయంలో 70 స్టెప్స్ ఉంటాయని, ఎన్నికల జాబితా, ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంలు, పోలింగ్ స్టేషన్లు, ఫార్స్ 17 (సీ), కౌంటింగ్ స్టేషన్లు ఉంటాయన్నారు. పార్టీలు, అభ్యర్థులు అక్కడ తమతో ఉంటారని చెప్పారు. "ఎన్నికల జాబితాలు రూపొందించేటప్పుడు రెగ్యులర్ సమావేశాలు ఉంటాయి. ఫామ్-6 లేకుండా సాధ్యం కాదు. ప్రతి దశలోనూ బీఎల్ఏను నియమించుకునే హక్కు ఉంటుంది. అభ్యంతరాలు తలెత్తితే ప్రతి పార్టీతో షేర్ చేసుకుని దానిని వెబ్‌సైట్‌లో ఉంచుతాం. ఫామ్7 సమర్పించేంత వరకూ పేర్లు తెలగించడం సాధ్యం కాదు" అని రాజీవ్ కుమార్ తెలిపారు.

ఎన్నికల షెడ్యూల్ ఇదే..

రాజీవ్ కుమార్ ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుంది. జనవరి 17వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. 18న నామినేషన్ల పరిశీలన ఉంటుంది, 20వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. ఢిల్లీలో 1.55 కోట్ల ఓటర్లు ఉన్నారని, వీరిలో 83.49 లక్షల పురుష ఓటర్లు, 71.74 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని, ఐదోసారి ఓటింగ్‌లో పాల్గొంటున్న వారు 2.08 లక్షల మంది ఉన్నారని రాజీవ్ కుమార్ చెప్పారు. 25.89 లక్షల మంది యువ ఓటర్లు (20-29) ఉన్నట్టు తెలిపారు. ఢిల్లీలో13,033 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# టీడీఆర్ లెక్క 150 కోట్లపైనే

**తిరుపతి :** తిరుపతి నగర పాలక సంస్థకు ఏకంగా 150కోట్లు రూపాయలు నష్టం చేకూర్చారని విజిలెన్స్ నివేదికలో తేల్చింది. మాస్టర్ ప్లాన్ రహదారుల కోసం సేకరించిన అస్తులను కమర్షియల్ గా మార్చి వాటి విలువ పెంచి అయిన వారికి ఇష్టానుసారం టీడీఆర్ బాండ్స్ ఇచ్చారని దీంతో నగర పాలక సంస్థ నష్ట పోయిందని నివేదిక తేల్చి చెప్పింది. మాస్టర్ ప్లాన్ రహదారుల పేరుతో భూమన గ్యాంగ్ చేసిన దందా బయటపడిందని అంటున్నారు. ఈ స్కాంలో భూమనతో పాటు పలువురు వైసీపీ నేతలు, ప్రభుత్వం యంత్రాంగం మెడకు ఈ ఉచ్చు బిగుసుకోవడం ఖాయమంట.వైసీపీ పాలకులు అయిన వారికి ఇష్టానుసారం ప్రభుత్వ ధనాన్ని దోచి పెట్టారు. వివిధ పథకాల పేరుతో తమ వారికి అయాచిత లబ్ధి చేకూర్చారు. దీంతో పాటు తాము లబ్ధిపొందారు..ఈ విధంగా జరిగింది తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణం.. మొత్తం మాస్టర్ ప్లాన్ రహదారుల్లో ఏకంగా 104 రహదారుల నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు చేశారు. 2003 సంవత్సరం చివర్లో హడావుడిగా నిర్మాణం పనులు నెత్తికెత్తుకున్నారు.. ఇందులో బాగంగా 23 రహదారుల నిర్మాణం పూర్తి చేసారు.అయితే వాటి కోసం 1,389 అస్తులను సేకరించారు. వారికి పరిహారం ఇవ్వడానికి నిధులు లేక పోవడంతో టీడీఅర్ బాండ్ల ఇవ్వడం మొదలు పెట్టారు. అక్కడే అసలు మతలబు జరిగింది. . ఆ రహదారులు వేస్తుంది తమ అస్తుల విలువ పెంచుకోవడానికే అని అప్పట్లో విమర్శలు వచ్చాయి.. దానికి తగ్గట్లు గానే వైసీపీ హయాంలో రహదారులు వేసిన ప్రాంతాలలో ఆ పార్టీ కీలక నేతలు అయిన సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డితో పాటు స్థానిక నేతలు, కార్పొరేటర్ల , చివరికి గల్లీ నేతల అస్తులు కూడా ఉన్నాయి. కొత్త రహదారులు వేయడం పుణ్యమాని వాటి ధరలు పెరిగి పోయాయి.ఇక అదే సమయంలో సదరు నాయకులు తమ అస్మదీయులకు న్యాయం చేయాలని భావించారు. అందులో భాగంగా రెసిడెన్షియల్ ఏరియాలను సైతం కమర్షియల్‌గా మార్చి వేశారు.. అందుకు గాను తమ వారితో అప్పటి కప్పుడు రహదారి వేస్తున్న ప్రాంతాలలో కమర్షియల్ షెడ్స్ వేయించడం లాంటి కార్యకలాపాలు



చేయించారు. చిన్న పాటి హోటల్స్ పెట్టించారు. వాటిని చూపిస్తూ అ ఏరియా మొత్తం కమర్షియల్ లెక్కలతో రికార్డులు తయారు చేయించారు. ఆ విధంగా వారు చేయడంతో పెద్ద ఎత్తున నగర పాలక సంస్థ కు ఖజానాకు నష్టం వాటిల్లింది. దానికి తోడు రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారులతో మార్కెట్ వాల్యు పెంచి అంచనాలు వేయించారు.మాస్టర్ ప్లాన్ రహదారుల కోసం మొత్తం 1,389 అస్తులను సేకరించగా అందులో టీడీఅర్ బాండ్ల జారీకి అర్హమైనవని 1,149గా తేల్చారు. ఎన్నికల లోపే హడావుడిగా 442 బాండ్ల ను జారీ చేశారు. ఇంకా 707 ఆస్తులకు సంబంధించి బాండ్ల ను జారీ చేయాల్సి ఉంది. అప్పట్లోనే వీటి పైన టీడీపీ పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించడంతో వాటిపై అప్పటి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అయిన లక్ష్మి విచారణకు అదేశించారు. దాంతో మిగతా స్థలాలకు టీడీఆర్ బాండ్లు జారీ చేయలేక పోయారు. జారీ చేసిన టీడీఆర్ బాండ్ల విలువ 850 కోట్లు కాగా అందులో అనవసరంగా 150 కోట్లు పెంచారని .. వాస్తవ విలువ 700 కోట్లుగా విజిలెన్స్ తేల్చి చెప్పింది.మొత్తం వ్యవహారంలో కీలక పాత్ర పోషించింది మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డేనంట.. భూమనతో పాటు ఆయన కూమారుడు మాజీ డిప్యూటీ మేయర్, గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన భూమన అభినయ్‌రెడ్డితో పాటు అప్పట్లో పనిచేసిన నగర పాలక సంస్థ కమిషనర్ హారిత, టౌన్ ప్లానింగ్ , నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారులు దందా మొత్తం నడిపించారని అంటున్నారు. భూమన కరుణాకరరెడ్డి పర్సనల్‌గా తీసుకుని నడిపించిన ఈ తతంగంలో ఎవరి వాటాలు వారికి ముట్టాయంటున్నారు. మొత్తం వ్యవహారంపై విజిలెన్స్ విచారణ జరుగుతుండటంతో మరింత మంది పాత్ర బయటపడే అవకాశముందంట. దీనికి సంబంధించి తమ కంటే రిజిష్టేషన్ శాఖ సిబ్బంది ప్రధానంగా ఇరుక్కు పోతారని? తమకేమి నష్టం లేదని తిరుపతి టౌన్ ప్లానింగ్ అధికారులు అంతర్గత సంభాషణల్లో అంటున్నారంట.. మొత్తం మీద మున్సిపల్ శాఖ సైతం దీనిపై అనంతపురం అర్జేడీ విశ్వనాథ్ అధ్వర్యంలో ఎంక్వయిరీ చేయించింది. ఆ నివేదిక కూడా బయట పడితే ఈ కుంభకోణంలో తిమింగలాలతో పాటు చిన్నా చితకా చేపల భాగోతం కూడా బయటపడుతుందంటున్నారు.

## మరికొద్ది రోజుల్లో బడ్జెట్ .. ఎలా ఉండబోతోంది?

**న్యూఢిల్లీ :** మరికొద్ది రోజుల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025- 26 ఆర్థిక బడ్జెట్‌ను ప్రజల ముందుకు తీసుకురానున్నారు. అలాంటి వేళ.. ఈ బడ్జెట్‌లో కొత్త పన్ను విధానం ఎలా ఉండబోతుంది. భవిష్యత్తులో పన్నులను సులభతరం చేస్తారా? ఉద్యోగస్తులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూర్చేలా మంత్రి నిర్మలమ్మ ఏమైనా మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టే అవకాశాలున్నాయా? అనే సందేహాలు సర్వత్ర వ్యక్తమవుతోన్నాయి. అయితే రానున్న బడ్జెట్‌లో కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోనేందుకు పన్ను చెల్లింపుదారులను ప్రోత్సహించేందుకు అవకాశం ఉందని సమాచారం. అందులోభాగంగా పన్నుల వ్యవస్థను సరళీకృతం చేయడంపై ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అందుకోసం ఈ బడ్జెట్‌లో ఆకర్షణీయమైన మార్పులు చేయాలని ఆర్థిక మంత్రి నిర్మలమ్మ ఆలోచనతో ఉన్నట్లు ఓ చర్చ అయితే సాగుతోంది. 2020 నాటి బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానం ద్వారా పన్ను రేట్లను తగ్గించారు. అందులో చాలా మినహాయింపులు ఇచ్చారు. తద్వారా పన్నుల ప్రక్రియను సులభతరం చేశారు. సంప్రదాయ పన్ను ప్రయోజనాలను వదులు కోవడానికి సిద్ధంగా ఉన్న వారికి స్వల్ప పన్ను రేట్లు ఇస్తామని వాగ్దానం చేశారు. దీంతో ప్రత్యామ్నాయంగా ఆరు శ్లాబ్‌లతో కూడిన పన్ను విధానాన్ని తీసుకు వచ్చారు. ఉదాహరణకు.. ఏడాదికి రూ.15 లక్షలు సంపాదించే వ్యక్తి ప్రస్తుతం రూ.1.95 లక్షల పన్నులు చెల్లిస్తున్నారు. అదే పాత విధానంలో రూ.2.73 లక్షలగా ఉండేది. ఇక పన్ను చెల్లింపుదారులు.. పాత, కొత్త పన్నుల చెల్లించే విధానాల్లో దేనినైనా ఎంచుకోవచ్చనే విధానాన్ని తీసుకు వస్తున్నట్లు తెలుస్తోంది. అయితే 2021, 2022 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానం అమలు చేయలేదు. కానీ 2023 బడ్జెట్‌లో గణనీయమైన మార్పులను తీసుకు వచ్చారు. కొత్త పన్ను విధానం అంటే.. ఐటీఆర్ ఇ -ఫైలింగ్ పోర్టల్‌లో డిఫాల్ట్ ఎంపికగా మారింది. ఇక పన్ను చెల్లింపుదారులు ఇప్పటికీ పాత పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. అలాగే వారు తమ రిటర్న్‌లను దాఖలు చేసే ముందు తప్పని సరిగా.. తమ ఎంపికను స్పష్టం చేయాల్సి ఉంది. అలాగే కీలక మార్పులు సైతం చేశాయి. వార్షిక వేతనం రూ. 7 లక్షలు సంపాదన వరకు పన్నును మినహాయించారు. అలాగే ఆరు ట్యాక్స్ స్లాబ్‌లను ఐదుకు కుదించారు. ప్రాథమిక మినహాయింపు పరిమితి రూ. 2.5 లక్షల నుంచి రూ. 3 లక్షలకు పెంచారు. జీతం పొందే వ్యక్తులకు రూ. 50 వేల సాండర్డ్ డిడక్షన్‌ను ప్రవేశపెట్టారు. ఇక 2024 బడ్జెట్‌లో మాత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరి ముఖ్యంగా జీతం తీసుకునే ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ది చేకూర్చారు. దీంతో స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75,000కి పెంచబడింది. అలాగే ప్రైవేట్ రంగంలో పని చేసే ఉద్యోగులు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో పెట్టుబడుల కోసం వారి ప్రాథమిక జీతంలో 14% వరకు తగ్గింపునకు అర్హులుగా నిర్ణయించారు. మరికొద్ది రోజుల్లో ప్రజల ముందుకు రానున్న ఈ బడ్జెట్‌లో.. మధ్య తరగతి ప్రజలు, పన్ను చెల్లింపుదారుల ఆర్థిక స్థితిగతలను పట్టించుకోని వారికి అనుగుణంగా ఈ పన్ను విధానంలో మార్పులు ఉంటాయనే భావన వ్యక్తమవుతోంది.

## పార్టీకి, పదవికి ట్రూడో రాజీనామా

**న్యూఢిల్లీ :** కొద్ది గంటల ఊహాగానాల తర్వాత కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో లిబరల్ పార్టీ నాయకత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన పదవికి, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయనున్నట్లు సంచలన ప్రకటన చేశారు. కొత్త నాయకుడిని ఎన్నుకునే వరకూ ఆయన ప్రధానిగా కొనసాగనున్నారు. ఈ క్రమంలో ఆ దేశ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కొత్త నాయకత్వాన్ని ఎన్నుకున్న తర్వాత బాధ్యతల నుంచి వైదొలుగుతానని ట్రూడో చెప్పారు. ఆయన రాజీనామాతో దాదాపు 10 ఏళ్ల అధికారానికి ముగింపు పలికినట్లవుతుంది. కాగా.. దేశవ్యాప్తంగా ట్రూడోపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోవడంతో.. లిబరల్ పార్టీ ఎన్నికల్లో గెలిచే అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఈ క్రమంలో సొంత పార్టీ నేతల నుంచి కొంతకాలంగా డిమాండ్లు వచ్చిన నేపథ్యంలో ఆయన ఈ మేరకు ప్రకటించారు.

## ఫాస్టాగ్ తప్పనిసరి..!




దేశంలోని టోల్ ప్లాజాలలో టోల్ ట్యాక్స్ చెల్లించడానికి ఫాస్టాగ్ లను వినియోగిస్తున్నారు. వాహనానికి ఫాస్టాగ్ అంటించి ఉంటే టోల్ ప్లాజాల దగ్గర ఆగాల్సిన అవసరం ఉండదు. వాహనానికి అంటించి ఉన్న ఫాస్టాగ్ స్టిక్కర్ అటోమేటిక్‌గా స్కాన్ అవుతుంది. వాహనదారుడి బ్యాంకు ఖాతా నుంచి టోల్ రుసుము నేరుగా డిడక్ట్ అయ్యి టోల్ ప్లాజా ఖాతాలో చేరుతుంది. ఫాస్టాగ్‌ల ద్వారా కాకుండా నగదు రూపంలో టోల్ ఫీజు చెల్లించాలంటే ఒక్కో వాహనదారుడికి కనీసం ఒక నిమిషం సమయం పడుతుంది. దాంతో వాహనాదారులు బారులు తీరి చాలాసేపు వేచిచూడాల్సి వస్తుంది. అందుకే ఫాస్టాగ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి నుంచి టోల్ ప్లాజాల దగ్గర రద్దీ కొంతమేరకు తగ్గింది. అయితే అందరూ ఫాస్టాగ్‌లను తీసుకోకపోవడంతో పూర్తిగా రద్దీ తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. టోల్ ప్లాజాల దగ్గర నగదు చెల్లింపుల కోసం వాహనాల క్యూలైన్‌లు లేకుండా చేయడం కోసం.. పూర్తిస్థాయిలో ఫాస్టాగ్‌లను అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించింది. అంటే అన్ని వాహనాల యజమానులు ఫాస్టాగ్‌లను తీసుకోవడం తప్పనిసరి చేసింది. దాంతో టోల్ ప్లాజాల దగ్గర నగదు చెల్లింపులకు ఫుల్‌స్టాప్ పెట్టబోతోంది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఈ నూతన నిబంధనను అమల్లోకి తేనున్నట్లు ప్రకటించింది.

## సీఎం నివాసం నుంచి నన్ను మళ్లీ గెంటేశారు..



**న్యూఢిల్లీ:** సీఎం అధికార నివాసం నుంచి బీజేపీ తనను మరోసారి గెంటేసిందని ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సంచలన వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే ఢిల్లీ ప్రజల ఇళ్లకు వెళ్లి అక్కడ ఉండటానికి కూడా తాను సిద్ధమేనని అన్నారు. "ఈ రోజు అసెంబ్లీ ఎన్నికల తేదీలను ప్రకటించారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం నన్ను సీఎం నివాసం నుంచి సోమవారం రాత్రి గెంటేసింది. ఇలా జరగడం గత మూడు నెలల్లో ఇది రెండోసారి. ఇళ్లు లాక్కోవడం, మాపై బురదచల్లడం, కుటుంబ సభ్యులపై నిందలు వేయడం వంటి పనులతో మమ్మల్ని పనిచేయకుండా చూడాలనేది బీజేపీ ఆలోచనగా ఉంది. వాళ్లు మా ఇళ్లు లాక్కుని, మా పనులను అడ్డుకోవచ్చు కానీ ఢిల్లీ ప్రజల కోసం పనిచేయాలనే మా తపనను అడ్డుకోలేరు. అవసరమైతే ఢిల్లీవాసుల ఇళ్లకు వెళ్లి వాళ్లతోనే ఉండి ప్రజల కోసం పని చేస్తాను" అని అతిషి తెలిపారు. మూడు నెలల క్రితం కూడా ఇలాగే చేశారని, తన వస్తువులన్నింటినీ రోడ్డుపైకి విసిరేశారని అతిషి ఆక్షేపణ తెలిపారు. బీజేపీ ఒకటి గుర్తుంచుకోవాలని, ఇవాళ మరోసారి సీఎం నివాసం నుంచి గెంటేసినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకొంటామని చెప్పారు. ఢిల్లీలోని ప్రతి మహిళలకు ప్రతినెలా రూ.2,100 ఆర్థిక సాయం, పూజారులు, గ్రంథులకు రూ.18,000 గౌరవ వేతనం, వయోవృద్ధులకు సంజీవని యోజన కింద ఉచిత వైద్యం అందించేదుకు తాము వాగ్దానం చేశామని, దానికి కట్టుబడి ఉంటామని తెలిపారు.

## అది కాంప్రమైజ్డ్ కమిషన్ ఆఫ్ ఇండియా..
## ఈసీపై ఆదిత్య థాకరే కామెంట్స్




కేంద్ర ఎన్నికల సంఘంపై ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ నాయకుడు, మహారాష్ట్ర మాజీ మంత్రి ఆదిత్య థాకరే తీవ్ర విమర్శలు చేశారు. ఈవీఎంల ట్యాంపరింగ్ సాధ్యం కాదంటూ భారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. ఈవీఎంల ట్యాంపరింగ్ కచ్చితంగా జరుగుతున్నదని థాకరే ఆరోపించారు. ట్యాంపరింగ్ జరగడంలేదని సీఈసీ ఏ ఆధారంతో చెబుతున్నారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఒక ఎక్స్‌పెరిమెంట్ చేయాలని.. ఈవీఎంలను, బ్యాలెట్ పేపర్లను పక్కపక్కన పెట్టి వాటిని ట్యాంపరింగ్ చేయవచ్చో లేదో గమనించాలని ఆదిత్య థాకరే సూచించారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరు చూస్తే.. అది కాంప్రమైజ్డ్ కమిషన్ ఆఫ్ ఇండియాలా కనిపించిందని వ్యాఖ్యానించారు. ఇవాళ ఉదయం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఈవీఎంల గురించి మాట్లాడారు. ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతున్నదన్న ప్రతిపక్షాల విమర్శలను ఆయన తోసిపుచ్చారు. ఈవీఎంల ట్యాంపరింగ్ సాధ్యంకాదని, ఈవీఎంల ట్యాంపరింగ్ చేయవచ్చునడానికి ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. ఈవీఎంలను అనుమానించాల్సిన అవసరం లేదని చెప్పారు.

# టూరిస్ట్ హబ్‌గా కుప్పం

-మొదటిపేజీ తరువాయి

సమయంలో టీడీపీ కార్యకర్తలు మేమిచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లేయించారు. పార్టీ అధ్యక్షుడిగా ఆ హామీలు నెరవేర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అలాగే కుప్పం ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజల బాగోగులు నేను చూసుకోవాలి. స్థానికులు వారి సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చేందుకు వీలుగా జన నాయకుడు పోర్టల్ తీసుకొచ్చాం. ఇక్కడ నా పీఏ, కడా అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారు. నేను ఎమ్మెల్యేగా చేయాల్సిన బాధ్యతలను వారు నాకు ఎప్పటికప్పుడు తెలియజేస్తుంటారు. తద్వారా బాధితుల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాను.

ఇక ప్రభుత్వ సమస్యలన్నీ %గా+=ా%కు వెళతాయి. గ్రీవెన్స్ , భూ సమస్యలు, సీఎంఆర్ఎఫ్ వంటివి ప్రభుత్వం చూస్తుంది. టీడీపీ కార్యకర్తలను ఎంటర్ ప్రెన్యూర్లుగా తయారుచేస్తాం

పార్టీని తమ భుజాలపై మోస్తున్న కార్యకర్తలను ఎంటర్ ప్రెన్యూర్లు గా తయారుచేస్తాం. టీడీపీ సభ్యత్వాలు కోటికి చేరువగా రావడం సంతోషాన్నిస్తోంది. టీడీపీకి కార్యకర్తలే బలం. కష్ట సమయంలో పార్టీకి అండగా నిలబడ్డ కార్యర్తలను కుటుంబసభ్యుల్లా చూసుకుంటున్నాము. ప్రతి కార్యకర్తకు రూ. 5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నాము. వారి పిల్లల చదువులు, ఉద్యోగ, ఉపాధికి ఆర్థిక చేయూత అందిస్తున్నాము. పార్టీకి సేవ చేసిన వారందరికీ న్యాయం చేస్తాము. పార్టీ కార్యకర్తలకు ఆమోదయోగ్యమైన వారికే పదవులు ఇస్తాము.

**వ్యవస్థలను నాశనం చేసి పోయారు**

గత పాలకులు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. అప్పులకుప్పగా రాష్ట్రాన్ని మార్చేశారు. అరాచక పాలనను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధించారు. జైలు పాల్జేశారు. చివరకు మీడియా ప్రతినిధులపైనా కేసులు పెట్టారు. ఒక ఆర్డర్ తెచ్చి మీడియాపై కేసులు ఎత్తేస్తాం. భూములకు సంబంధించిన ఫైళ్లన్నీ తారుమారు చేసిన ఘనులు వైసీపీ నేతలు. భూములను కబ్జా చేసేశారు. రెవెన్యూ సదస్సుల్లో ఆ దస్త్రాలన్నింటినీ సరిదిద్దుతున్నాం. యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు తీసుకొస్తున్నాం. రాష్ట్రంలో కరవును పారద్రోలి, నీటి భద్రత కల్పించేందుకు గోదావరి పెన్నా నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టాము. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకొస్తాను. ఆపై కుప్పానికీ నీరు అందిస్తాను. అలాగే హంద్రినీవా పనులను జూన్ కల్లా పూర్తి చేసి కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొస్తాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

**అప్పుడందరూ వెతుక్కుంటూ కుప్పం వస్తారు**

సొంత నియోజకవర్గం కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన నేడు రెండో రోజు కూడా కొనసాగింది. కుప్పంలో పలు నిర్మాణ పనులకు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. మదర్ డెయిరీ, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణాల భూమిపూజలో పాల్గొన్నారు. కడా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులతోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు.

అనంతరం ఏర్పాటు చేసిన 'స్వర్ణ కుప్పం' సభలో చంద్రబాబు ప్రసంగిస్తూ... రానున్న 23 ఏళ్లలో కుప్పం భారతదేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంలా ఉండాలని అన్నారు. ఎవరన్నా చదువుకోవాలంటే బెంగళూరుకు వెళ్లడం కాదు, కుప్పానికి రావాలి... అలాంటి విద్యాసంస్థలను ఇక్కడికి తీసుకువస్తామని వివరించారు.

ఇవన్నీ కాకుండా, అత్యంత నివాసయోగ్యమైన ప్రదేశంగా కుప్పంను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కుప్పానికి వచ్చే



ప్రజలకు ఆరోగ్యం పెరగాలి... సాధారణంగా బెంగళూరు కంటే కుప్పం వచ్చే వాళ్లకు 20-30 ఏళ్లు ఎక్కువగా ఆయుష్షు పెరిగే పరిస్థితి వస్తే... అప్పుడందరూ వెతుక్కుంటూ కుప్పానికి వస్తారు అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంత పరిశుభ్రమైన ప్రాంతంగా కుప్పంను తయారు చేస్తాం అని స్పష్టం చేశారు. అందుకు మీ అందరి సహకారం అవసరం అని అన్నారు. అంతేగాకుండా, కుప్పంను ఒక టూరిస్ట్ హబ్ గా మార్చుతామని, వీకెండ్ లో బెంగళూరు నుంచి ఇక్కడికి వచ్చేలా చేస్తామని చెప్పారు. ఇక, నిడమూరులో ఇళ్లపై సోలార్ కరెంటు ఉత్పత్తికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో ప్రకృతి సేద్యం బాగా విస్తరించాల్సిన అవసరం ఉందని, ప్రకృతి సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు మంచి ధర వస్తుందని అన్నారు. మైక్రో కిరాణా దుకాణాల యజమానులకు లాభాలు రావాలని ఆకాంక్షిస్తున్నట్టు చంద్రబాబు తెలిపారు. టాటా సంస్థ సహకారంతో అందరికీ అధునాతన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

**కుప్పంలో జన నాయకుడు పోర్టల్ ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఇవాళ ఆయన కుప్పం టీడీపీ కార్యాలయానికి వచ్చారు. జన నాయకుడు పోర్టల్ ను, సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. కుప్పం ప్రజలు తమ సమస్యలపై జన నాయకుడు కేంద్రంలో వినతిపత్రాలు అందించవచ్చు. ఈ కేంద్రంలోని సిబ్బంది ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటిని ఆన్ లైన్ లో నమోదు చేస్తారు. ఆ సమస్యలు పరిష్కారం అయ్యాక ఆ వివరాలను ఆన్ లైన్ లో పొందుపరుస్తారు. నేడు ఈ జన నాయకుడు కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు... పనితీరును పరిశీలించారు. జన నాయకుడు కేంద్రం ప్రస్తుతానికి పైలట్ ప్రాజెక్టుగా కుప్పంలో అమలు చేస్తున్నారు. దీని పనితీరు ఆధారంగా, త్వరలో రాష్ట్రవ్యాప్తం చేయనున్నారు.

**నేరుగా ముఖ్యమంత్రి పరిశీలించేలా...**

ప్రతి అర్జీ, పరిష్కారం ఎంత వరకు వచ్చిందనేది నేరుగా సీఎం చూసేలా జన నాయకుడు పోర్టల్ లో డాష్ బోర్డ్ కూడా ఏర్పాటు చేశారు. దీన్ని బట్టి సమస్యలు సత్వరం పరిష్కారం అవుతున్నాయా...లేదా అన్నదాన్ని సీఎం ప్రత్యక్షంగా చూడొచ్చు. నేరుగా జన నాయకుడు కేంద్రానికి రాలేని వాళ్ల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నంబర్ కూడా ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా జన నాయకుడు పోర్టల్ లో నమోదైన సమస్యల పరిష్కారంపై కాల్ సెంటర్ నుంచి అర్జీదారులకు ఫోన్ చేసి వారి అభిప్రాయం కూడా తీసుకుంటారు. సంతృప్తిగా ఉన్నారా...అసంతృప్తిగా ఉన్నారా...అసంతృప్తిగా ఉంటే దానికి గల కారణాలను తెలుసుకుంటారు. మీడియాలో వచ్చే ప్రజాసమస్యలను కూడా గుర్తించి సూమోటోగా జననాయకుడు పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.

**గన్నవరం ఎయిర్ పోర్టును కూచిపూడి థీమ్ తో ఆధునికీకరణ: సీఎం చంద్రబాబు**

నన్ను గుండెల్లో పెట్టుకుని ఇంతవాణ్ణి చేసిన కుప్పం ప్రజల రుణం తీర్చుకునేందుకే స్వర్ణ కుప్పం విజన్ - 2029 డాక్యుమెంట్ రూపొందించానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. పేదరిక నిర్మూలన, పరిశ్రమలు, ఉద్యోగ కల్పన, నైపుణ్య శిక్షణా కేంద్రాలు, అందరికీ విద్య వంటి 10 అంశాలకు విజన్ డాక్యుమెంటులో ప్రాధాన్యత ఇచ్చాం' అని వివరించారు. కుప్పం రెండో రోజు పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడారు.

**కుప్పంలో కార్గో ఎయిర్ పోర్టు రాబోతోంది**

కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సమర్థవంతంగా పనిచేస్తున్న 'కడా' అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. కుప్పాన్ని టూరిజం హబ్ గా మారుస్తా. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అందులో భాగంగా గన్నవరం ఎయిర్ పోర్టును కూచిపూడి నృత్యం థీమ్‌తో ఆధునీకరిస్తున్నాము. కుప్పం ప్రజలు కాలుష్యానికి దూరంగా ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాను. కుప్పంలో కార్గో ఎయిర్ పోర్టు రాబోతోంది. ఇక్కడి ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి తీసుకొస్తున్నాము. టాటా సంస్థ సహకారంతో మెరుగైన వైద్య సేవలు అందిస్తాం.

**కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.92 కోట్లు**

మరో మూడు నెలల్లో కుప్పానికి వస్తాను. కడా ఆధ్వర్యంలో కుప్పంలో చేపట్టే అభివృద్ధి పనులను నేను స్వయంగా పర్యవేక్షిస్తాను. కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.92.22 కోట్లు మంజూరు చేశాము. అందులో రూ. 22 కోట్ల వ్యయంతో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేస్తాము. గత ఐదేళ్లు ఈ ప్రాంగణాన్ని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారు. రూ.20 కోట్ల వ్యయంతో కుప్పంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేస్తాం. రూ.10 కోట్ల వ్యయంతో కుప్పంలో 10 జంక్షన్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన రహదారులను సుందరీకరిస్తాము. విద్యుత్ దీపాల ఏర్పాటుకు రూ.3 కోట్లు మంజూరు చేశాం. రూ.19 కోట్ల వ్యయంతో పార్కులను అభివృద్ధి చేయబోతున్నాము. కుప్పం నియజకవర్గంలో గుంతల రోడ్లు కనపడకూడదు. రహదారుల అభివృద్ధి, మరమ్మతుల కోసం రూ. 34.27 కోట్లు మంజూరు చేశాం. శాంతిపురం పరిధిలో మదర్ డెయిరీకి 41 ఎకరాల 21 సెంట్లు ఇచ్చాము. రూ. 105 కోట్ల వ్యయంతో రాబోతున్న ఈ డెయిరీ వల్ల 4 వేలమందికి ఉద్యోగాలు వస్తాయి. అలాగే శ్రీజ మహిళా మిల్క్ సంస్థ ఏర్పాటుతో మరో 4 వేల ఉద్యోగాలు రాబోతున్నాయి. కుప్పం పరిధిలో రూ.22 కోట్ల వ్యయంతో ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశాం. డ్వాక్రా ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశాను. ఇప్పుడు కుప్పం నియోజకవర్గంలో అలీప్ సంస్థ సహకారంతో మహిళలకు పలు ఉత్పత్తుల తయారీలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తాం... అని చంద్రబాబు వివరించారు.

## పుస్తకాల బరువు తగ్గించండి... నాణ్యత పెంచండి!



-మొదటిపేజీ తరువాయి

చేపట్టాలని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల విషయంలో విధివిధానాలపై సమావేశంలో చర్చించారు.

**క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ లక్ష్యంగా ఫ్రేమ్ వర్క్**

యూనివర్సిటీల్లో క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ లక్ష్యంగా క్రెడిట్ ఫ్రేమ్ వర్క్, ఇంటర్న్ షిప్ లు ఉండాలని చెప్పారు. యూనివర్సిటీల వీసీల నియామకంలో అకడమిక్ ఎచీవ్ మెంట్స్, కరిక్యులమ్ డెవలప్ మెంట్, ఫైనాన్షియల్ ప్లానింగ్, ఇంటర్నేషనల్ కొలాబరేషన్ స్ట్రాటజీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటయ్యే అడ్వయిజరీ కౌన్సిల్ సభ్యుల ఎంపికలో విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, స్టేక్ హోల్డర్లు, పాలసీ ఎక్స్ పర్ట్స్, రీసెర్చి నిపుణులకు స్థానం కల్పించాలన్నారు. వీసీలు, అడ్వయిజరీ కౌన్సిల్ నియామకాలను మార్చి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కరిక్యులమ్ రీస్ట్రక్చర్ సమయంలో సమర్థ్ ప్లాట్ ఫాం సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. వర్సిటీల్లో హాస్టళ్ల పనితీరును మెరుగుపర్చేందుకు వెబ్ బేస్డ్ మెనూ, సజెషన్ బాక్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. యూనివర్సిటీల్లో ప్రస్తుతం 36 శాతంగా ఉన్న గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియను 50 శాతానికి పెంచేలా చర్యలు చేపట్టాలని, చెలెనింగ్ స్కాలర్ షిప్ ల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుంచి విద్యార్థులను ఎంపికచేయాలని అన్నారు.

**మ్యాథ్స్ లో ఒకే పేపర్... బాటనీ, జువాలజీ కలిపి ఒకే పేపర్**

ఇంటర్మీడియట్ లో అకడమిక్ రోడ్ మ్యాప్, రివైజ్డ్ సిలబస్ - టెక్ట్స్ బుక్స్, అకడమిక్ క్యాలండర్ రూపకల్పన న్యూ సబ్జెక్ట్ కాంబినేషన్, మార్కింగ్ ప్యాట్రన్ పై మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇంటర్మీడియట్ విద్యలో గత పదేళ్లుగా ఎటువంటి సంస్కరణలు చేపట్టలేదన్నారు. మ్యాథ్స్ లో ఒకే పేపర్, బాటనీ, జువాలజీలు కలిపి ఒకే పేపర్ ఉండేలా మార్పులు చేయడంపై చర్చ సాగింది. అదేవిధంగా సీబీఎస్ఈలో మాదిరి ఇంటర్నల్ మార్కుల విధానం అమలుపై చర్చించారు. అదేవిధంగా ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ ను జనవరికల్లా పూర్తిచేసేలా క్యాలండర్ రూపొందించాలన్నారు. సంస్కరణలు తెచ్చేటప్పుడు రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటుచేసి విద్యారంగ నిపుణులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు.

## ఇరిగేషన్ శాఖ అధికారులకు గుడ్ న్యూస్

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమాన్ని మాత్రం గత ఐదేళ్లో నిరంతరాయంగా కొనసాగించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండా పోయింది. రహదారులు లేవు. పరిశ్రమలు లేవు, ఉపాధి లేదు. అదీకాక రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు సైతం పక్క రాష్ట్రంలోకి తరలిపోయాయి. ఇక గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఏపీకి వచ్చిన లూలూ సంస్థ సైతం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు నిరాకరించింది. ఈ సంస్థ సైతం తెలంగాణలో పెట్టుబడులు పెట్టింది. ఇక 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు.. కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో రాజధాని అమరావతి పనులు ప్రారంభమైనాయి. అలాగే రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ సైతం త్వరితగతిన పూర్తి చేసుకొనుంది.

## ఒక ప్లాన్ ప్రకారం ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

స్కాం చేస్తూ మీ వాళ్లకు అమ్మేస్తున్నట్టే, ఇప్పుడు ప్రజల ప్రాణాలను పణంగా పెడుతూ ఆరోగ్య శ్రీ సేవలను కూడా ప్రైవేటుకు అప్పగించడం నిజం కాదంటారా? ప్రైవేటు బీమా కంపెనీల షరతులతో పాలసీదారులు పడే అవస్తలు మనకు కనిపిస్తూనే ఉన్నాయి కదా చంద్రబాబు గారూ... మరి ఆరోగ్య శ్రీని కూడా వారికి అప్పగిస్తే వారి షరతులతో ప్రజలు ఇబ్బంది పడరా? లాభార్జనే వారి ముఖ్యోద్దేశం అయినప్పుడు ప్రజాప్రయోజనాలు ఎంతవరకు సాధ్యం? మీరు నాలుగు సార్లు సీఎం అయ్యానని గొప్పలు చెప్పుకుంటారు. కాని, పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలని మీరు ఎప్పుడైనా అనుకున్నారా? ఏరోజైనా కనీసం ఆ ప్రయత్నం చేశారా? పోనీ దివంగత మహానేత వైయస్సార్ గారు దేశంలో తొలిసారిగా ఆరోగ్యశ్రీ రూపంలో ఒక గొప్ప పథకాన్ని తీసుకు వస్తే దాన్ని బలోపేతం చేసేలా మీరు ఒక్కపనైనా చేశారా? వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఉచితంగా చికిత్స అందుకునే ప్రొసీజర్ల సంఖ్యను 1,000 నుంచి 3,257కి పెంచాం. మేనిఫెస్టోలో వాగ్దానం చేసినట్టుగా సంవత్సరాదాయం రూ.5 లక్షల లోపు ఉన్నవారికి కూడా వర్తింపచేసి మధ్యతరగతివారికీ మేలు చేశాం. రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యాన్ని అందిస్తూ పేదవాడికి మంచి చేశాం. ఐదేళ్ల కాలంలో 45.1 లక్షల మందికి రూ.13,421 కోట్లు ఖర్చుచేసి ఉచితంగా వైద్యాన్ని అందించాం. చికిత్స తర్వాత కోలుకునేందుకు దేశంలోనే ఎక్కడా లేని విధంగా, చికిత్స అనంతరం విశ్రాంతి సమయంలో పేషెంటుకు తోడుగా నిలుస్తూ ఆరోగ్య ఆసరా పథకాన్ని తెచ్చి, దానికింద మరో రూ.1,465 కోట్లు అందించి రూ. 24.59 లక్షల మందికి ఆరోగ్య ఆసరాగా నిలిచాం. మరి ప్రైవేటు కంపెనీలు ఆ పని చేయగలవా? మీరు చేయించగలరా? తీరా మీరు అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ హామీలను ఎలాగూ ఎగ్గొడుతున్నారు. మేం ఇచ్చిన పథకాలనూ రద్దుచేస్తున్నారు. ఇప్పుడు కోటిన్నర కుటుంబాల ఆరోగ్యానికి ష్యూరిటీ ఎవరిస్తారు? ప్రజలకు నష్టంచేసే మీ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. వెంటనే ఆరోగ్యశ్రీని యథాతథంగా ఉంచి అమలు చేయాలి" అని జగన్ డిమాండ్ చేశారు.

## విశాఖ రైల్వే జోన్.. ఒడిస్సా అభ్యంతరం

**విశాఖపట్టణం :** ఏపీలో కొత్తగా ఏర్పాటు కానున్న రైల్వే డివిజన్‌లో వాల్తేర్ డివిజన్ భాగం కానుంది. వాల్తేర్ రైల్వే డివిజన్‌ను ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ నుంచి వేరు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం ఒడిశాపై తీవ్ర ఆర్థిక పరిణామాలకు దారి తీస్తుందని ఒడిశాలో ప్రధాన ప్రతిపక్షమైన బీజేడీ ఆందోళన వ్యక్తం చేసింది.వాల్తేర్ డివిజన్ విశాఖ కేంద్రంగా ఏర్పాటయ్యే జోన్‌లో కలిపే అంశంపై బీజేపీ ప్రభుత్వం మౌనం వహించడాన్ని ఆ పార్టీ ప్రశ్నించింది. రాయగడలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటును బీజేడీ స్వాగతించింది. రాయగడలో కొత్త రైల్వే డివిజన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం శంకుస్థాపన చేశారు.ఈస్ట్ కోస్ట్ రైల్వే నుంచి ఆదాయాన్ని ఆర్జించే భాగమైన వాల్తేరు డివిజన్ ను విడదీయడం కేవలం ఆంధ్రప్రదేశ్ ను ప్రసన్నం చేసుకోవడమే లక్ష్యమని బీజేడీ నేత బ్రుగు బక్షిపాత్ర ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై వారు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఈసీవోఆర్ పరిధిలో అత్యధిక ఆదాయాన్ని ఆర్జించే డివిజన్లలో వాల్తేరు రైల్వే డివిజన్ ఒకటని పేర్కొన్నారు.డివిజన్ ను విభజించి ఈసీఓఆర్ కు కీలకమైన ఆదాయాన్ని ఆర్జించే భాగాన్ని దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు బదలాయించాలన్న నిర్ణయం ఆంధ్రప్రదేశ్ ను, ముఖ్యంగా దాని రాజకీయ నాయకత్వాన్ని ప్రసన్నం చేసుకునే ప్రయత్నం మాత్రమేనని బక్షిపాత్ర విమర్శించారు.దేశంలోనే అతిపెద్ద సరుకు రవాణా ఆదాయం ఆర్జిస్తున్న కొత్తవలస-కిరండూల్ (కేకే) లైన్ సహా 1,052 కిలోమీటర్లకు పైగా రైలు మార్గాలను కవర్ చేసే వాల్తేరు డివిజన్ ఇకపై కొత్త జోన్‌లో భాగం కానుంది.వాల్తేరు డివిజన్‌లో 300 డీజిల్ లోకోమోటివ్‌లను ఉంచే సామర్థ్యంతో భారతీయ రైల్వేలో అతిపెద్ద డీజిల్ లోకో షెడ్ ఉందని, లోడింగ్ లో 75 మిలియన్ టన్నుల మార్కును దాటిన డివిజన్ గా, 2024 మార్చి 31 నాటికి రూ.10,000 కోట్ల ఆదాయాన్ని దాటిన డివిజన్ గా గుర్తింపు ఉంది.వాల్తేరు జోన్ దేశంలోనే అత్యధిక ఆదాయాన్ని ఆర్జించే, సరుకు రవాణా విభాగాల్లో ఒకటిగా నిలిచిందని, రాష్ట్ర రైల్వే మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడానికి ఒడిశా ప్రాంతాలైన జరీకెలా, బండముండా, రూర్కెలా, ఝూర్సుగుడా, బెల్పహాడ్, కియోంఝర్, మయూర్భంజ్, బాలాసోర్ జిల్లాలను ఈస్ట్ కోస్ట్ రైల్వేలకు బదిలీ చేయాలని బీజేడీ డిమాండ్ చేసింది.

# మొదలైన మోడీ గేమ్...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో నరేంద్ర మోదీ గేమ్ మొదలయినట్లే కనిపిస్తుంది. నరేంద్ర మోదీని ఆషామాషీగా అనుకోవడానికి వీలులేదు. ఆయన దూర దృష్టితో ఆలోచించి ఏ రాజకీయ నిర్ణయమైనా ఉంటుంది. అంతే తప్ప తాత్కాలికంగా ఎటువంటి డెసిషన్లు ఉండవు. అదే సమయంలో మనతో మోదీ అనుకూలంగా ఉన్నారనుకోవడం కూడా అంతే తప్పు అవుతుంది. ఎందుకంటే తనకు ఇబ్బందిగా మారతారనుకున్న వారిని మోదీ కట్టడి చేయడానికే ఎక్కువ ప్రయత్నం చేస్తారన్నది దాదాపు దశాబ్దన్నర జాతీయ రాజకీయాలు చూసిన వారికి ఎవరికైనా ఇలాగే తెలుస్తుంది. మొన్న జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి ఆశించిన స్థాయిలో సీట్లు రాలేదు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఆధారపడాల్సి వచ్చింది. ఆయన పైకి ఇద్దరితో నవ్వుతూ కనిపించినప్పటికీ లోలోపల మాత్రం ఇద్దరినీ రాజకీయంగా కొంత అణిచివేసే ప్రయత్నం చేస్తారన్నది రాజకీయ వర్గాల్లో సాగుతున్న విశ్లే?షణలు బట్టి అర్థమవుతుంది. అందులోనూ చంద్రబాబు లాంటి సీనియర్ నేతను కంట్రోల్ చేయడం మోదీకి అవసరం అని మోదీ ఖచ్చితంగా భావిస్తారు. చంద్రబాబు నిజానికి మోదీ కంటే సీనియర్ నేత. రాజకీయాల్లో మోదీతో పా?టు ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. అయితే అనేకసార్లు బీజేపీతో పొత్తు పెట్టుకోవడం తెగదెంపులు చేసుకోవడం ఆయనకు అలవాటు. నితీష్ కుమార్ కూడా అంతే. అందుకే ఇద్దరు సీనియర్ నేతలను మోదీ నమ్మే అవకాశమే లేదు. అందుకే జమిలి ఎన్నికలకు వెళ్లినా వీరిద్దరి విషయంలో ఒకింత జాగ్రత్త పడతారంటున్నారు. బీహార్, ఆంధ్రప్రదేశ్ లలో ఒకింత ఇద్దరు నేతల గ్రిప్ ను తగ్గించేందుకు మోదీ ప్రయత్నిస్తారన్నది తెలుగుదేశం పార్టీ నేతలు సయితం అనుమానిస్తున్నారు. తనను శాసించే పరిస్థితిని మోదీ తెచ్చుకోరు. తన చేయి పైన ఉండాలని, తనను ఒకరు యాచించాలి తప్ప డిమాండ్ చేయడం మాత్రం ఆయన సహించలేరన్నది మోదీ నైజం తెలిసిన వారు ఎవరైనా




ఒప్పుకునే విషయం. అందుకే ఈ ఇద్దరు సీనియర్ నేతలైన నితీష్ కుమార్, చంద్రబాబుల విషయంలో మోదీ ఇప్పటికే స్కెచ్ వేసి ఉంటారన్నది భావిస్తున్నారు. వారిని రాజకీయంగా కొంత బలహీనం చేయగలిగితేనే పది కాలాల పాటు పాలన సాగించవచ్చన్న ఆలోచన సహజంగానే మోదీలో ఉంటుందని చెబుతున్నారు.అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ లో హైలెట్ చేయాలని మోదీ భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ కొంతకాలం ఢిల్లీ పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే కాకినాడ పోర్టు పైన పడటం కూడా ఒకింత ఢిల్లీ వ్యూహమేనన్న వారు కూడా లేకపోలేదు. అయితే అందులో నిజమెంత? అన్నది పక్కన పెడితే.. చంద్రబాబు గతంలో మాదిరిగా మోదీని డిమాండ్ చేయలేరు. ఎందుకంటే ఏపీలో పవన్ అవసరం చంద్రబాబుకు ఉంది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా మరోసారి పవన్ తో కలసి ప్రయాణం చేస్తేనే అధికారం దక్కుతుంది. ఆ వీక్ నెస్ తోనే పవన్ ను మోదీ మంచి చేసుకుంటున్నారు. వీలయినప్పుడల్లా పవన్ ను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. పవన్ కల్యాణ్ కు ఢిల్లీ స్థాయిలో ఒక రోడ్ మ్యాప్ ను కూడా రూపొందించే అవకాశాలున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి పవన్ కల్యాణ్ అత్యధిక స్థానాలను కోరే ఛాన్స్ తో పాటు సీఎం సీటు షేరింగ్ విషయంపై కూడా ఒప్పందం చేసుకోవాలన్న ప్రతిపాదన తీసుకు వచ్చినా ఆశ్చర్యం లేదన్నది రాజకీయవర్గాల అంచనాగా వినిపిస్తుంది. చంద్రబాబు రాజకీయ చాణక్యుడు అయితే.. మోదీ అంతకు మించి. చంద్రబాబు భయం కూడా అదే. మోదీని వదిలి పవన్ బయటకు రారు. అలా ఫిక్స్ చేయడంలో నరేంద్ర మోదీ ఇప్పటికే సక్సెస్ అయినట్లు ఏపీ రాజకీయాలు పరిశీలించిన వారికి ఎవరికైనా అర్థమవుతుంది. మొత్తం మీద దక్షిణాదిలో పట్టు పెంచుకోవాలంటే ఏపీలో గ్రిప్ సంపాదించాలన్న మోదీ ఆలోచనతో పవన్ కు రానున్న కాలంలో మరింత ప్రయారిటీ ఇస్తారన్న అంచనాలు వినపడుతున్నాయి. రేపు ఎనిమిదోతేదీన విశాఖ పర్యటనలో కూడా మోదీ పవన్ కు ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలున్నాయిఅందుకేచంద్రబాబు నాయుడు పెద్దగా రాష్ట్ర ప్రయోజనాల విషయంలో డిమాండ్ చేయలేని పరిస్థితి ఉంది. కూటమితోనే వచ్చే ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో ఉన్న చంద్రబాబు ఈసారి మాత్రం పవన్, మోదీలను దూరం చేసుకునే ఆలోచన చేయరు. రాజధాని అమరావతి నిధుల విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఇవ్వలేదు. కేవలం ప్రపంచ బ్యాంకు రుణం ఇచ్చేందుకు మాత్రమే సహకారం అందించింది. అదే సమయంలో జగన్ విషయంలోనూ ఒకింత మోదీ సాఫ్ట్ కార్నర్ లో ఉన్నారని హస్తిన వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబును కొంత కట్టడి చేయాలంటే జగన్ ను ఇబ్బంది పెట్టకూడదన్న ఆలోచనలో ఢిల్లీ పెద్దలు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. అదే జగన్ ధైర్యం అని కూడా అంటున్నారు. ఇటీవల అమిత్ షాతో విజయసాయిరెడ్డి సమావేశం కూడా అందులో భాగమేనంటున్నారు. అలాగే జగన్ కేసుల విషయంలో కూడా ఎటూ తేల్చుకుండా చూసి చంద్రబాబుకు చెక్ పెట్టడమే కమలం పెద్దల ఆలోచనగా ఉందన్న టాక్ కూడా బలంగా వినిపిస్తుంది. మొత్తం మీద కూటమి కలిసి ఉన్నప్పటికీ బలమైన నేతలను బలహీన పర్చే యత్నాలు మాత్రం ప్రారంభమయ్యాయనే అంటున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

సంపాదకీయం

# ద్రవ్యోల్బణం, బలహీన రూపాయే అంశాలు

కరోనా తర్వాత ప్రపంమంతా ఎదుర్కుంటున్న అత్యంత ప్రధాన సమస్య ద్రవ్యోల్బణం. భారతదేశం ఆర్థికంగా ముందడుగు వేస్తుందని చెబుతున్నప్పటికీ.. దేశంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి అవసరం చాలా ఉంది. ఎందుకంటే, 2024 అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 14-నెలల గరిష్ఠ స్థాయి 6.21%కి చేరుకుంది. ఆహార ద్రవ్యోల్బణం 15-నెలల గరిష్ఠ స్థాయి 10.87%కి చేరుకుంది. 2023లో, గృహస్తుల ద్వారా వచ్చే పొదుపులు 50 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయి. నగరాల్లో నివశిస్తున్న సగానికి పైగా జనం అప్పులతోనే జీవితాన్ని గడుపుతున్నారుపేదరికం తగ్గిందని చెబుతున్నప్పటికీ.. అప్పుల భారం సామాన్యుణ్ని ఊపిరి తీసుకోనివ్వడం లేదు. ఇలాంటి నేపధ్యంలో.. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి ఉంది. అది ఎంత త్వరగా జరిగితే.. దేశంతో పాటు రాష్ట్రాలు కూడా బాగుపడే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే.. ఉఆఖ వృద్ధి చెందేలా చేయాలి. 2024 డిసెంబర్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉఆఖ వృద్ధి అంచనాలను 7.2% నుండి 6.6%కి తగ్గించింది. రెపో రేటును వరుసగా పదకొండు పర్యాయాలు తగ్గించలేదు. ప్రపంచంలోనే మూడో అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే ఈ టార్గెట్ సరిపోదన్నది ప్రధానికి తెలియని విషయం కాదు.దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించండం ప్రధాన సవాలుగా ఉంది. అయితే 2022-23, 2023-24 మధ్య 13 వేల కోట్ల రూపాయల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గాయని లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు, ఎలన్ మస్క్ లాంటి కుబేరుడు భారత్‌లో పెట్టుబడి పెడతామని చెప్పి, తర్వాత తత్సారం చేయడం ప్రారంభించారు. భారత్ పర్యటనను రద్దు చేసుకోని, చైనా వైపు చూపు తిప్పారు. ఇంకోవైపు, అదానీ, అంబానీల ఆస్తి గ్రాఫ్ కూడా ఇటీవల తగ్గు మొహం పట్టింది.భారత ప్రధాని మోదీ తీరిక లేకుండా విదేశీ పర్యటనలు చేస్తున్నప్పటికీ.. అనుకున్నంతగా విదేశీ పెట్టుబడులను భారత్ ఆకర్షించలేకపోతోంది. అమెరికాలో అధికార పీఠం ఎక్కబోతున్న డొనాల్డ్ ట్రంప్ చూస్తే.. టారిఫ్‌లతో అటాక్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ బాధ్యత మరింత పెరిగింది. అంతర్జాతీయంగా భారత ఆర్థిక వ్యవస్థకు మేలు జరగాలంటే.. రూపాయిని కూడా బలోపేతం చేయాల్సి ఉంది. 2024 డిసెంబర్‌లో.. రూపాయి మూడవ వరుస సెషన్‌లో బలహీనంగా మారింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే 85.27 వద్ద ఆల్ టైమ్ కనిష్ట స్థాయి వద్ద స్థిరపడింది. ఈ నేపథ్యంలో.. మోదీ ముందున్న పెద్ద సవాలు రూపాయిని బలోపేతం చేయడమే!ఇక, దేశంలో పేదరికం తగ్గుతుందని నివేదికలు వస్తున్నప్పటికీ.. నిరుద్యోగం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అందుకే, మోదీ ప్రభుత్వం అర్జెంట్‌గా ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాల్సి ఉంది. గత రెండేళ్లుగా 10% వద్దే చతికిలపడిన యువత నిరుద్యోగం రేటును ఈ ఏడాది అయినా మెరుగుపర్చాల్సి ఉంది. ఎకనామిక్ సర్వే ప్రకారం, దేశంలోని మొత్తం యువతలో సగం మంది కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత కూడా ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతున్నారు. పోస్ట్‌మ్యాన్ ఉద్యోగాలకు కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ హోల్డర్లు దరకాస్తు చేసుకుంటున్న పరిస్థితి ఉంది. ఒక విధంగా, దేశంలో చాలా మంది చదువుకు సంబంధించిన ఉద్యోగాలు చేయలేకపోతున్నారు. స్వయం ఉపాధిని ఆశ్రయిద్దామనుకున్నా.. కార్పొరేట్ సంస్థలు వచ్చి చిన్నపాటి వ్యాపారాలను కూడా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ సమస్యను అధిగమించాలంటే.. ప్రభుత్వం సామాన్యులకు మేలు చేసే విధంగా విధివిధానాలను రూపొందించాల్సి ఉంది. గత నాలుగేళ్లలో పారిశ్రామిక రంగానికి రూ.5.65 లక్షల కోట్లు రుణమాఫీ చేశారు. దేశంలోని అతిపెద్ద ఉపాధి సంస్థ వ్యవసాయం, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్‌ల నుండి అన్ని రంగాల్లో రుణాల రద్దు విషయంలో అతి తక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారు. కాబట్టి, ఈ సంవత్సరమైనా కేంద్రం ఉద్యోగ కల్పన నుండి స్వయం ఉపాధిలో సామాన్యుడికి సహకరించాల్సి ఉంది.ఈ ఏడాది, ఏటా 17 లక్షల మంది భారతీయులకు ఆహార కొరత మోదీ ప్రభుత్వం ముందున్న అత్యంత ముఖ్యమైన సవాలు అందరికీ ఆహారాన్ని అందించండం. ఏటా 17 లక్షల మంది భారతీయులు తగినంత ఆహారం తీసుకోకపోవడం వల్ల వచ్చే వ్యాధులతో మరణిస్తున్నట్లు నివేదికలు ఉన్నాయి. 2013 నుండి భారతదేశం ఉఆఖలో 50% పెరిగినప్పటికీ.. ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న పిల్లలలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది భారతదేశంలో నివసిస్తున్నారు. వీరిలో మూడేళ్లలోపు పిల్లల్లో సగం మంది తక్కువ బరువుతో ఉన్నారు.భారతదేశంలో పోషకాహార లోపానికి ప్రధాన కారణాలలో ఆర్థిక అసమానత ఒకటి. జనాభాలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఆర్థిక స్థితి కారణంగా, వారి ఆహారంలో తరచుగా నాణ్యత లోపం, పరిమాణంలోనూ తక్కువ ఉంటోంది. ఇలా పోషకాహార లోపం ఉన్న స్త్రీలకు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. అధిక పోషకాహారం తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. భారతదేశంలో జాతీయ స్థూలకాయం రేట్లు 2010లో స్త్రీలకు 14%, పురుషులకు 18%గా ఉంది. కొన్ని పట్టణ ప్రాంతాలలో 40% కంటే ఎక్కువగా ఉంది. ఊబకాయం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్లు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులకు కారణమవుతుంది.మరోవైపు, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులతో.. సమాజానికి దీర్ఘకాలిక నష్టం ఉంది. మంచి ఆహారం తీసుకునే వారితో పోలిస్తే, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు న్యుమోనియా, క్షయ వంటి అంటు వ్యాధులకు లోనవుతారు. ఇది అధిక మరణాల రేటుకు దారితీస్తుంది. అంతేకాకుండా, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు పనిలో తక్కువ ఉత్పాదకతను కలిగి ఉంటారు. తక్కువ ఉత్పాదకత వారికి తక్కువ వేతనాన్ని అందించడమే కాకుండా వారిని పోషకాహార లోపం అనే విష వలయంలోకి నెడుతుంది.అందరికీ సమాన వేతనాలు ఉండేలా చూసుకోవడం వల్ల అందరూ మంచి ఆహారాన్ని పొందడానికి అవకాశం ఉంటుంది. గత దశాబ్దంలో వాస్తవ వేతనాల వార్షిక వృద్ధి రేటు అఖిల భారత స్థాయిలో సున్నాకి దగ్గరగా ఉంది. గత ఐదు సంవత్సరాలుగా గ్రామీణ వాస్తవ వేతనాలు 0.4% తగ్గాయి. అలాగే, వ్యవసాయ వేతనాలు 0.2% వద్ద నిలిచిపోయాయి. ఐదుగురిలో నలుగురు వ్యక్తులు 2021 నాటికి రూ.515 కంటే తక్కువ సంపాదిస్తున్నారు. అయితే, సామాజిక-ఆర్థిక సంక్షేమంలో మెరుగుదల ఉంటే.. పిల్లల పోషకాహారం కూడా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు కూడా భావిస్తున్నారు. కాబట్టి, దేశంలో ప్రజల ఆరోగ్యంతో పాటు దేశ ఆర్థిక స్థితి మెరుగుపడాలన్నా మోడీ ప్రభుత్వం ఈ సవాళ్లను పరిష్కారించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.ఇక, దేశంలో అట్టడుగున ఉన్నవారికి గౌరవం కల్పించాలనే డిమాండ్ కూడా ఉంది. ఇందులో భాగంగా.. ముఖ్యంగా, మాన్యువల్ స్కావెంజింగ్ నిషేధాన్ని సరిగ్గా అమలు చేయాల్సి ఉంది. మాన్యువల్ స్కావెంజింగ్ 2013లో నిషేధించబడినప్పటికీ.. 2018-2020 మధ్య, మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంక్‌లను శుభ్రం చేయడం వల్ల 443 మంది మరణించారు. ఇక, మోడీ పాలనలో నిజానిజాలను బయటకు తీసుకొచ్చే జర్నలిస్టుల మీద దాడులు మరింత పెరిగాయన్నది స్పష్టంగా లెక్కలు చెబుతున్న వాస్తవాలు.2019 నుండి.. 100 బిల్లులు, రెండు గంటలలోపే ఆమోదించబడ్డాయి. 17వ లోక్‌సభలో, పార్లమెంటులో ప్రవేశపెట్టిన 10 బిల్లుల్లో 9 బిల్లులపై ఎవర్నీ సంప్రదించలేదు.. ఒక వేళ ఏదైనా చర్చ సాగినా అది అసంపూర్తిగానే మిగిలింది. ఇలా, ఏకపక్షంగా బిల్లులు ఆమోదించిన ఘనత మోడీకి దక్కిందని విపక్షాలతో పాటు ప్రజా సంఘాలు కూడా దుమ్మెత్తి పోశాయి. అయినా, పరిస్థితుల్లో మార్పు రాలేదు. ఈ ఏడాది జరిగే లోక్ సభ సమావేశాల్లో అయినా సక్రమంగా జరుగుతుందోమో చూడాలి.ఇక, సురక్షితమైన ప్రజా మౌలిక సదుపాయాలపై కూడా విమర్శలు లేకపోలేదు. 2017-2022 మధ్య 244 రైలు ప్రమాదాలు జరిగాయి. మోర్బిలో వేలాడే వంతెన కూలిపోవడంతో 135 మంది మరణించారు. ఉత్తరకాశీ టన్నెల్‌లోకి ప్రవేశించిన తర్వాత 41 మంది కార్మికులు 17 రోజుల పాటు చిక్కుకుపోయారు. దీనికి తోడు.. దేశంలో సురక్షితమైన ఇంటర్నెట్ లోపం కారణంగా.. 2024 మొదటి తొమ్మిది నెలల్లో "డిజిటల్ అరెస్టులకు" సంబంధించిన మోసాలు రూ.1616 కోట్ల విలువైన నష్టాలను చూశాయి. ఏడాది క్రితం చట్టం ఆమోదించబడినప్పటికీ డిజిటల్ డేటా రక్షణ నియమాలు నోటిఫై చేయలేదు.

# అసమాన మేధావి స్టీఫెన్ హాకింగ్



ఆయన ఒక విధి వంచితుడు. అయితే ఆయన పట్టుదల, ఆత్మస్థైర్యం ముందు విధి ఓడి పోయింది. విధి వక్రించినా ఆయన వెరవలేదు. శరీరం కదల్చడానికి వీలు లేని స్థితిలోనూ ఆయన చేసిన పరిశోధనా కృషి ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు ప్రఖ్యాతిని తెచ్చిపెట్టింది. అమెరికా అత్యున్నత పౌర పురస్కారమైన ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్ అందుకున్న ఘనుడు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోనూ స్థానం పొందిన మేధావి. కనీసం కదలడానికి సహకరించని శరీరం, చక్రాల కుర్చీకి అతుక్కు పోయిన మనిషి, కనీసం మాట్లాడటానికీ కంప్యూటర్ సహాయం... ఇవి ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ ను గుర్తించడానికి ఆనవాళ్లు. మోటార్ న్యూరాన్ వ్యాధి శరీరాన్ని కబళిస్తున్నా... చేస్తున్న పనికి శరేరం సహకరించక పోయినా...ఆయన పరిశోధనలు ఖగోళ శాస్త్రంలో ఎన్నో ప్రశ్నలకు సమాధానాన్ని చూపాయి. శాస్త్రవేత్తగానే కాక ఆయనపై ఆయనకున్న నమ్మకం, కలసిరాని విధిని తనకు అనుకూలంగా మార్చుకునే తత్వం నేటి యువతకు ఆదర్శం. స్టీఫెన్ హాకింగ్ ఓ సైద్దాంతిక భౌతిక శాస్త్రవేత్త. ఎమియోట్రోఫిక్ లేటరల్ స్కెర్లోసిస్ అనే నాడీమండలానికి సంబంధించిన జబ్బు వల్ల క్రమక్రమంగా దశాబ్దాల తరబడి అతని శరీరభాగాలు చచ్చుబడుతూ వచ్చినా, తన మెదడు పనిచేస్తూండడాన్ని దన్నుగా ఉపయోగించుకుని కృష్ణబిలాలకు సంబంధించిన అనేక అంశాలు మొదలుకొని సైద్ధాంతిక భౌతిక శాస్త్రంలో ఎన్నో పరిశోధనలు చేశాడు. హాకింగ్ రాయల్ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్‌లో గౌరవ సభ్యుడిగా, పాంటిఫికల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో జీవిత కాల సభ్యునిగా ఉన్నాడు. ఆయన అమెరికా అత్యున్నత పౌర పురస్కారమైన ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్ అందుకున్నాడు. టైమ్స్ పత్రిక వారి 100 మంది అత్యంత గొప్పవారైన బ్రిటీషర్ల జాబితాలో 25వ స్థానం అతనిదే. ఆయన రాసిన ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్ అన్న పుస్తకం ద బ్రిటీష్ సండే టైమ్స్ బెస్ట్ సెల్లర్ల జాబితాలో 237 వారాల పాటు నిలిచి రికార్డులు బద్దలు కొట్టింది, ఈ పుస్తకపు అమ్మకాలు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోనూ స్థానం సంపాదించాయి. శరీరం చాలావరకూ చచ్చుబడి పోయినా ఆయన జీవితాంతం ఒకే ఒక్క దవడ ఎముక కదులుస్తూ, దానికి అమర్చిన సంభాషణలు-ఉత్పత్తి చేసే పరికరం ఉపయోగించి సంభాషించేవాడు. ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త గెలిలియో మరణించి దాదాపు 300 సంవత్సరాల అనంతరం 1942 జనవరి 8వ తేదీన ఇంగ్లాండు లోని ఆక్స్ ఫర్డ్ లో స్టీఫెన్ హాకింగ్ జన్మించాడు. గణిత ఉపాధ్యాయుని ప్రేరణతో గణిత శాస్త్రంలో స్పెషలైజేషన్ చేద్దామను కున్నాడు స్టీఫెన్. కాని దానికి వ్యతిరేకంగా తండ్రి రసాయన శాస్త్రంలో చేర్పించాడు. తరువాత 1959లో నేచరల్ సైన్స్ విద్య కోసం స్కాలర్ షిప్ పరీక్ష రాశాడు. అందులో సఫలీకృతుడు కాగలిగినా... భౌతిక శాస్త్రంలో స్పెషలైజేషన్ చేశాడు స్టీఫెన్. 1962లో కేవలం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడు కాగలిగాడు. కాస్మాలజి, జనరల్ రిలెటివిటీ పరిశోధనల కోసం ఆక్స్‌ఫర్డ్ కి వెళ్ళాడు. అప్పటి నుంచి స్టీఫెన్ పరిస్థితి పూర్తిగా మారింది. తినాలన్నా... కనీసం బూట్ల లేసు కట్టుకుందా మన్నా... స్టీఫెన్ శరీరం సహకరించేది కాదు. క్రిస్మస్ సెలవులకు ఇంటికి వెళ్ళిన స్టీఫెన్ పరిస్థితి ఆయన తల్లిదండ్రులను కలవర పెట్టింది. భోజనం చేయడానికి ఆయన పడుతున్న ఇబ్బంది... తల్లిని మధనపెట్టింది. ఆ సమయంలోనే ఆసుపత్రిలో చేసిన పరీక్షల్లో ఆయనకు మోటార్ న్యూరాన్ వ్యాధి అనే భయంకర వ్యాధి ఉన్నట్టు తెలిసింది. దీనినే ``ాఎఎశితిశిజాప్తుఖిఆ ాఫ్‌వతిఘశ్రీ ాఎశ్రీవతిశింఅం(ూాూా)వ్యాధి అని కూడా అంటారు. నాడీ మండలం పై అంటే నరాలు, వెన్నుపూస పై ఇది ప్రభావం చూపుతుంది. భౌతిక శాస్త్రవేత్త వెర్నర్ ఇస్రయిల్ 'మోజట్ కంపోజింగ్ సింఫనీ' తెచ్చి స్టీఫెన్ తలకు అమర్చాడు. దాని వల్ల ఆయనకు తనను తాను వ్యక్తీకరించుకునే అవకాశం కలిగింది. దాన్ని అభ్యసించడానికి ఆయనకు కొంత సమయం పట్టినా, తర్వాత కాలంలో అది ఎంతో ఉపయోగపడుతూ వచ్చింది. 1970 నాటికి మాట పూర్తిగా పడిపోయింది. అతని హావభావాలు కుటుంబ సభ్యులకు, అతి సన్నిహితులకు మాత్రమే అర్థమయ్యేవి. 1985లో ఆయనకు నిమోనియా వచ్చింది , అప్పటి నుంచీ ఒక చక్రాల కుర్చీకి పరిమితమై తన చేతి చిటికెన వేలి కదలికల సాయంతో మాత్రమే దానికి అనుసంధానించి, రూపొందించిన 'వాయిస్ సింథసైజర్'తో తన ఆలోచనలను శాస్త్ర లోకానికి అందిస్తున్నారు. హాకింగ్ చిటికెన వేలు కదలికల్ని ఒక హ్యాండ్ కంట్రోలర్ యంత్రానికి అమర్చిన తెరపై అక్షరాలను స్కాన్ చేసే కర్సర్ నియంత్రిస్తుంది. ఆయన ఎంచుకున్న అక్షరాల్ని, యంత్రంలోని వ్యవస్థ తనంతట తానే పని చేసే 'అల్గారిదమ్' సాయంతో మాటలు వాక్యాల రూపంలో రూపొందించి తెరపై ప్రకటిస్తుంది. కంప్యూటర్ ఇంజనీర్ డేవిడ్, ఒక చిన్న కంప్యూటర్‌ని స్టీఫెన్ హాకింగ్ వీల్‌చైర్‌కు అమర్చాడు. అందులోని సింథసైజర్ విషయాన్ని మాటగా మార్చి ఎదుటి వారికి వినిపిస్తుంది. అందుకోసం తన గొంతునే వాడమన్నాడు స్టీఫెన్. మాట పడిపోక ముందున్న తన గొంతు ధ్వనిని అందులో ఉపయోగించ మన్నాడు. దాని వల్ల స్టీఫెన్ హాకింగ్ సాంకేతిక సంభాషణ సహజ సంభాషణలా మారిపోయేది. డాక్టరేట్ సంపాదించేలోపే స్టీఫెన్ మరణిస్తాడని అనుకున్నారంతా... కానీ ఆయన పట్టుదల, ఆత్మస్థైర్యం ముందు మృత్యువు ఓడిపోయింది. మళ్లీ విశ్వవిద్యాలయానికి తిరిగివచ్చిన హాకింగ్ తన పరిశోధనల్లో నిమగ్న మయ్యాడు. ఆయన ఆరోగ్య పరిస్థితి తెలిసి మిత్రులు సహకరించాలని చూసినా స్టీఫెన్ సున్నితంగా తిరస్కరించే వాడు. ఎన్నో విశ్వవిద్యాలయాల్లో పనిచేసిన స్టీఫెన్ కు, వ్యాధి అడ్డంకిగా మారలేదు. తన నాడీ మండలం పూర్తిగా పాడవుతున్నా, మెదడు సహకరించడాన్ని స్టీఫెన్ గమనించాడు. 1966లో ఆయన సమర్పించిన 'ప్రాపర్టీస్ ఆఫ్ ఎక్స్‌పాండింగ్ యూనివర్సెస్' థీసిస్‌ను ఆన్‌లైన్‌లో ఉంచగా ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది దానిని చదివేందుకు ఆసక్తి చూపారు. 1970 నుంచి కృష్ణబిలాలపై పరిశోధనలు ప్రారంభించాడు. తీరికలేని స్టీఫెన్ తనకు వ్యాధి వుందన్న విషయాన్ని కూడా మరచి పోయాడు. క్వాంటం థియరి, జనరల్ రిలెటివిటీ లను ఉపయోగించి... కృష్ణబిలాలు కూడా రేడియేషన్ ను వెలువరిస్తాయని కనుగొన్నాడు. 1971నుంచి బిగ్ బ్యాంగ్ పై పరిశోధనలు మొదలు పెట్టిన ఆయన కృష్ణబిలాలకు సంబంధించి ఎన్నో విషయాలను ఆవిష్కరించాడు. 1984లో ఏ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్ పుస్తకరచన ప్రారంభించాడు. ఆ సమయంలోనే వ్యాధి వల్ల 1985లో వైద్యుల దగ్గర ఉండాల్సి వచ్చింది. అప్పుడే కంప్యూటరు సాయంతో మాట్లాడ గలిగే పరికరాన్ని స్టీఫెన్ తయారు చేసుకున్నాడు. దాని సాయంతోనే 1988లో పుస్తకాన్ని వెలువ రించాడు. అది అమ్మకాల్లో సృష్టించిన రికార్డు అంతా ఇంతా కాదు. ప్రపంచ వ్యాప్తంగా 40 భాషల్లో ఆ పుస్తకం వెలువడింది. తెలుగులోనూ... కాలం కథ పేరుతో వెలువడింది. ప్రపంచ వ్యాప్తంగా ఏ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్ అమ్మకాల్లో సృష్టించిన రికార్డు వల్ల అది 1998 అంటే వెలువడిన 10 సంవత్సరాల తరువాత గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించింది. 2014లో హాకింగ్ జీవిత విశేషాలతో ది థియరీ ఆఫ్ ఎవ్వరిథింగ్ అనే సినిమా తీశారు. దీనికి ఆస్కార్ అవార్డు కూడా వచ్చింది. సోషల్ మీడియాలో చేరిన క్షణాల్లోనే ఆయన మిలియన్ ఫాలోవర్స్‌ను పొందాడు. ఇక స్టీఫెన్ హాకింగ్ చేసిన తొలి పోస్ట్‌కు క్షణాల్లో ఏకంగా ఐదులక్షల లైక్లు వచ్చాయి. 1975 ఎడిటంగ్ మెడల్‌బీ 1976 రాయల్ సొసైటి హ్యూగ్స్ మెడల్‌బీ 1979 అల్బర్ట్ ఐన్ స్టీన్ మెడల్‌బీ 1982 ఆర్డర్ ఆఫ్ బ్రిటీష్ ఎంపైర్ (కమాండర్)బీ 1985 రాయల్ ఆస్ట్రనామికల్ సొసైటీ బంగారు పతకంబీ 1986 పొంటిఫిషియల్ అకాడమి ఆఫ్ సైన్స్ లో సభ్యత్వంబీ 1988 భౌతిక శాస్త్రంలో అంతర్జాతీయ బహుమతిబీ 1989 కన్ కర్డ్ లో ఆస్ట్రియా ప్రిన్స్ అవార్డ్‌బీ 1989 కంపానియన్ ఆఫ్ ఆనర్‌బీ 1999 అమెరికా భౌతిక శాస్త్ర సమితి వారి జూలియస్ ఎడ్గర్ లిలెన్ ఫెల్డ్ ప్రైజ్‌బీ 2003 కేస్ వెస్టెన్ రిజర్వ్ విశ్వ విద్యాలయం వారి మైకెల్ సన్ మోర్లీ అవార్డ్‌బీ 2006 రాయల్ సొసైటీ కాప్లి మెడల్ తదితర ఎన్నో అవార్డులను ఆయన సొంతం చేసుకున్నాడు. 2018 మార్చి 14 న బుధవారం ఆయన కేంబ్రిడ్జ్‌లోని తన నివాసంలో మరణించాడు.

# అభాసుపాలైన ఓటు బ్యాంకు వ్యూహం!



మణిపూర్‌లో 2023 మే మూడవ తేదీన రెండు సామాజిక తరగతుల మధ్య పరస్పర అనుమానాలతో ప్రారంభమైన ఘర్షణ 2024లో కొనసాగి మూడో ఏడాదిలో ప్రవేశించింది. ఎప్పుడు ముగుస్తుందో తెలియటం లేదు. పరిస్థితిని చక్కదిద్దటంలో విఫలమైనందుకు విచారంగా ఉందంటూ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పారు. అయితే ఒక్క రోజు కూడా గడవక ముందే విమర్శకులపై ఎదురు దాడికి దిగటాన్ని బట్టి విచార ప్రకటనలో చిత్తశుద్ధి లేదని స్వయంగా వెల్లడించుకున్నారు. మెయితీ-కుకీ, జో తెగల మధ్య ప్రారంభమైన ఘర్షణల్లో కొందరు మహిళలపై అత్యాచారాలు, నగంగా ఊరేగింపులు జరిగాయి. 260 మంది ప్రాణాలు కోల్పోయారు. అరవై వేల మంది నెలవులు తప్పారు. బాధితుల్లో ఎక్కువ మంది గిరిజనులైన కుకీలే ఉన్నారు. మెయితీలందరినీ గిరిజనులుగా పరిగణించాలంటూ హైకోర్టు పెట్టిన చిచ్చు అక్కడ జరుగుతున్న దారుణ మారణకాండకు మూలం. రెండింజన్ల పాలన సాగిస్తున్న బిజెపి ఆదిలోనే దానికి తెర దించి ఉంట్టే ఇంత జరిగేది కాదు. మణిపూర్‌లో బిజెపి రాష్ట్ర ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడటంలో ఘోరంగా విఫలమైంది. అదే ఏ ప్రతిపక్ష పార్టీనో అధికారంలో ఉంటే అలా ఉపేక్షించేదా? అల్లకల్లోల పరిస్థితి ఏర్పడిన కారణంగా రాష్ట్రం మొత్తాన్ని మిలిటరీకి అప్పగించారు. అక్కడ బిజెపికి చెందిన ముఖ్యమంత్రి, మంత్రులు రాజభోగాలు అనుభవించటం తప్ప చేసేదేమీ లేదు. ప్రపంచమంతటా, మణిపూర్ చుట్టూ ప్రధాని నరేంద్రమోడీ విమానాల్లో తిరుగుతారు, సుభాషితాలు చెప్పి వస్తున్నారు తప్ప మణిపూర్ వెళ్లి భరోసా ఇచ్చేందుకు ఎలాంటి చొరవ లేదు. ప్రతిపక్షాలు ముందుకు తెచ్చిన అనేక అంశాల మీద మోడీ మౌనంగా ఉన్నట్లుగానే ఆయన ప్రథమ గణంలోని బీరేన్ సింగ్ మౌనంగా ఉంటే అదొక తీరు. కానీ ఎదురుదాడికి దిగారు. గతంలో కూడా మణిపూర్‌లో అనేక ఉదంతాలు జరిగాయి కదా వాటన్నింటికీ నాడు ప్రధానులుగా ఉన్న పివి నరసింహారావు, ఐకె గుజ్రాల్ క్షమాపణలు చెప్పారా అని ప్రశ్నించారు. ఆ నాడు రాష్ట్ర ముఖ్యమంత్రులుగా ఉన్నవారు కూడా క్షమాపణలు చెప్పిన దాఖలా లేదు, మరి బీరేన్ సింగ్ ఎందుకు చెప్పినట్లు? నాడు మణిపూర్‌లో జరిగిన ఉదంతాలను పాలకులు మూసిపెట్టలేదు, మోడీ ఏలుబడిలో ఎందుకు పాచిపోయేట్లు చేసినట్లు? మణిపూర్ అంశం ప్రస్తావనకు వచ్చినపుడల్లా బిజెపి నేతలు గతంలో కాంగ్రెస్ అనుసరించిన వైఖరి, విదేశీ జోక్యం గురించి చెబుతూ తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకొనేందుకు చూస్తారు. సరిహద్దుల భద్రత, అక్రమ చొరబాట్లను అరికట్టాల్సింది కేంద్ర ప్రభుత్వం. పదేళ్ల నుంచి ఏం చేస్తున్నట్లు? 2017 నుంచి ఇదే బీరేన్ సింగ్ సిఎంగా ఉన్నారు. ఈ పెద్దమనిషి ఏం చేస్తున్నట్లు? అంతా చేసి నేరం నుంచి తప్పించుకోవటం తప్ప క్షమాపణలో చిత్తశుద్ధి లేదని మణిపూర్ గిరిజన సంఘాల ఐక్యతా కమిటీ బీరేన్ సింగ్ ప్రకటన మీద వ్యాఖ్యానించింది. ఒక మైనారిటీ తరగతి మీద జరిపిన మారణకాండ బాధ్యత నుంచి తప్పించుకొనేందుకు సిఎం చూశారని పేర్కొన్నది. కుకీ-జో గిరిజనుల పట్ల వివక్ష నిలిపివేయాలని మరో గిరిజన సంఘాల కమిటీ డిమాండ్ చేసింది. మణిపూర్‌లో సాయుధ బృందాలపై భద్రతా దళాలు జరిపిన దాడులలో స్టార్ లింక్ ఉపగ్రహ యాంటెన్నా, రౌటర్‌తో పాటు ఆధునిక రైఫిళ్లు దొరికినట్లు ప్రకటించారు. మారుమూల ప్రాంతాలలో ఇంటర్నెట్ సేవలను అందించే ఈ ఉపగ్రహం సేవలను పొందటం మన దేశంలో నిషిద్ధం, అయినప్పటికీ అవి దొరికాయంటే అనధికారికంగా సమాచారం అందుకున్నట్లు స్పష్టమౌతోంది. వీటిని మెయితీలు అధికంగా నివసించే ప్రాంతాలపై జరిగిన దాడుల సమయంలో సాయుధులు వదలివేసి పారిపోయినట్లు పోలీసులు ప్రకటించారు. అయితే తమ ఉపగ్రహం నుంచి భారత్‌కు సంకేతాలు అందకుండా చేసినట్లు ఎలన్ మస్క్ చెప్పుకున్నాడు. తమ దాడుల సందర్భంగా మయన్మార్‌లో తయారైన ఆయుధాలు, ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు కూడా పోలీసు అధికారులు చెప్పారు. వాటిలో మయన్మార్ సైనికులు వాడే ఎంఏ4 రైఫిల్, ఎకె47 కూడా ఉంది. గత ఐదారు నెలల నుంచి సాయుధ బృందాలు తల దాచుకున్న ప్రాంతాలలో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, మిలిటరీ యూనిఫారాలు తదితరాలను కూడా పట్టుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. మయన్మార్ సరిహద్దులను దాటి ఉగ్రవాదులు రాకపోకలు సాగిస్తున్నా, ఆయుధాలు అక్రమ రవాణా జరుగుతుంటే సరిహద్దు భద్రతలను చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు? స్టార్ లింక్ ఉపగ్రహం నుంచి ఉగ్రవాదులు, సాయుధ మూకలకు సంకేతాలు, సందేశాలు అందుతుంటే అడ్డుకోవాల్సిన బాధ్యత కూడా కేంద్రానిదే. భద్రమైన చేతుల్లో దేశం ఉందని నరేంద్ర మోడీ గురించి గొప్పలు చెప్పుకోవటం తప్ప ఉపయోగం ఏముంది? తాజా ఘర్షణలు, దాడులకు 2023 ఏప్రిల్ 14న మణిపూర్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలే మూలం! మెయితీ సామాజిక తరగతికి గిరిజన హోదా కల్పించాలని కేంద్రానికి సిఫార్సు చేయాలంటూ తనకు లేని అధికారంతో హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తరువాత సుప్రీం కోర్టు ఈ చర్యను తప్పు పట్టింది. ఒక పెద్ద కుట్రలో భాగంగా అక్కడ పరిణామాలు జరిగినట్లు భావిస్తున్నారు. హైకోర్టు ఆదేశాన్ని నిరసిస్తూ మే 3వ తేదీన గిరిజన విద్యార్థులు నిరసన తెలిపారు. నాటి నుంచి నేటి వరకు ఏదో ఒక వైపు నుంచి హింసాకాండ జరుగుతూనే ఉంది. మెయితీ-గిరిజనుల మధ్య పరస్పరం అనుమానాలు కొనసాగుతూనే ఉన్నాయి. మయన్మార్‌లో 2021 మిలిటరీ తిరుగుబాటు సమయంలో అక్కడి నుంచి శరణార్థులుగా వచ్చిన వారి గురించి మెయితీలు అభ్యంతరం తెలిపారు. ఇవన్నీ కూడా బిజెపి రెండింజన్ల పాలనలోనే జరిగాయి. అందువలన గత కాంగ్రెస్ పాలనే కారణం అనటం తప్పించుకోచూడటం తప్ప మరొకటి కాదు. తాజా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి అక్కడ నాగా పీపుల్స్ ఫ్రంట్ అనే ఒక ప్రాంతీయ పార్టీతో జత కట్టి చెరో సీటులో పోటీ చేసింది. రెండు సీట్లలో కాంగ్రెస్ గెలిచింది. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికలను గమనంలో ఉంచుకొని క్షమాపణల పర్వానికి తెర తీశారని చెప్పాల్సి వస్తోంది. మెయితీలను గిరిజనులుగా గుర్తించాలా లేదా అన్నది బిజెపి తేల్చటం లేదు. తమకు అన్యాయం చేస్తారని కుకీ, ఇతర గిరిజనులు అనుమానంగా చూస్తుంటే తమకు రిజర్వేషన్ల ఆశ చూపి ఓటు బ్యాంకుగా మార్చుకోవాలని చూసి ఎటూ తేల్చటం లేదని మెయితీలు అసంతృప్తితో ఉండటమే బిజెపి ఓటమికి కారణం.

# ఎస్సీ జాబితా నుంచి మాదాసి,మదారి కురువలను తొలగించాలని ఆర్డీవో కార్యాలయం ముందు ఎస్సీ ఎస్టీ దళిత ప్రజాసంఘాలు నిరసన





**గుంతకల్లు జనవరి 7 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** ఎస్సీ జాబితా నుంచి మాదాసి కురువ, మదారి కురువలను తొలగించాలని మంగళవారం గుంతకల్లు ఆర్డీవో కార్యాలయం ముందు ఎస్సీ ఎస్టీ దళిత ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ఆర్డీవో అధికారులకు వినతిపత్ర ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్ సబ్ డివిజనల్ వారిగా ఎస్సీ కుల గననలో భాగంగా బిసి కులాలైన కురువ,కురుబ, కురుమ కులాలు మాదాసి, మాదారి కురువ ముసుగులో ఎస్సీ కులగలను జాబితాలో చేర్చడం జరిగింది. బీసీ కురువ, కురబలను ఎస్సీ కులగనన జాబితాలో అక్రమంగా చేర్చడం జరిగింది. దీనిని అభ్యంతరం తెలుపు తూ ఎస్సీ ఎస్టీ దళిత ప్రజా సంఘాల ఐక్యతతో ఖండిస్తున్నాం, ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన కులాలను మాత్రమే ఎస్సీ జాబితాలో చేర్చాలి, అంటరానితనానికి వివక్షతకు గురి అయిన కులాలను మాత్రమే ఎస్సీ జాబితాలో చేర్చాలి,కానీ రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీలు కాని వారిని కురువ కురుబలను ఎస్సీ జాబితాలో సిగ్గుచేటు అదేవిధంగా గుంతకల్లు, గుంటకల్ మండలంలో ఉన్నటువంటి గ్రామ, వార్డు సచివాలయాల నందు మాదాసు,మాదారి కురువ ముసుగులో కులగణలో చేర్చడం జరిగింది. ఇది చట్టవిరుద్ధం భావిస్తున్నాం వెంటనే కులగలను జాబితా నుండి వారిని తొలగించాలని, లేకపోతే నిజమైన అంటరాని కులాలకు అన్యాయం జరుగుతుంది. అంతేకా కుండా రాజ్యాంగంలో వివక్షతకు గురైన గుడికి బడికి దూరము అయిన దుర్భరమైన జీవనం గడుపుతున్న మాల మాదిగ రెల్లి,పాకి తోటి మాలదాసు మాదిగ దాసు,గోసంగి మాస్తిన్ మాల అనే 59 ఉపకులాలకు అన్యాయం జరుగుతుంది.అత్యంత వెనుకబాటుతనానికి గురి అయిన ఎస్సీ లో ఉన్న 59 ఉపకులాలకు అన్యాయం జరుగుతుంది. కావున కురువ కురవలను ఎస్సీ జాబితాలో చేర్చడం ఖండిస్తున్నాం ఎస్సీ కులగననలో తప్పుడుగా దొంగగా అక్రమంగా అడ్డదారి లో కొన్ని కులాల వారు కొంతమంది ఎస్సీ సర్టిఫికెట్ల ను పొందుచున్నారు.దీనిపై సమగ్ర విచారణ జరిపి ఫేక్ కులాలను అడ్డదారిలో వచ్చిన వారిని గుర్తించి వెంటనే తక్షణమే ఎస్సీ జాబితాలో నుంచి తొలగించి నిజమైన ఎస్సీలకు న్యాయం చేయగలరని సబ్ డివిజనల్ రెవెన్యూ అధికారి కి వినతి పత్రం ఇచ్చి కోరారు. లేని ఎడల ఈ యొక్క సమస్య పైన భవిష్యత్ లో ఉద్యమం చేపడతామని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రక్షణ సమితి అధ్యక్షులు ఎం మహేంద్ర ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవల్ స్వామిదాస్ మాదిగ కెవిపిఎస్ డివిజన్ అధ్యక్షులు జగ్గిలి రమేష్ రాయలసీమ దళిత సంఘం అధ్యక్షులు తగరం రామాంజనేయులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టి వెంకటేష్ మాదిగ నాయకులు సి నర్సింహులు మాదిగ లక్ష్మీనారాయణ మాదిగ మద్దిలేటి మాదిగ కిష్టప్ప మాదిగ రామచంద్ర నరసప్ప అడ్వకేట్ కోరి చంద్రశేఖర్ మాల మహానాడు నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాలాంజనేయులు ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యదర్శి జన్నే మస్తానయ్య సిపిఎం సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు టౌన్ కార్యదర్శి గోపీనాథ్ సూరి శ్రీనివాసులు జయరాం రవి తదితరులు పాల్గొన్నారు.

## బైరి నరేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అంబేద్కర్ యువజన సేవా సమితి మరియు భీమ్ ఆర్మీ సభ్యులు



**గుంతకల్లు జనవరి 7 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు)** హైదరాబాదు లోని ఉస్మానియా యూనివర్సిటీలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల సందర్భంగా మూఢనమ్మకాల నిర్మూలన సంఘం (ఎం ఎన్ ఎస్) వ్యవస్థాకులు జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్ ను గుంతకల్లు పట్టణానికి చెందిన బెంచి కొట్టాల అంబేద్కర్ యువజన సేవా సమితి మరియు బి ఆర్మీ అనంతపురం జిల్లా సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి బైరి నరేష్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని గుర్తుగా ఇవ్వడం జరిగింది.

## ప్రమాదవశాత్తు గాయపడిన వారికి ఆర్థిక సాయం అందించిన ముదునూరి



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామనికి చెందిన ఆటో డ్రైవర్ కొట్నాల మధు ఇటీవలే ప్రమాదవశాత్తు గాయపడ్డారు వారిని పలకరించి కొంత నగదు ఆర్థిక సాయం చేసిన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు పోకనాటి వెంకటేశ్వరరావు వార్డు నెంబర్ కుప్పిన శ్రీను యాళ్ళ యేసు జువ్వల ముసలియ్యా ముడదా యేసు భాస్కర్ రాజా రాజేష్ శ్రీను సామ్యూల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

# గులాబీ కమలంగా మారుతుందా?

-మొదటిపేజీ తరువాయి

మార్గాలను అన్వేషించడంపై కూడా ఫోకస్ పెడుతోందంట.రాష్ట్రంలో ఎన్నికలు గడిచి ఏడాది పూర్తయింది. ఇక వచ్చే నాలుగేండ్లలో ఎదురయ్యే సవాళ్లను ఎదురుకునేందుకు కమలదళం వ్యూహాలను రచిస్తోంది. గత ఎన్నికల్లో అనుకున్న లక్ష్యాలను సాధించనప్పటికి ఎనిమిది పార్లమెంట్ స్థానాలను సాధించడంతో ఆ పార్టీలో కొంత ఉత్సాహం కనిపిస్తుంది. అదే జోష్ రానున్న అసెంబ్లీ ఎన్నికల వరకు నడిపించగలిగితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీని నిలబెట్టోచ్చని, కచ్చితంగా రాష్ట్రంలో బలమైన పార్టీగా ఎదుగొచ్చనే అంచనాలలో కాషాయ దళాలున్నట్టు తెలుస్తోంది.అందులో భాగంగానే జాతీయ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సంస్థాగతంగా పార్టీని మార్పులు చేసే ప్రయత్నంలో పార్టీ వర్గాలు ఉన్నాయనే చర్చ జరుగుతోంది. అందులో భాగంగానే జాతీయ స్థాయి నుంచి, బూత్ స్థాయి వరకు సంస్థాగతంగా పార్టీ ఎన్నికలు జరుపుకుంటుంది. బలమైన నేతలకు పార్టీ పగ్గాలు అప్పజెప్పేందుకు అధిష్టానం ప్రయత్నం చేస్తోంది.దేశంలో, రాష్ట్రంలో బలమైన శక్తిగా నిలబడాలంటే బలమైన నేతను అధ్యక్ష పదవిపై ఉంచాలనే యోచనలో అధిష్టానం ఉందంట. అందులో భాగాంగనే తెలంగాణలో అధ్యక్ష్య పీఠాన్ని బలమైన సామజిక వర్గానికి చెందిన నేతకు ఇవ్వాలని అధిష్టానం చూస్తున్నప్పటికి, ఆ పదవికి మాత్రం డిమాండ్ చాలా ఉంది. రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం అరడజను మంది నేతలకు పైగా పోటీ పడుతూ ఎవరికి వారే తమతమ ధీమాను వ్యక్తపరుస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఆ క్రమంలో అధిష్టానం అధ్యక్ష పీఠం ఎవరికి కట్టబెడుతోందనేది సస్పెన్స్ నెలకొంది. ఈ మాసం చివరి కల్ల అధ్యక్ష ఎంపిక ప్రక్రియ పూర్తి నూతన అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. అధ్యక్ష ఎన్నిక, నియామకం అనంతరం రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడానినికి ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలను ప్రోత్సహించాలని కాషాయ నేతలు భావిస్తున్నారంట.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ ను గ్రౌండ్ లేవల్లో ఖాళీ చేయడానికి కాషాయ నేతలు స్కెచ్ గీస్తున్నారంట. అందుకే ప్రధానంగా బీఆర్ఎస్ ను టార్గెట్ చేసుకుని భవిషత్తుకు మార్గాలు వేసుకోవాలనే యెచనలో కాషాయ నేతలున్నట్టుగా తెలుస్తోంది. అంతేకాదు వచ్చే స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని, మంచి మేజారిటీ స్థానాలు సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. మొత్తం మీద గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్న లక్ష్యాలను అందుకోనప్పటికి? ఊహించని దానికంటే ఓటింగ్ పర్సెంటేజీని పెంచుకొని జోష్ మీదున్న కాషాయ నేతలు ఆ దిశగా ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి.

## నిరసనల మధ్యే రైల్వే లైన్ పనులు

**ఖమ్మం :** మూడో రైల్వే లైన్‌కు సంబంధించి ఖమ్మం రైల్వేస్టేషన్‌తో పాటు ఖమ్మం రైల్వేమార్గంలోని పలు ప్రాంతాల్లో పనులు ఉధృతంగా కొనసాగుతున్నాయి. పనుల నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ఈ మార్గంలో నడిచే దాదాపు 50కి పైగా రైళ్లను సైతం ఈనెల 9 వరకు తాత్కాలికంగా నిలిపేసి, పనులు చేపడుతున్నారు. ఖమ్మంలె చేపట్టిన మూడో రైల్వే లైన్ పనుల్లో అంతరాయం లేకుండా రైల్వే ఉన్నతాధికారులతో పాటు ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్, జిల్లా కలెక్టర్ నిత్యం పర్యవేక్షిస్తున్నారు.రైల్వే లైన్ విస్తరణ కోసం కావాల్సిన భూమిని సేకరిస్తున్నారు. ఇందుకు సంబంధించి మురుగు కాల్వల నిర్మాణం కూడా చేపడుతున్నారు. ప్రస్తుతం ఉన్న మురుగు కాల్వను కూడా మరింత వెడల్పు చేస్తున్నారు. నగరంలోని స్టేషన్ నుంచి మామిళ్లగూడెం, సారథినగర్, బైపాస్‌రోడ్డు ఏరియా, శ్రీనివాసనగర్ సమీపం ప్రాంతాల్లో పనులు నిర్వహిస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది.వాహనాలను వేరే మార్గంలో మళ్లిం చినప్పటికీ ఇబ్బంది తప్పడం లేదు. నగరంలోని 36, 37 డివిజన్ల పరిధిలో పనులు నిర్వహిస్తున్నారు. ట్రాక్ విస్తరణ పనులతో పాటు ఇంటర్ లాకింగ్, విద్యుద్దీకరణ, మురుగు కాల్వల నిర్మాణం తదితర పనులు నిర్వహిస్తున్నారు. ట్రాక్ విస్తరణ కోసం భూసేకరణ కార్యక్రమం కూడా జరుగుతోంది. మధిర, ఎర్రుపాలెం, మోటమర్రి తదితర స్టేషన్లలోనూ పను లు జరుగుతున్నాయి. అయితే ఎర్రుపాలెం ప్రాంతంలో పనులు ఇప్పటికే పూర్తి చేశామని అధికారులు చెబుతున్నారు. ఖమ్మం, మధిరలో ఇంకా భూసేకరణ పూర్తి కాలేదు.భూసేకరణ పూర్తయితే మరింత వేగంగా పనులు జరగడానికి అవకాశం ఉంటుందని అంటున్నారు. ఖమ్మం, మధిర పట్టణంలో ఇళ్ల యజమానులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంతో కొంత వివాదం నెలకొంది. పలువురు కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. ఇండ్లు కోల్పోయిన వారికి స్థలాలు, పరిహారం విషయంలో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మూడో లైన్ కోసం దాదాపు 126 ఎకరాల వరకు అవసరం ఉందని అధికారులు తేల్చారు.విలువైన భూము లు కోల్పోతుండడంతో రైతులు పరిహారం విషయంలోససేమిరా అంటున్నారు. చింతకాని, నాగులవంచ,అనంతసాగర్ తదితర ప్రాంతాల్లో విలువైన భూములను రైతులు కోల్పోతున్నారు. ఖమ్మం నగరంలో నర్తకి థియేటర్, రైల్వే ఓవర్ బ్రిడ్జి కింది ప్రాంతం, సారథినగర్, బుర్హాన్‌పురం తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున ఇళ్లు తొలగించాల్సి ఉంది. మెరుగైన పరిహారం చెల్లించి, భూసేకరణ జరపాలని బాధితులు ఇప్పటికే ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

# గులాబీ డైవర్షన్ పాలిటిక్స్



**హైదరాబాద్ :** ప్రస్తుతం రాజకీయ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య డైవర్ట్ పాలిటిక్స్. మీడియా అడిగే ప్రశ్నలకు తప్పించుకునేందుకు ఎదుటివారిపై బురద జల్లడం కామన్‌గా మారింది. ప్రస్తుతం తెలంగాణలో అదే జరుగుతోంది. ఫార్ములా ఈ కారు రేస్ కేసు నమోదుతో కేటీఆర్ ఇమేజ్ అమాంతంగా పడిపోయిందన్నది నేతల మాట. విచారణకు హాజరై మరింత దారుణంగా ఉంటుందని గమనించారాయన. ఈ క్రమంలో ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఫార్ములా కేసులో తొలిసారి ఏసీబీ ముందు విచారణకు హారవుతున్నారు కేటీఆర్. ఆయన కచ్చితంగా విచారణకు హాజరు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. విచారణకు వెళ్లకుంటే దాన్ని షాకుగా చూపించి న్యాయస్థానంలో బెయిల్ రద్దు చేసే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ వ్యవహారాన్ని డైవర్ట్ చేసేందుకు పార్టీ నుంచి కొత్త పల్లవి ఎత్తుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపట్టాలని ప్లాన్ చేసినట్టు పార్టీ వర్గాల నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది.ఇదిలావుండగా మీడియా ముందుకొచ్చిన కేటీఆర్.. మనసులో ఏ ముందో చెప్పాల్సిన నాలుగు ముక్కలు చెప్పేవారు. ఆ తర్వాత వివిధ ఛానెళ్లతో మాట్లాడారు. పార్టీలో జరుగుతున్న అంతర్గత కలహాలపై మీడియా ప్రశ్నకు నేరుగా సమాధానం ఇవ్వకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారు. పనికిమాలిన వారు ఇలాంటి స్లోగన్స్ చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తామంతా పని చేస్తున్నామన్నారు. చివరి వరకు ఆయనే ముఖ్యమంత్రిగా ఉంటారని చెప్పకనే చెప్పేశారు. కేసీఆర్ మీ నాయకుడు అన్నప్పుడు.. అసెంబ్లీకి ఎప్పుడు వస్తున్నారు అనే ప్రశ్నకు సరిగా సమాధానం ఇవ్వలేదు.బీఆర్ఎస్ పార్టీలో ఏదో జరుగుతుందన్నది వాదన మరింత బలపడింది. ఈ మధ్యకాలం లో కేటీఆర్ మాటలు సరిగా లేవన్నది కొందరి మాట. ఒకప్పుడు హుందాగా ప్రవర్తించే వారని, ఇప్పుడదేమీ కనిపించలేదని అంటున్నారు. గతంలో పొరుగు రాష్ట్రం ఏపీలో వైసీపీ నేతలు ఇలాగే మాట్లాడేవారని, దాన్ని ఫాలో అవుతున్నారా? అంటూ సోషల్ మీడియాలో రకరకాల కామెంట్స్ పడిపోతున్నాయి.

## తాపీ మేస్త్రి దారుణ హత్య

**రామచంద్రపురం :** కె. గంగవరం మండలం కూళ్ళ గ్రామం లో సత్తి సువర్ణ రత్నం( 35) అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. వివాహేతర సంబంధం నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు తెలుస్తోంది. తాపి మేస్త్రి గా పనిచేస్తున్నసత్తి సువర్ణ రత్నం(శివ )కు అదే గ్రామానికి చెందిన వివాహిత మహిళ తో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు సమాచారం. మరో తాపి మేస్త్రి మంచాల వెంకట సూర్య చంద్ర పథకం ప్రకారం సువర్ణ రత్నం ను మద్యం సేవించేందుకు కూళ్ళ- పామర్రు రోడ్డు వద్దకు తీసుకెళ్లారు. మద్యం సేవించిన అనంతరం ఇరువురు గొడవ పడి సువర్ణ రత్న పీక ను మంచాల వెంకట సూర్య చంద్ర బ్లేడ్ తో కోసాడు. తరువాత సూర్య చంద్ర సమీపంలో ని పంట పొలంలోఉన్న బురదలో సువర్ణ రత్నం ను ఉబలో తొక్కి పడేసి ఊపిరి ఆడకుండా చేసి హతమార్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పామర్రు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి తరలించారు.. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. ..

## బెట్టింగ్‌లలో డబ్బులు పోవడంతో మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

**ఆదిలాబాద్ :** బెట్టింగ్‌కు యువకుడి బలైన ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. జైనాథ్ మండలం పిప్పర్‌వాడ గ్రామానికి చెందిన అలిశెట్టి సాయి (23) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.అభ్యుదయ హాస్టల్ కిచెన్ సహాయకుడిగా పని చేసేవాడు. బెట్టింగ్‌లకు అలవాటు పడి.. డబ్బులు పోవడం వల్ల మనస్థాపం చెందాడు. అభ్యుదయ పాఠశాల ఆఫీస్ వంతెనల వద్ద ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. తన తండ్రి సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.కాగా.. బెట్టింగ్ యువతకు వ్యసనంగా మారింది. చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్ ఉంటే చాలు బెట్టింగ్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని ఇంట్లో కూర్చొనే ఆడుకుంటున్నారు. మనీ వాలెట్‌ను డౌన్లోడ్ చేసుకుని అందులోకి బ్యాంకు ఖాతా, ఫోన్‌పే ద్వారా నగదు బదిలీ చేసుకుంటున్నారు. ఈ బెట్టిగ్ కాయ్ రాజా కాయ్.. అంటూ తన వలలో వేసుకుంటోంది. బెట్టింగ్ భూతం జనం ప్రాణాలు తీస్తూనే ఉంది. ఈ మాయదారి రక్కసిని ఖతం చేసేందుకు ప్రభుత్వాలు, అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా.. చాపకింద నీరులా తన పని కానిస్తూనే ఉంది. ఈ బెట్టింగ్ మోజులో అమాయక యువకులు.. త్వరగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఇంట్లో తెలియకుండా స్నేహితుల వద్ద అప్పులు చేసి పందేలు కాస్తున్నారు. తీరా ఓడిపోవడంతోనట్టేట మునుగుతున్నారు. చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ.. మనస్థాపానికి గురవుతున్నారు. ఆదాయం లేక, ఇంట్లో అడగలేక, మళ్లీ అప్పులుచేయలేక.. ఏం చేయాలో అర్థంకాకపోవడంతో ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.

## తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బదిలీ!

-మొదటిపేజీ తరువాయి

నియమితులయ్యారు. 2011 ఫిబ్రవరి 15న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2016 సెప్టెంబరులో జమ్ము కశ్మీర్ హైకోర్టుకు బదిలీ కాగా.. 2018లో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీపై వచ్చారు. కర్ణాటక నుంచి తెలంగాణ హైకోర్టు సీజేగా పదోన్నతి పొందారు. తెలంగాణ హైకోర్టు నుంచి బాంబే హైకోర్టు సీజేగా నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.

# ఎస్సీ ఎస్టీ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆర్డీవోకు విన్నతి పత్రం



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి** ఈరోజు న గుంతకల్ సబ్ డివిజనల్ రెవిన్యూ డివిజనల్ ఆఫీస్ ముందు ఎస్సీ ఎస్టీ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించడం జరిగినది . ఎస్సీ ఎస్టీ రక్షణ సమితి అధ్యక్షులు ఎం మహేంద్ర, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేల్ స్వామిదాస్, కెవిపిఎస్ డివిజన్ అధ్యక్షులు జగ్గిలి రమేష్, మాట్లాడుతూ గుంతకల్ సబ్ డివిజనల్ వారిగా ఎస్సీ కుల గణాంకంలో భాగంగా బిసి కులాలైన మాదాసి కురువ, మా దారి కురుబ, కులాలు ముసుగులోఎస్సీ కులగలను జాబితాలో చేర్చడం జరిగింది. బీసీ కురువ, కురబలను ఎస్సీ కులగనన జాబితాలో అక్రమంగా చేర్చడం దీనిని అభ్యంతరం తెలుపుతూ ఎస్సీ ఎస్టీ దళిత ప్రజా సంఘాల ఐక్యతతో ఖండిస్తున్నాం. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన కులాలను మాత్రమే ఎస్సీ జాబితాలో చేర్చాలి అంటరానితనానికి వివక్షతకు గురి అయిన కులాలను మాత్రమే ఎస్సీ జాబితాలో చేర్చాలి కానీ రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీలు కాని వారిని కురువ, కురుబలను ఎస్సీ జాబితాలో చేర్చడం సిగ్గుచేటు అదేవిధంగా గుంతకల్లు, మండలంలో ఉన్నటువంటి గ్రామ, వార్డు సచివాలయాల నందు కులగణలో చేర్చడం జరిగింది. ఇది చట్టవిరుద్ధం గా భావిస్తున్నాం వెంటనే కులగలను జాబితా నుండి వారిని తొలగించాలని, లేకపోతే నిజమైన అంటరాని కులాలకు అన్యాయం జరుగుతుంది. అంతేకాకుండా రాజ్యాంగంలో వివక్షతకు గురైన గుడికి ,బడికి దూరము అయిన దుర్భరమైన జీవనం గడుపుతున్న మాల ,మాదిగ రెల్లి, పాకి ,తోటి మాలదాసు, మాదిగ దాసు , గోసంగి మాస్తిన్ మాల అనే 59 ఉపకులాలకు అన్యాయం జరుగుతుంది కులగననలో తప్పుడుగా దొంగగా అక్రమంగా అడ్డదారిలో కొన్ని కులాల వారు కొంతమంది ఎస్సీ సర్టిఫికెట్లను పొందుచున్నారు దీనిపై సమగ్ర విచారణ జరిపి ఫేక్ కులాలను వారిని గుర్తించి వెంటనే ఎస్సీ జాబితాలో నుంచి తొలగించి నిజమైన ఎస్సీలకు న్యాయం చేయగలరని సబ్ డివిజనల్ రెవెన్యూ అధికారి కి వినతి పత్రం అందజేశారు ఈసమస్య పైన భవిష్యత్ కార్యక్రమం చేపడతామనితెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రక్షణ సమితి అధ్యక్షులు రాయలసీమ దళిత సంఘం అధ్యక్షులు తగరం రామాంజనేయులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టి వెంకటేష్ మాదిగ ,నాయకులు సి నర్సింహులు మాదిగ, లక్ష్మీనారాయణ మాదిగ మద్దిలేటి మాదిగ, కిష్టప్ప మాదిగ, రామచంద్ర ,నరసప్ప, అడ్వకేట్ కోరి చంద్రశేఖర్, మాల మహానాడు నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాలాంజనేయులు ,ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యదర్శి జన్నే మస్తానయ్య ,సిపిఎం ,సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు టౌన్ కార్యదర్శి గోపీనాథ్ ,సూరి ,శ్రీనివాసులు, జయరాం ,రవి తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తదానంపై అవగాహన సదస్సు



**గుంతకల్లు జనవరి 7 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):**మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల యందు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తదానంపై అవగాహన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ ప్రసంగిస్తూ రక్తం తీసుకునే గ్రహీతకే కాకుండా రక్తదానం చేసే దాతకు కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయని అధిక రక్తపోటు అదుపులో ఉండడం,రక్త ప్రసరణ వ్యవస్థ యొక్క సామర్థ్యం మెరుగుపడటం, శరీరంలోని అధిక కేలరీలను తగ్గించుకోవ డం,గుండె జబ్బుల బారిన పడకుండా రక్తంలోని అదనపు ఐరన్ ను తగ్గించుకోవడం,దీర్ఘకాలిక వ్యాధులతో పాటు కాలేయం పెద్ద పేగు ఊపిరితిత్తులు క్యాన్సర్లు బారిన పడకుండా ఉండడం,ఒక నిండు ప్రాణాన్ని కాపాడినామన్న మానసిక సంతృప్తి ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు రక్త సహాయ ఉద్యమంలో పాల్పంచుకో వాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పిఎస్ వెంకటరమణారెడ్డి, అధ్యాపకులు శివకుమారి, రాజేంద్రప్రసాద్, చంద్రమోహన్, కల్పన, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు గుండాల తాండ గ్రామం లో సామూహిక సీమంతలు మరియు అన్నప్రాసన కార్యక్రమాలు సీడీపీఓ ,ఎన్ ఢిల్లీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుంతకల్ ఇంచార్జ్ గుమ్ముూరు నారాయణస్వామి, పసుపు కుంకుమ గర్భవతులకు మరియు అన్నప్రాసన పిల్లలు కు 500 రూపాయలు ఇవ్వడం జరిగింది నూతన అంగన్వాడి కేంద్రం లొ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల తాండ సర్పంచ్, ఎంపీటీసీ ,ఎంపీపీ జెడ్పిటిసి మరియు ప్రజాప్రతినిధులు, డిఎల్ డివో విజయలక్ష్మి, ఎంపీడీవో, ఎంపీడీవో అధికారులు,మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గడువులోగా రైతు భూ సమస్యలను పరిష్కరించండి





**గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు గుండాల తండా లో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది.గత నెల 6వ తారీకు నుండి ఈ నెల 8 వ తారీకు వరకు అన్ని గ్రామాల్లో 33 రోజులపాటు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గుంతకల్ మండలంలోని గుండాల తాండ గ్రామంలో ఈరోజు సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సదస్సుకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రావడం జరిగింది. ముందుగా అంగన్వాడి సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ఓపెన్ చేయడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ,మీ అందరి ఆశలు ఆకాంక్షల మేరకు ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం ఏ మంచినైతే కోరుకొని ఆశీర్వదించారు దానిని నెరవేర్చినందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది మీ సంక్షేమం కోసం మీ రక్షణ కోసం శ్రమిస్తుంది అభివృద్ధి కార్యక్రమాల ను చేపట్టడంతో ప్రజలు ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యత చేపట్టింది అందులో భాగంగానే గత ప్రభుత్వం ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను కూటమీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దాన్ని రద్దు పరిచాము మీ భూమి -మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించే లా ల్యాండ్ గ్రాఫిక్ యాక్ట్ 2024 ప్రవేశపె ట్టాం భూమి సమస్యలపై బాధ్యులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించాలని రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం తమ బొమ్మలు ముద్రించుకున్న పాసుపుస్తకాలు రద్దుచేసి ప్రభుత్వ రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇచ్చే ప్రక్రియను ఇప్ప టికే శ్రీకారం చుట్టాం అలాగే ప్రజలు ప్రభుత్వాస్తులు రక్షణ కు మన ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య త ఇస్తుంది మీకు జీవనాధారం భూమిపై భద్రత కల్పించి బాధ్యత మాది అలా గే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. గతంలో జరిగిన తప్పులు మీరు చేయొద్దండి ఆన్లైన్లో ఎవరి భూమి ఉంటే వారికి చెందే విధంగా చూడాలని కోరుకుంటున్నా. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, బండారు ఆనంద్, లాయర్ కృష్ణారెడ్డి, తలారి మస్తానప్ప, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశు, జనసేన నాయకులు మణికంఠ, డిప్యూటీ ఎమ్మార్వోలు, విఆర్వోలు, ఎండోమెంట్ అధికారులు, ఎంపీపీ ,ఎంపీటీసీ, సర్పంచ్, టిడిపి, జనసేన కార్యకర్తలు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## దోసలోడికి గ్రామంలో రెవెన్యూ సదస్సు



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:**ఈరోజు గుంతకల్ మండలం, దోసలుడికి గ్రామం నందు రెవిన్యూసదస్సు కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ సెక్షవాలి,ఎండోమెంట్ అధికారి మల్లికార్జున, ఆర్డీవో ఆఫీస్ షేక్షవాలి హరిప్రసాద్ రెవిన్యూ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది గ్రామప్రజలు మరియు రైతులు తో సమస్యలతో కూడిన అర్జీలు ఇచ్చినారు. ఈ సదస్సు కు 07 అర్జీలు వచ్చినవి డిప్యూటీ తాసిల్దార్ షేక్షావలి తెలిపినారు.

# గో బ్యాక్ ప్రధానమంత్రి మోడీ ఆంధ్ర పర్యటన వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన.



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు గుంతకల్లు పట్టణం పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద దేశ ప్రధానమంత్రి మోది ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఆంధ్ర పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గో బ్యాక్ మోడీ అంటు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా అభివృద్ధి కొరకు ప్రతి సంవత్సరం 5వేల కోట్ల నిధులు కేటాయించాలి.. అలాగే విభజన చట్టంలో భాగంగా కడప ఉక్కు పరిశ్రమను 20 వేల కోట్ల పెట్టుబడి అంచనాతో 20 లక్షల టన్నుల సామర్థ్యంతో, ప్రత్యక్షంగా 25 వేలు, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిపిస్తామని గత పది సంవత్సరాలుగా చెప్పిన బీజేపీ ఇప్పుడు కడప ఉక్కు మా పరిశీలనలేదని చేతులెత్తేసిందన్నారు. రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకుండా పది సంవత్సరాలుగా మోసం చేసిన బీజేపీ తాను ప్రస్తుతం ఆధారపడింది ఆంధ్ర ఎంపీల మద్దతు మీద అనే స్పృహలో కూడా లేదన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ఊతకర్రల సహాయంతో మూడోసారి కేంద్రంలో అధికారంలో వుండికూడా రాష్ట్రానికి బీజేపీ అన్యాయం చేయగలుగు తందంటే అందుకు అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలే కారణమన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తామం టూ తొమ్మిది సంవత్సరాలు గా రాష్ట్ర ప్రజలను నమ్మించి బీజేపీ ద్రోహం చేసిందన్నారు పదిసంవత్సరాల రాష్ట్ర హెూదాపై పూటకోమాట మార్చి ఆంధ్రప్రజలను నట్టేటముంచింది. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరిస్తూ, ప్రైవేట్రంగంలో మిట్టల్ కంపెనీకి అనుమతులు ఇచ్చింది. ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడు కునేందుకు సుమారు రెండు సంవత్సరాలుగా కార్మికులు, ప్రజలు పోరాడుతున్న విశాఖపట్నానికి ప్రధాని రావడం ఆంధ్రులను అగౌరపరచ డమే. రాష్ట్రంలోని ఓడరేవు లు, రోడ్లు, రైల్వేలైన్లు ఆదాని కంపెనీకి అప్పగిస్తుంది. సోలార్, గాలిమరల విద్యుత్ ఉత్పత్తి పేరుతో రాయలసీమలోని వేల ఎకరాల భూములను కార్పొరే ట్ కంపెనీలకు అప్పగిస్తుంది. ఇన్ని రకాలుగా ఆంధ్రప్రజలను దగా చేస్తున్న బీజేపీని నిలదీయా ల్సిన టిడిపి, జనసేన వారి సేవలో తరిస్తున్నాయి. ప్రతిపక్షం లో వుండి కూడా కేంద్రం చేస్తున్న అన్యాయంపై ఒక్క మాట మాట్లడలేని స్థితిలో వైసీపీ వుంది. కడప స్టీల్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని చెప్పి ఆంధ్రలో ప్రధాని పర్యటించ డం తెలుగువారి ఆత్మాభిమానాన్ని దెబ్బతీయడమే. అందుకే డిసెంబర్ 8న ప్రధాని ఆంధ్రప్రదేశ్ లో.. మోడీ అడిగు పెట్టకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకే నాగరాజు, కసాపురం రమేష్, జగ్గిలి రమేష్, రంగమ్మ, సురేంద్ర, పట్టణ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, రాము నాయక్, ఓబులేసు, షాష, జాకీర్, మరియు ప్రజా సంఘాల నాయకులు చొక్కా సునీల్, వెంకీ, హరి, రాము, ఖాదర్, ఈరన్న, రామయ్య, మంజు, రామంజి, మక్బూల్, హసేన్ తదితరులు పాల్గొన్నారు

# పేదవారిని రోడ్డున పడేయడం దారుణం





**- పండగ పూట గూడు లేకుండా చేశారు**
**- తక్షణమే పునరావాసాన్ని కల్పించాలి**
**- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం**



**ఆమదాలవలస ,జనవరి 7 :** పండగ పూట 23 కుటుంబాల ను ఇల్లు లేని నిరాశ్రయులను చేశారని ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి, వైసిపి శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారాం అన్నారు.ఆముదాలవలస మండలం చిన్న జొన్నవలస గ్రామంలో సర్వేనెంబర్ 108లో మోదుగుల చెరువు గట్టు ఆర్ అండ్ బి రహదారి ఆనుకుని ఉన్న 25 సెంట్లు ప్రభుత్వం స్థలంలో తాత్కాలిక ఇల్లు నిర్మించుకొని పేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. ఆ స్థలం ప్రభుత్వ స్థలం కావచ్చని కానీ సుమారు 40 సంవత్సరాలుగా అక్కడ జీవనం సాగిస్తున్నారని ఆయన అన్నారు. రాజకీయ కక్షలతో ఫిర్యాదు దారులు హైకోర్టును ఆశ్రయించారన్నారు. ఇల్లు తొలగించమని తీర్పు వచ్చినప్పటికీ ప్రభుత్వ అధికారులు వారికి ప్రత్యమ్నాయం చూపించకుండా తొలగించడం దారుణం అన్నారు. ఎంతో కాలంగా జీవిస్తున్న ఆ 23 కుటుంబాలను రోడ్డున పడేసారని ఆయన విమర్శించారు. పండగ పూట వారికి ఇల్లు లేక వారు పడుతున్న కష్టాలు చూసి చలించిపోయానన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే పునరావాసం కల్పించాలని ఆ కుటుంబాల మానవత్వంతో ఆదుకోవాలని తమ్మినేని సీతారాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు పార్టీ సీనియర్ నాయకులు కోట గోవిందరావు మాజీ పిఎస్ఈఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ కూటుకుప్పల సన్యాసిరావు మొండేటి కుర్మరావు దాన్నాన సత్యం మండల మాజీ సచివాలయాల కన్వీనర్ బొడ్డేపల్లి నిరంజన్ ఇప్పిలి శ్రీను స్థానిక సర్పంచ్ గొంటి కృష్ణ స్థానిక నాయకులు రెడ్డి నరసింహారావు దోగాన చిరంజీవి అంబల్ల గోవిందా పోగిరి లక్ష్మణరావు గొంటి అమ్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు

# జలశక్తి అభియాన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి





**పోడూరు /ఆచంట, జనవరి7,ప్రజాజ్యోతి న్యూస్.**సన్నా, చిన్నకారు రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా జల శక్తి అభియాన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర అగ్రికల్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ డైరెక్టర్ మరియు జల శక్తి అభియాన్ సెంట్రల్ మోడల్ అధికారి డాక్టర్ జితేంద్ర సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జలశక్తి అభియాన్ సెంట్రల్ టీం రెండవ రోజు పర్యటనలో భాగంగా జేఏఎస్ నోడల్ అధికారి డాక్టర్ జితేంద్ర సింగ్ తో పాటు సైంటిస్ట్ మౌనిక సింగ్, డ్వామా పి.డి డాక్టర్ సిహెచ్ అప్పారావు, ఇతర అధికారులు పెనుమంత్ర మండలం పోలమూరు గ్రామం, ఆచంట మండలం భీమలాపురం గ్రామాలలో మంగళవారం పర్యటించి జేఏఎస్ కింద చేపట్టిన వివిధ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో తొలుత పెనుమంత్ర మండలంలో పోలమూరు గ్రామపంచాయతీలో పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతుల భూముల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన మామిడి, మునగ తోటలను పరిశీలించారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడి కొన్ని విషయాలపై చర్చించారు . అనంతరం ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించి వాటర్ స్కీమును పరిశీలించారు. ఆచంట మండలంలో భీమలాపురం గ్రామపంచాయతీ పరిధిలో హార్టికల్చర్ లో భాగంగా 10 మంది చిన్న, సన్నకారు రైతులకు చెందిన 20 ఎకరాల్లో చేపట్టిన తైవాన్ జామ పంటకు సంబంధించి పనులను పరిశీలించారు. అనంతరం పంట సాగు చేస్తున్న 20 మంది రైతులతో ముఖాముఖి మాట్లాడి జేఏఎస్ పథకం ప్రయోజనాల ను అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించి వివిధ పనులను పరిశీలించి త్రాగునీటిని కూడా పరిశీలించి గ్రామ ప్రజలతో మాట్లాడారు.సెంట్రల్ టీం పర్యటనలో సైంటిస్ట్ మౌనిక సింగ్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, పెనుమంత్ర మండలం ఎంపీడీవో శర్మ, ఏపిఓ బాపూజి, ఆచంట మండల ఎంపీడీవో, టి.బాబ్జి, ఏపీవో సుదర్శన్, సి.ఓ పోసి, జిల్లా అంబుడ్స్ మెన్ ఆదినారాయణ,ఆర్డబ్ల్యూఎస్ డి.ఈ కె.దాననంథ్, ఏఈ సాయి ప్రకాష్, తణుకు క్లస్టర్ ఏపీ ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ లు, భీమలపురం సర్పంచ్ గుబ్బల మాధవరావు, ఉపాధి హామీ ఫిల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# జొన్నవలస లో నిరాశ్రయులై రోడ్డున పడిన 23 కుటుంబాలు

**- భాధిత కుటుంబాలకు వైసిపి ఆమదాలవలస నియోజకవర్గం సమన్వయ కర్త చింతాడ రవికుమార్**





**ఆమదాలవలస , జనవరి 7:** ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలోని జొన్నవలస గ్రామంలో కోర్టు ఉత్తర్వులు మేరకు రెవెన్యూ అధికారులు అక్రమ ఇంటి నిర్మాణలను తొలగించారు. దీంతో ఆ ప్రాంగణంలో నివాసం ఉన్న వారంతా నిరుపేద కుటుంబాలు కావడంతో నిరాశ్రయులై రోడ్డున పడిన పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలిసిన వైఎస్ఆర్సీపీ ఆమదాలవలస నియోజక వర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ బాధిత కు టుంబాలను పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు. తాత్కాలికంగా వారు ఉండటానికి టెంట్ లు వేయించి భోజనాలు ఏర్పాటు చేశారు. వారి పరిస్తితి గురించి అధికారులతో మాట్లాడి వారి కి వెంటనే ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి, జరిగిన దానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ.



**పోడూరు, జనవరి 7,ప్రజాజ్యోతి న్యూస్.**అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ అని ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్యకుమార్ అన్నారు.అంధుల కొరకు ఆరు చుక్కలతో ప్రత్యేక లిపిని రూపొందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ వర్ధంతిని మం.ప.ప్రా. పాఠశాల చింతలగరువు నందు ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సూర్య కుమార్ సేకరించిన బ్రెయిలీ స్మారక రెండు రూపాయల నాణెములను సోమవారం పాఠశాలలో ప్రదర్శించారు. స్మారక నాణెములను విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తిలకించి, లూయిస్ బ్రెయిలీ కి నివాళులర్పించారు.

## గుంతకల్లు లో ఇద్దరు విద్యార్థులు అదృశ్యం





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్లు లో మోదీనాబాద్ కి చెందిన ఇద్దరు విద్యార్థులు అదృశమయ్యారు రాహుల్ అనే విద్యార్థి 8వ తరగతి సర్వేపల్లి రాధాకృష్ణ బాయ్స్ హై స్కూల్ నందు చదువుతున్నాడు స్కూలుకు సరిగ్గా వెళ్లడం లేదని తల్లి మందలించారు దీంతో మంగళవారం స్నేహితుడు పరశురాముడు, రాహుల్ ఇద్దరు స్కూల్ కి వెళ్తామని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయారు తిరిగి రాకపోయేసరికి చుట్టుపక్కల గాలించి ఎక్కడ కనిపించిక పోవడంతో ఈరోజు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడం జరిగింది. వన్ టౌన్ పోలీస్ వారు అబ్బాయిల కోసం గాలిస్తున్నాము అబ్బాయిలు ఇద్దరు ఎక్కడైనా కనబడితే వన్ టౌన్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాం సెల్ నెంబర్: 9440796821.

## తగ్గుముఖం పట్టిన డయేరియా

**- ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు**
**- వాటర్ ట్యాంక్ లతో నీటి సరఫరా**
**- రెండు రోజులగా మెడికల్ క్యాంపు నిర్వాహణ**

**పొందూరు , జనవరి 7:**ఇటీవల పొందూరు మండల కేంద్రం కస్పావీధి, చాకలి వీధులలో కలకలం రేపిన డయేరియా తగ్గుముఖం పట్టింది. గత నాలుగు రోజులు క్రితం సుమారు 20 మందికి డయేరియా వ్యాప్తి చెందడంతో పంచాయతీ సిబ్బంది , వైద్య సిబ్బంది అప్రమత్తమయ్యారు.జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య , డివిజన్ల పంచాయతీ అధికారి వెంకట రమణ పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ ద్వారా ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. స్ప్రే ఫాగింగ్ ,బ్లీచింగ్ , వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటి సరఫరా వంటి పనులు చేపట్టారు. వీటితో పాటు తాడివలస పి.హెచ్.సి ఇద్దరు మెడికల్ ఆఫీసర్ లు తమ సిబ్బందితో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి సేవలను అందజేశారు.

## సైనిక పాఠశాలలో చదివి దేశం కోసం కృషి చేస్తా

**- విద్యార్థులు సైనిక పాఠశాలలో చదివి దేశం కోసం సేవ చేయాలి**
**- విద్యార్థి పప్పల సాయి సాత్విక్**



**పొందూరు , జనవరి 7:** సైనిక పాఠశాలలో చదివి దేశం కోసం కృషి చేస్తానని విద్యార్థి పప్పల సాయి సాత్విక్ తెలిపారు. పొందూరు మండలం తో లాపి గ్రామానికి చెందిన పప్పల పెద్దబాబు , కవిత కుమారుడు సాయి సాత్విక్ ఒకటవ తరగతి నుండి 5 వ తరగతి వరకు శ్రీకాకుళం ఓ ప్రైవేట్ స్కూల్ లో చదవడం జరిగింది. నేడు తమిళనాడు రాష్ట్రంలో అమరావతినగర్ సైనిక పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నట్లు విద్యార్థి పప్పల సాయి సాత్విక్ తెలిపారు. సైనిక పాఠశాలలో చదివి దేశం కోసం సేవ చేస్తూ నా తల్లిదండ్రుల ఆశయం నెరవేర్చుతాన్నారు.ఆంధ్రప్రదేశ్ లో చాలా మంది విద్యార్థులు సైనిక పాఠశాలలో అర్హత సాధించి దేశం కోసం సేవ చేయాలన్నారు.సైనిక స్కూల్ దరఖాస్తు చివరి తేదీ జనవరి 13వ తేదీ లోపు 2025-26 సంవత్సరానికి గాను 6వ తరగతి,9వ తరగతి ప్రవేశం కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు.

# స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా 'భేటీ సమ్మాన్' కార్యక్రమం ప్రారంభం





**గుంతకల్లు జనవరి 7 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** గుంతకల్లు పట్టణంలోని స్థానిక పిఅండి కాలనీలో గల శ్రీ చైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాల గుంతకల్లు-2 నందు శ్రీ చైతన్య యాజమాన్యం నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా 'భేటీ సమ్మాన్' (రెస్పెక్ట్ ద గర్ల్ కార్యక్రమాన్ని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్రదేవతః" ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో, పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారని ఆర్యోక్తి. కాబట్టి మనం బాలికలను గౌరవించాలని తెలియజేశారు. కోఆర్డినేటర్ నాగభూషణం మాట్లాడుతూ నేటి బాలికలు రేపటి స్త్రీలుగా సమాజంలో తల్లిగా, సోదరిగా, భార్యగా, ఎంతో గురుతర బాధ్యత నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ప్రిన్సిపాల్ పురుషోత్తం మాట్లాడుతూ నేడు బాలికలు అన్ని రంగాల్లో తమదైన శైలిలో ప్రతిభను చూపిస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్నారని, ఉపాధ్యాయులుగా, ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, లాయర్లుగా, కలెక్టర్లుగా, దేశ రక్షణలో భాగంగా సైన్యంలో కూడా పనిచేస్తూ, పురుషులతో సమానంగా పనిచేస్తూ తమ బాధ్యతను నిర్వహిస్తున్నారని తెలిపారు. బాలికల పట్ల గౌరవాన్ని పెంపొందింపచేసేలా పాఠశాల యాజమాన్యం ర్యాలీని చేపట్టారు. ఇందులో భాగంగా పాఠశాల నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగుతూ విద్యార్థుల నినాదాలతో సాగింది. ఈ ర్యాలీలో మహిళా పోలీసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ జాన్. సి ఇంచార్జ్ ఖాదర్, ప్రైమరీ ఇంచార్జ్ హేమావతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం







**ప్రజల వద్దకు రైతు ప్రభుత్వం...**
**మీ భూమి - మీ హక్కు ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలు...**

**గుంతకల్లు జనవరి 7 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** గుండాల తాండ గ్రామంలో రెవెన్యూ అధికారుల సమక్షంలో మీ భూమి - మీ హక్కు రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుంతకల్లు టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి,టిడిపి లీగల్ సెల్లో రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి,జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యుడు వాసగిరి మణికంఠ, గుంతకల్ టిడిపి పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ పాల్గొన్నారు.ముందుగా గుండాల తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. అనంతరం రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు గ్రామంలోని ప్రజలు అర్జీలను ఇచ్చి వారి సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భూమి సంబంధించిన సమస్యలపై రెవెన్యూ సదస్సు లు నిర్వహించడం జరుగుతుందని,మీ అభివృద్ధి కోసం మీ సంక్షేమ కోసం మీ రక్షణ కోసం కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండో సంతకంతో ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేయడం జరిగిందని, 2019 నుంచి 24 వరకు జరిగిన భూమి రికార్డులను వెంటనే పరిశీలించి భూ కబ్జాలను నిర్దాక్షణంగా అనిచివేయాలి. బల్ల కింద చెయ్యి పెట్టే అధికారులను నేనే దగ్గరుండి ఏసీబీ వాళ్లని పట్టిస్తా,నా నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం అధికారులుగా మిమ్మల్ని తీసుకున్న పెద్దాయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన గడువు 45 రోజుల్లోనే ప్రజల సమస్యలు తీర్చాలని, అధికారుల దగ్గరకు ప్రజలు కాకుండా ప్రజల దగ్గరికి అధికారులు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవాలని,ఇకపై భూ సమస్యలు అని ఎమ్మెల్యే గడప వరకు ప్రజలు ఎవరు రాకుండా చూసుకునే బాధ్యత అధికారులుదని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు,కార్యకర్తలు, గుండాల తాండ ప్రజలు పాల్గొన్నారు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి మెడికల్ ఆఫీసర్ ప్రతి ప్రభుత్వ వసతి గృహాన్ని విజిట్ చేయాలి

- కలెక్టర్



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రభుత్వ వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రతి నెల తప్పనిసరిగా పరిశీలించి విద్యార్థులకు వైద్యాధికారులు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ మందిరంలో వైద్యాధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు వెల్ఫేర్ హాస్టల్స్ రెసిడెన్షియల్ స్కూల్స్ తప్పనిసరిగా ప్రతి మెడికల్ ఆఫీసర్ ప్రతినెల విజిట్ చేయాలని అలాగే ఏఎన్ఎంలు ఆశాకార్యకర్తలు ప్రతి రెండు రోజులకు ఒకసారి హాస్టలను విజిట్ చేయాలని కలెక్టర్ తెలిపారు హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా మున్సిపాలిటీ సిబ్బంది చూసుకోవాలని 104 వాహనం వెళ్ళినప్పుడు తమ పరిధిలో ఉన్న హాస్టల్ తప్పనిసరిగా చూడాలని హాస్టల్ విద్యార్థిని విద్యార్థుల కు అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలని చెప్పారు మహిళా పోలీసులు హాస్టల్స్ ను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ అన్ని రకాల ప్రోగ్రాముల మీద రివ్యూ నిర్వహించారు అనంతరం హెచ్ఎం పివీ కేసుల మీద ప్రజలకు అవగాహన కల్పించాలని చిన్న పిల్లలు వృద్దుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు ప్రతి ఒక్కరు కోవిడ్ నిబంధనలను పాటించాలని తెలియజేయడం జరిగినది ఈ సమావేశం కు జిల్లాలోని వైద్యాధికారులు ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక వ్యవసాయ సంఘాల ఏర్పాటుకు కసరత్తు

- స్థానిక ఎమ్మెల్యే ను కలిసిన జనసేన నియోజకవర్గ ఇంచార్జి రామ్మోహన్



**ఆమదాలవలస , జనవరి 7:** జనసేన పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సంఘాల ఏర్పాటు కోసం మంగళవారం నాడు ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ శ్రేణులతో కలిసి జనసేన పార్టీ నియోజక వర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆమదాలవలస టిడిపి కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ను రామ్మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో గ్రామస్థాయి నుండి జనసేన పార్టీ శ్రేణులకు తగిన గౌరవం దక్కేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా నామినేటెడ్ పదవుల దృష్ట్యా జనసైనికులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అనంతరం ఈ నెల 8 వ తేదీ బుధవారం నాడు విశాఖపట్నం లో జరిగే ప్రధాని బహిరంగ సభకు నియోజకవర్గం నుండి తరలి వెళ్ళే కార్యకర్తల కోసం రవాణా సౌకర్యాల కోసం చర్చించారు. ఆమదాలవలస నియోజకవర్గం నుండి కూటమి నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రధాని కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్ మాదిగ



**గుంతకల్లు జనవరి 7 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్ మాదిగ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు తిమ్మాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు

**గుంతకల్లు జనవరి 7 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** నేడు బుధవారం తిమ్మానచర్ల గ్రామం నందు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో ఉదయం 9-30గం లకు రెవిన్యూసదస్సు కార్యక్రమం జరుగును గ్రామంలో జరుగు రెవెన్యూ సదస్సు కార్యక్రమమునకు తహసీల్దార్ మరియు వివిధ శాఖల అధికారులు హాజరవుతారు. కావున గ్రామ ప్రజలుమరియు రైతు సోదరులు అందరు సద్వినియోగం చేసుకోవలసి నదిగా గుంతకల్లు తాసిల్దార్ రమాదేవి కోరడమైనది.

## మెప్మా ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ





**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాతి ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు పట్టణ మహిళలు డ్వాక్రా మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు కార్యాలయ ఆవరణలో మున్సిపల్ సిబ్బంది పట్టణ మహిళలు సచివాలయ ఉద్యోగస్తులు వేసిన ముగ్గులను మునిసిపల్ కమిషనర్ జి రఘునాథ రెడ్డి పరిశీలించారు అనంతరం పోటీలలో పాల్గొన్న మహిళలను అభినందించి పోటీల నందు గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమం నందు మునిసిపల్ మేనేజర్ పి లక్ష్మయ్య మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి మెప్మా సీ ఎం ఎం నర్రా సుబ్రహ్మణ్యం సానిటేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ తదితరులు పాల్గొన్నారు

# ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచుతున్నారా..?

బిజీ లైఫ్‌లో అత్యాధునిక పరికరాలు ఎంతో మేలు చేస్తున్నాయి.. చాలా మంది వంట, ఇంటి పనుల కోసం పరికరాలను ఉపయోగిస్తున్నారు.. రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, వాక్యూమ్ క్లీనర్, ఒవెన్.. ఇలా ఎన్నో పరికరాలున్నాయి.. అయితే.. వంటగదిలో ఆహారం కుళ్ళిపోకుండా ఉండటానికి దాదాపు ప్రతి ఇంట్లో రిఫ్రిజిరేటర్ ఉపయోగిస్తారు. బిజీ లైఫ్‌లో అత్యాధునిక పరికరాలు ఎంతో మేలు చేస్తున్నాయి.. చాలా మంది వంట, ఇంటి పనుల కోసం పరికరాలను ఉపయోగిస్తున్నారు.. రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, వాక్యూమ్ క్లీనర్, ఒవెన్.. ఇలా ఎన్నో పరికరాలున్నాయి.. అయితే.. వంటగదిలో ఆహారం కుళ్ళిపోకుండా ఉండటానికి దాదాపు ప్రతి ఇంట్లో రిఫ్రిజిరేటర్ ఉపయోగిస్తారు. అయితే ఆహార వృధాను తగ్గించే ఈ గాడ్జెట్ మీ ఆరోగ్యాన్ని కూడా ప్రమాదంలో పడేస్తుందని మీకు తెలుసా? అవును.. మీరు చదివింది నిజమే.. ఫ్రిజ్‌లో కొన్ని పదార్థాలను నిల్వ ఉంచితే విషపూరితంగా మారి క్యాన్సర్ వంటి వ్యాధులకు కారణమవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.. ఈ 4 ఆహారపదార్థాలు ఫ్రిజ్‌లో ఉంచిన వెంటనే 'పాయిజన్'గా మారతాయని.. మీరు కూడా ఇలాంటి తప్పులు చేస్తే అలర్ట్ అవ్వాలని సూచిస్తున్నారు. ఈ పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచకండి.. వెల్లుల్లిః ఒలిచిన వెల్లుల్లిని రిఫ్రిజిరేటర్‌లో ఉంచకూడదు. దీని కారణంగా, వెల్లుల్లి త్వరగా బూజు పట్టడం ప్రారంభమవుతుంది. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ఇది కాకుండా, గడ్డకట్టే వెల్లుల్లి దాని రుచి, పోషకాలను నాశనం చేస్తుంది. వెల్లుల్లిని నిల్వ చేయడానికి ఉత్తమ మార్గం రిఫ్రిజిరేటర్ వెలుపల చల్లని.. పొడి ప్రదేశంలో ఉంచడం. ఉల్లిపాయః ఉల్లిపాయను ఎప్పుడూ రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయకూడదు, ఎందుకంటే తక్కువ ఉష్ణోగ్రత కారణంగా ఉల్లిపాయ పిండి చక్కెరగా మారుతుంది.. ఉల్లిలో చక్కెర పదార్థం పెరగడంతోపాటు బూజు పట్టడం, మాసిపోవడం ప్రారంభమవుతుంది. అందువల్ల, ఉల్లిపాయను ఎల్లప్పుడూ చల్లని, పొడి ప్రదేశంలో ఉంచాలి. అల్లంః చాలా మంది అల్లం తాజాగా ఉండేందుకు రిఫ్రిజిరేటర్ లో నిల్వ ఉంచుతారు. కానీ నిపుణుల అభిప్రాయం ప్రకారం, అలా చేయడం వల్ల అల్లంలో ఫంగస్ పెరిగే అవకాశం పెరుగుతుంది. ఇది మూత్రపిండాలు, కాలేయానికి హాని కలిగిస్తుంది. అందువల్ల, దానిని రిఫ్రిజిరేటర్‌లో ఉంచకూడదు. అన్నంః వండిన అన్నాన్ని 24 గంటలకు పైగా రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే అది విషపూరితమవుతుంది. అలాగే మీరు అన్నాన్ని మళ్లీ వేడి చేసినప్పుడు, అది పూర్తిగా వేడి అయిందా లేదా అని ఎల్లప్పుడూ తనిఖీ చేయండి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆహారాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి కొన్ని ప్రాథమిక నియమాలను పాటించడం చాలా ముఖ్యం. ఇందులో ప్రధానంగా లీక్ ప్రూఫ్, క్లీన్ కంటైనర్‌లు లేదా ర్యాప్‌లలో మిగిలిపోయిన వాటిని నిల్వ చేయడం, వంట చేసిన రెండు గంటలలోపు మిగిలిపోయిన వాటిని శీతలీకరించడం, నిల్వ చేయడానికి ముందు వేడి ఆహారాన్ని చల్లబరచడం వంటివి ఉంటాయి.



## రాత్రిపూట ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?



ఊపిరితిత్తుల నష్టం, ప్రారంభ లక్షణాలను గుర్తించి చికిత్స పొందడం చాలా ముఖ్యం.. ఊపిరితిత్తులు దెబ్బతినడం వల్ల, కొన్ని లక్షణాలు రాత్రి సమయంలో మరింత తీవ్రమవుతాయి. అటువంటి పరిస్థితిలో, మీరు ఈ లక్షణాలను అనుభవిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. ఊపిరితిత్తులు మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి.. ఇది ప్రాణానికి అవసరమైన రక్తానికి ఆక్సిజన్ సరఫరా చేయడానికి పని చేస్తుంది. అంతేకాకుండా శరీరంలోని కార్బన్ డయాక్సైడ్ (వ్యర్థ వాయువు) విడుదల చేస్తుంది.. మనల్ని బలంగా, ఆరోగ్యంగా ఉంచడంలో మన ఊపిరితిత్తుల పాత్ర ఎంతో ఉంటుంది.. మనం మేము శ్వాస సమస్యలను ఎదుర్కొన్నప్పుడు మాత్రమే మన ఊపిరితిత్తులు (లంగ్స్) మన కోసం ఎంత పనిచేస్తున్నాయో అర్థం చేసుంకుంటాం.. కానీ.. కొన్ని విషయాలను అస్సలు విస్మరించకూడదు.. ఎందుకంటే.. అది తీవ్రమైన సమస్యలకు దారి తీయొచ్చు.. అటువంటి పరిస్థితిలో, చాలా కాలం పాటు ఉపిరితిత్తుల సమస్యలను విస్మరించడం ప్రాణాంతకం కావచ్చు. అటువంటి పరిస్థితులలో ఊపిరితిత్తుల నష్టం, ప్రారంభ లక్షణాలను గుర్తించి చికిత్స పొందడం చాలా ముఖ్యం.. ఊపిరితిత్తులు దెబ్బతినడం వల్ల, కొన్ని లక్షణాలు రాత్రి సమయంలో మరింత తీవ్రమవుతాయి. అటువంటి పరిస్థితిలో, మీరు ఈ లక్షణాలను అనుభవిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.నిద్రపోతున్నప్పుడు దగ్గు: ఊపిరితిత్తుల వైఫల్యం సాధారణ లక్షణం నిద్రిస్తున్నప్పుడు దగ్గు.. మీరు నిద్రపోతున్నప్పుడు పదేపదే దగ్గు ప్రారంభిస్తే, అది ఊపిరితిత్తులలో మంట లేదా ఇన్ఫెక్షన్ సంకేతం కావచ్చు. పెరుగుతున్న, అడపాదడపా దగ్గు తీవ్రమైన సమస్యను సూచిస్తుంది. ఇది ఊపిరితిత్తుల వైఫల్యం ప్రారంభం కావచ్చు.తరచుగా శ్వాస ఆడకపోవడం: తేలికపాటి పని చేస్తున్నప్పుడు లేదా దగ్గు సమయంలో మీరు పదేపదే శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్నట్లయితే, అది ఊపిరితిత్తుల సమస్యకు సంకేతం కావచ్చు. శ్వాసలోపం అనేది ప్రజలు తరచుగా విస్మరించే లక్షణాలలో ఒకటి.. కానీ సమయానికి చికిత్స చేయకపోతే ఈ సమస్య మరింత పెరుగుతుంది.దగ్గు సమయంలో ఛాతీలో నొప్పి: దగ్గుతున్నప్పుడు ఛాతీలో నొప్పిగా అనిపిస్తే, ఊపిరితిత్తులలో ఏదైనా తీవ్రమైన సమస్య ఉండవచ్చని సంకేతం. ఈ నొప్పి ఊపిరితిత్తులలో వాపు, ఇన్ఫెక్షన్ లేదా ఏదైనా ఇతర వ్యాధి ఫలితంగా ఉంటుంది.
నోటిలో శ్లేష్మం: మీరు మీ నోటిలో అధిక శ్లేష్మం కలిగి ఉంటే, ఇది కూడా ఊపిరితిత్తుల వ్యాధికి సంకేతం కావచ్చు. ముఖ్యంగా పొగతాగే వారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది.

## ఆరోగ్యానికి మేలు చేసే అరటి పువ్వు..



అరటి పండు మాత్రమే కాదు.. అరటి పువ్వు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పువ్వులో శరీరానికి కావాల్సిన మూలకాలు ఫైబర్, ప్రొటీన్, విటమిన్ ఎ, విటమిన్ సి, ఇ, ఫాస్ఫరస్, పొటాషియం, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం యాంటీ ఆక్సిడెంట్లు మంచి మొత్తంలో ఉంటాయి. ఈ కారణంగా అరటి పువ్వు అనేక వ్యాధులతో పోరాడటానికి ఉపయోగపడుతుంది. అరటి పువ్వులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి ప్రోస్టేట్ గ్రంధి పరిమాణాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఇందులోని సిట్రిక్ యాసిడ్, అమినో యాసిడ్స్ ప్రోస్టేట్ గ్రంధిని సాధారణ పరిమాణానికి తీసుకువస్తాయి. అరటి పువ్వు నెఫ్రో ప్రొటెక్టివ్ యాక్టివిటీని కలిగి ఉంది. ఇది కిడ్నీ దెబ్బతినకుండా కాపాడుతుంది. అరటి పువ్వులు ఫైబర్ అధికంగా ఉండి, మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా చేస్తుంది. అరటి పువ్వు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే లక్షణాలను కలిగి ఉంది. ఇది నెమ్మదిగా శరీరంలోకి గ్లూకోజ్‌ని విడుదల చేస్తుంది. అదనంగా, యాంటీఆక్సి డెంట్లు, ఫైబర్ కూడా మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి. అధిక రక్తపోటు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి అరటి అద్భుత మేలు చేస్తుంది. అరటి పువ్వును ఆహారంలో భాగంగా చేసుకుంటే.. యాంటీ హైపర్‌టెన్సివ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది రక్తపోటును నియంత్రించగలదు. ఇందులో ఉండే పీచు, యాంటీ ఆక్సిడెంట్లు, అనేక పోషకాలు అనేక ఇతర వ్యాధులకు దివ్యౌషధంగా పనిచేస్తాయి. అరటి పువ్వులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్తం లోపాన్ని తీర్చడంలో సహాయపడుతుంది. ఈ కారణంగా రక్తహీనతతో బాధపడేవారు దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఇందులో ఉండే జింక్ ఎముకల నష్టాన్ని నివారిస్తుంది. ఇందులో క్వెర్సెటిన్, కాటెచిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఎముకల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. అరటి పువ్వుతో చర్మ సమస్యలకు కూడా చెక్ పెట్టొచ్చు అంటున్నారు నిపుణులు. ఇది యాంటీ హిస్టామైన్ లక్షణాలు కలిగి ఉండటం వల్ల అలెర్జీలు తగ్గించడంలో సహాయపడుతుంది. అరటి పువ్వులో తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

## సోయాబీన్స్ ఆరోగ్యప్రయోజనాలు



సోయాబీన్స్‌లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో సహా అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అవి మొత్తం ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే వివిధ రకాల పోషకాలను అందిస్తాయి. మీ ఆహారంలో సోయాబీన్‌లను చేర్చడం ద్వారా, మీరు తక్కువ పోషకాలు, కేలరీలు అధికంగా ఉండే ఆహారాన్ని భర్తీ చేయవచ్చు. ఇది మీ మొత్తం కేలరీలు తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గడంలో మీకు సహాయపడుతుంది. సోయాబీన్స్ అనేవి బఠానీ కుటుంబానికి చెందినవి. సోయా పాలు, టోఫు తయారీలో సోయాబీన్స్‌ను ఉపయోగిస్తారు. ఇందులో ప్రోటీన్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. సోయాబీన్స్ తినడంతో వివిధ సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు. తరచూ మనం తినే ఆహారంలో దీన్ని భాగంగా చేర్చుకోవటం వల్ల పుష్కలమైన ప్రయోజనాలను పొందుతారని చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. సోయాబీన్స్‌ను తీసుకోవడంతో రక్తంలో చెడు కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరాయిల్ స్థాయిలు చాలా వరకు తగ్గుతాయి. దీంతో రక్తప్రసరణలో ఇబ్బందులు ఏర్పడవు. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. సోయాబీన్స్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. సోయాను తీసుకోవడంతో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మ ఎలాస్టిసిటీని పెంచుతుంది. దీంతో ముడతలు రావు. చర్మం మెరుస్తుంది. సోయాబీన్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడంతో మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా వరకు తగ్గుతుంది. సోయాబీన్స్ యాంటీ క్యాన్సర్ ఏజెంట్ మాదిరి పని చేస్తాయి. ఈస్ట్రోజన్ స్థాయిలను ఇది రెగ్యులేట్ చేస్తాయి. సోయాబీన్స్‌ను రెగ్యులర్‌గా తీసుకోవడంతో టైప్ 2 డయాబెటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. సోయాబీన్స్ తీసుకోవడంతో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇందులో ఉన్న ఫైటోకెమికల్స్, యాంటీఆక్సిడెంట్లు ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి ఉపశమనం అందిస్తాయి. సోయాబీన్ పానీయాల్లో ఐసోఫ్లేవోన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో సహాయపడతాయి. సోయాబీన్ తీసుకోవడంతో జుట్టు కుదుళ్ల నుంచి బలంగా మారుతుంది. సోయాబీన్‌ను తీసుకోవడంతో సులభంగా బరువు తగ్గవచ్చు. సోయాబీన్స్ రక్తంలో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుంది.

## మీ గుండె ఆరోగ్యంగానే ఉందా..?



మన శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవం గుండె.. ఇది శరీరంలోని ప్రతి భాగానికి రక్తాన్ని సరఫరా చేయడానికి పనిచేస్తుంది. గుండె ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. ఈరోజుల్లో గుండెపోటు, హైబీపీ, గుండె జబ్బులు వంటి గుండె సంబంధిత వ్యాధుల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. మన శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవం గుండె.. ఇది శరీరంలోని ప్రతి భాగానికి రక్తాన్ని సరఫరా చేయడానికి పనిచేస్తుంది. గుండె ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. ఈరోజుల్లో గుండెపోటు, హైబీపీ, గుండె జబ్బులు వంటి గుండె సంబంధిత వ్యాధుల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. అటువంటి పరిస్థితిలో, మన గుండె ఆరోగ్యంగా ఉందో లేదో తెలుసుకోవడం చాలా ముఖ్యం.. చాలా సార్లు మనం కొన్ని లక్షణాలు కనిపించినా.. గుండె ఆరోగ్యాన్ని విస్మరిస్తాము. కొన్ని లక్షణాలను గుర్తించడం ద్వారా.. సకాలంలో చికత్స పొంది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు.. అటువంటి పరిస్థితిలో గుండె జబ్బులు రాకముందే.. ఎప్పటికప్పుడు హృదయం ఆరోగ్యాన్ని తనిఖీ చేసుకోవడం మంచిది. గుండె చప్పుడు: సాధారణ హృదయ స్పందన ఆరోగ్యకరమైన గుండెకు సంకేతం. ఆరోగ్యకరమైన గుండె సాధారణంగా నిమిషానికి 60 – 100 బీట్స్ (నిమిషానికి బీట్స్) మధ్య కొట్టుకుంటుంది. మీ హృదయ స్పందన అసాధారణంగా లేదా చాలా వేగంగా లేదా చాలా నెమ్మదిగా ఉంటే, అది గుండె సంబంధిత సమస్యలకు సంకేతం కావచ్చు. సాధారణ రక్తపోటు: రక్తపోటు సాధారణ స్థాయి ఆరోగ్యకరమైన గుండెకు సంకేతం. ఆరోగ్యవంతమైన వ్యక్తి దీా 120/80 ఎఎంన్తగా పరిగణిస్తారు. అటువంటి పరిస్థితిలో, దీా నిరంతరం ఎక్కువగా ఉంటే.. (హైపర్‌టెన్షన్) లేదా తక్కువ (హైపోటెన్షన్) ఉంటే, అది గుండె ఆరోగ్యానికి ప్రమాద ఘంటికగా ఉంటుంది. హై బీపీ గుండెపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది.. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. శారీరక శ్రమ చేసే క్రమంలో: మీరు చురుకుగా నడవడం లేదా మెట్లు ఎక్కడం వంటి తేలికపాటి శారీరక శ్రమ చేసినప్పుడు, మీరు అలసిపోకూడదు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడకూడదు. మీరు సాధారణ కార్యకలాపాలలో కూడా అలసిపోయినట్లు, ఊపిరి పీల్చుకోవడం లేదా తల తిరగడం వంటి అనుభూతిని కలిగి ఉంటే, అది గుండె బలహీనతకు సంకేతం కావచ్చు. ఆరోగ్యకరమైన బరువు – ఆకారం: ఆరోగ్యకరమైన బరువు, శరీర ఆకృతి కూడా ఆరోగ్యకరమైన హృదయానికి సంకేతాలు. అధిక బరువు గుండెపై ఒత్తిడి తెస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. అటువంటి పరిస్థితిలో, మీ నడుము పరిమాణం ఎక్కువగా ఉంటే లేదా మీరు ఊబకాయంతో బాధపడుతున్నట్లయితే, అది గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

# ఫ్రీ వద్దు... రేట్లు పెంచొద్దు

**హైదరాబాద్ :** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఇప్పుడు ఎన్నికల్లో పార్టీలను అధికారంలోకి తెస్తుంది. మొదట ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ ప్రవేశపెట్టి అధికారంలోకి వచ్చింది. తర్వాత తమిళనాడులో డీఎంకే, ఆ తర్వాత కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్, ఈ ఏడాది ఏపీలో టీడీపీ కూటమి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాయి.ఎన్నికల్లో గెలవడానికి, అధికారంలోకి రావడానికి పార్టీలు, నాయకులు అనేక హామీలు ఇస్తుంటారు. ఇందులో ఇప్పుడు ప్రధాన హామీగా మారింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. ఐదేళ్ల క్రితం ఢిల్లీలోని కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీపార్టీ ఈ హామీని తెరపైకి తెచ్చింది. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత.. మూడేళ్ల క్రితం తమిళనాడు ఎన్నికల్లోనూ ఇదే హామీతో డీఎంకే కూడా అధికారంలోకి వచ్చింది. దీంతో జాతీయ పార్టీ కాంగ్రెస్ కూడా ఈ హామీని అందుకుంది కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో మేనిఫెస్టోలో చేర్చింది. ఇక ఈ ఏడాది ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ నేతృత్వంలోని కూటమి కూడా ఇదే హామీతో అధికారంలోకి వచ్చింది. తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, తమిళనాడులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతోంది. అయితే ఇప్పుడు కర్ణాటక మహిళలు ఈ ఫ్రీ బస్సు మాకొద్దని కోరుతున్నారు. ఫ్రీ బస్సు కారణంగా కర్ణాటక రోడ్డు రవాణా సంస్థ నష్టాల్లో కూరుకుపోతోంది. దీంతో ఆర్టీసీ చార్జీలు 15 శాతం పెంచాలని సంస్థ ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదన సార్వత్రిక ఎన్నికలకు ముందు చేసినా.. ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. నాలుగు రోజుల క్రితమే 15 శాతం చార్జీలు పెంచేందుకు అనుమతి ఇచ్చింది. దీంతో బస్సు చార్జీలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు కన్నడ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మహిళల ఉచిత బస్సు ప్రభావంతోనే చార్జీలు పెరిగాయన్న అభిప్రాయం అందరిలో వ్యక్తమవుతోంది.ఫ్రీ బస్ పథకం కర్ణాటక ప్రభుత్వానికి భారంగా మారింది. దీంతో ఆర్టీసీ చార్జీలు





పెంచాలని నిర్ణయించింది. నెలకు రూ.400 కోట్లు ఖర్చవుతుండడంతో ఆ భారం ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. ఏడాదిన్నరపాటు భరించిన ప్రభుత్వం ఇప్పుడు చార్జీలు పెంచాలని నిర్ణయించింది. ఆ భారం పురుషులపై వేయడానికి సిద్ధమైంది. నాలుగు రోజుల క్రితం ప్రయాణ చార్జీలు 15 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రోజుకు రూ.8 కోట్ల ఆదాయం వస్తుందని ఆర్టీసీ అంచనా వేసింది. ఈమేరకు అమలు ప్రారంభించింది.చార్జీలు పెంచిన నేపథ్యంలో కర్ణాటక మహిళలు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు. పురుషులు తమ కుటుంబ సభ్యులే అని పెంచిన చార్జీలతో తమ కుటుంబాలపై భారం పడుతుందని మహిళలు పేర్కొంటున్నారు. చార్జీలు పెంచవద్దని, అవసరమైతే తమ ఉచిత బస్సు ప్రయాణం కూడా రద్దు చేసుకోవాలని కోరుతున్నారు. ఇక ఫ్రీ బస్సు కారణంగా బస్సులు కూడా ఓవర్‌లోడ్ కారణంగా తరచూ మరమ్మతులకు వస్తున్నాయి. ఇది కూడా ప్రభుత్వానికి భారంగా మారింది. ఈ నేపథ్యంలోనే చార్జీలు పెంచింది. అయితే చార్జీలు తగ్గించాలంటే.. మహిళల ఫ్రీబస్సు రద్దు చేయాలన్న డిమాండ్ కన్నడ ప్రజల నుంచి వస్తోంది.కర్ణాటకలో ఆర్టీసీ చార్జీల పెంపుపై ఆందోళన వ్యక్తమవుతోంది. నిరసనలకు ప్రజలు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో సిద్ధరామయ్య సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది. ఉచిత బస్సు రద్దు చేస్తుందా.. లేక ఏవైనా సరవణలు చేస్తుందా.. చార్జీలు మినిమంగా వసూలు చేస్తుందా అన్న చర్చ జరుగుతోంది.

# అడ్డంగా బుక్కైన కేటీఆర్

**హైదరాబాద్ :** పార్ములా ఈ కారు రేసులో కీలక విషయాలు బయటపెట్టింది తెలంగాణ ప్రభుత్వం. రేసు నిర్వహించిన గ్రీన్ కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు కోట్లాది రూపాయల లబ్ది చేకూరినట్టు వెల్లడించింది. ఎన్నికల బాండ్ల ద్వారా ఆ పార్టీకి రూ. 41 కోట్లు లబ్ది చేకూరినట్టు తేల్చింది. దీంతో ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారం మరో మలుపు తిరిగింది.ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో ఏసీబీ విచారణకు డుమ్మా కొట్టారు మాజీ మంత్రి కేటీఆర్. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం సంచలన విషయాలు బయటపెట్టింది. ఫార్ములా- ఈ రేస్ నిర్వహించిన గ్రీన్ కో కంపెనీ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి కోట్లాది రూపాయల లబ్ధి చేకూరిందని తేల్చేసింది.బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల రూపంలో రూ. 41 కోట్లు చెల్లించింది గ్రీన్ కో సంస్థ. బీఆర్ఎస్ పార్టీకి గ్రీన్ కో, దాని అనుబంధ సంస్థలు ఏకంగా



41 సార్లు ఎన్నికల బాండ్ల రూపంలో ముడుపులు చెల్లించింది. ఆ జాబితాను బయటపెట్టింది ప్రభుత్వం.రేస్‌కు సంబంధించిన చర్చలు మొదలైనప్పటి నుంచి బాండ్లను కొనుగోలు చేసింది గ్రీన్ కో సంస్థ. 2022 8 ఏప్రిల్ నుంచి అక్టోబర్ 10 మధ్య ఆయా బాండ్లను కొనుగోలు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రతిసారి కోటి విలువ చేసే బాండ్లు కొనుగోలు చేసింది గ్రీన్ కో కంపెనీ.ఈ వ్యవహారానికి కౌంటర్ చేయలేక బీఆర్ఎస్ తర్జనభర్జన పడుతోంది. చివరకు మీడియా చిట్ చాట్‌లో కొన్ని విషయాలు బయటపెట్టారు కేటీఆర్. గ్రీన్ కో ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చింది 2022 ఏడాది మాత్రమేనని చెప్పిన ఆయన, ఫార్ములా- ఈ రేసు జరిగింది 2023లో జరిగిందన్నారు. గ్రీన్ కో సంస్థ ఎలక్టోరల్ బాండ్లు కాంగ్రెస్, బీజేపీకి కూడా ఇచ్చిందని చెప్పే ప్రయత్నం చేశారు.పార్లమెంట్ ఆమోదించిన ఎలక్టోరల్ బాండ్లు ఇవ్వడం అవినీతి ఎలా అంటారన్నది కేటీఆర్ మాట. తెలంగాణ ప్రభుత్వం బయటపెట్టిన వివరాలతో బీఆర్ఎస్ మరింత ఇరుకున పడిపోయినట్టు కనిపిస్తోంది. ఈ కేసు నుంచి కేటీఆర్ బయటపడడం కష్టమనే వాదన మరింత బలంగా మారిందని అధికార పార్టీ నేతల మాట.

# రిజర్వేషన్లు మారితే ఏంటీ...

మరో 9 రోజుల్లో మున్సిపాలిటీ పాలక వర్గం పదవి కాలం ముగియనుండడంతో వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార, ప్రతి పక్ష పార్టీలు దృష్టి పెట్టాయి. గత ఏడాది క్రితం సర్పంచ్‌ల పదవి కాలం ముగియడం తో గ్రామాల్లో ప్రత్యేక పాలనను ప్రభుత్వం కొనసాగిస్తుంది. దీంతో పాటు మండలం వ్యవస్థ ఎంపిటిసి, జెడ్పిటిసి పదవి కాలం ముగిసినప్పటికీ ఎన్నికలను నిర్వహించ డంలో ప్రభుత్వం వెనుక అడుగు వేస్తుంది.దీంతో పాటు మరో 9 రోజుల్లో మున్సిపా లిటీ పాలకవర్గం పదవి కాలం ముగియ నున్న నేపథ్యంలో మున్సిపాలిటీలో సైతం ప్రత్యేక పాలన దిశగా ప్రభుత్వం అడుగులు వేయనుంది. ఈ నేపథ్యంలో ఒక పక్కన సం క్రాతి పండుగకు ఇందిరమ్మ రైతు భరోసా పేరుతో రైతులకు పెట్టుబడి సహాయం, నిరు పేదలకు నూతన రేషన్ కార్డు ల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను సైతం వేగవంతం చేస్తూ వాటిని ప్రజలోకి తీసు కుని వెళ్లి అనుకూలత పెంచుకోవాలన్న ల క్ష్యంతో గ్రామీణ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసేందుకు ప్రణాళిక రచిస్తోంది.కానీ కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గు మనే స్థాయిలో వర్గ పోరు నడుస్తుంది. వనపర్తిలో స్థానిక ఎమ్మెల్యే మే ఘారెడ్డి రాకను శాసనసభ ఎన్నికల ముందు నుండి వ్యతిరేకించిన ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి వర్గం, గద్వాలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పార్టీ మార్పు వ్యవహారాని వ్యతిరేకి స్తున్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత వర్గం ల మధ్య తీవ్ర స్థాయిలో వర్గ పోరు నడు స్తుంది.దీంతో పాటు అలంపూర్ నియోజ కవర్గంలో ఎంఎల్‌సి చల్లా వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్యే విజేయుడు రాకను ఏఐసిసి కార్య దర్శి సంపత్ కుమార్ సైతం వారి రాకను వ్యతిరేకించగా ప్రస్తుతం వారు బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్న పరిస్థితి. కానీ రెండు వర్గాలలో మాత్రం పార్టీలో పరో క్షంగా కలిసి నట్లుగానే చర్చ నడుతోంది. ఈ నేపథ్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్గ పోరును నిలువరించేందుకు పార్టీ తీసుకునే నిర్ణయాల పైనే ఆసక్తి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో చిన్న జిల్లాల ఏర్పాటు చేయడంతో మేజర్ గ్రామ పంచా యతీలను విలీన గ్రామాలను మున్సిపాలి టీలుగా మార్చగా ఒక పర్యాయం మున్సిపా లిటీ ఎన్నికలు సైతం జరిగాయి. రాష్ట్రంలో కులగణన కార్యక్రమం సైతం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం జరిగింది. దీంతో మున్సిపాలిటీ పరిధిలో ఆయా వార్డులో కు ల గణన ప్రకారంగా రిజర్వేషన్లు సైతం మారె అవకాశాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది రిజర్వేషన్లు మారితే ప్రస్తుత ఉన్న వార్డులు కాకుండా ఇతర వార్డుల నుండి ఫోటి చేయాలా ఒక వేళ ఫోటి చేసిన గెలుపు దక్కుతుందా లేక మహిళల రిజర్వేషన్ అయితే తమ కుటుం బంలోని మహిళలను ఫోటీలో నిలబెట్టాలా అనే సమాధానాలు లేని పలు ప్రశ్నలుగా నాయకుల ఊహలో మెదులుతున్నాయి. జిల్లాలో తమ పార్టీలు బలంగా ఉండా లంటే మున్సిపాలిటీలు కీలక పాత్రను పోషి స్థాయి. స్థానిక సంస్థలో తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు, పాలన పట్ల ప్రజలు అందరు హస్తం వైపు ఉన్నారని కాంగ్రెస్ నాయకులు ధీమాను వ్యక్తం చేస్తు న్నప్పటికి సంవత్సర కాలం నుండి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని ప్రజలంతా తిరిగి బిఆర్ఎస్ వైపు చూస్తు న్నారని స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ ఎన్నికల్లో



తమ పార్టీ జెండా ఎగురవేస్తామని కాంగ్రెస్, బిఆర్ఎస్ అగ్ర నాయకులు ధీమాలను వ్యక్తం చేస్తున్నారు. అందుకు సంబందించి మున్సిపాలిటీ పాలక వర్గం ముంగిపు కాకముందే గ్రౌండ్ స్థాయి లో తమ తమ ఎత్తుగడలో బిజీగా ఉన్నారు గడిచిన 10 ఏండ్ల తరువాత తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చింది. దీంతో ప్రతిపక్ష పార్టీలు అయిన బి ఆర్ ఎస్, బిజెపి పార్టీల నుండి కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో పాటు వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో అప్పటికే ఉన్న బి ఆర్ఎస్ పార్టీలకు చెందిన చైర్మన్, వైస్ చైర్మ న్‌ల అవిశ్వాస తీర్మానం పెట్టి ఆ స్థానంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ పై జెండాను ఎగురవేసింది.గతంలో జరిగిన మున్సిపా లిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ చేతిలో ఓడిపోయి నాయకులుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండగా ప్రభుత్వం మారిన వెంటనే చాలా మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రె స్ లోకి చేరారు ఇప్పటి వరకు బాగానే ఉన్న అసలు సమస్య ప్రారంభం అయింది.గతంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, ఎదుగు తున్న నాయ కులు, బిఆర్ఎస్ నుండి వచ్చిన కౌన్సిలర్లు నాయకులు పెరగడంతో తమకే టికెట్ వస్తుందని ఇప్పటికే ఆయా వార్డులో చెప్పు కుంటూ చావులు, అనారోగ్యాలు పాలు అయిన వారిని పరామర్శలు సైతం చేస్తు ఉన్నంతలో ఆర్థిక సహాయాలు చేస్తూ మరొ క వైపు యువత తమ వైపు ఉండేలా ఇప్పటి నుండే వారిని మచ్చిక చేసుకుంటున్నారు . దీంతో ప్రతిపక్ష పార్టీల కంటే కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య మరింత పెరుగుతోంది.

## వరంగల్ రోడ్లపై ఎలక్ట్రిక్ బస్సులు



**వరంగల్ :** వరంగల్ రోడ్లపై ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెట్టనున్నాయి. కాలుష్యంతో పాటు ఖర్చును తగ్గించేందుకు టీజీఎస్ ఆర్టీసీ ఈ ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొస్తుంది. వరంగల్ రీజియన్‌కు మొత్తంగా 112 బస్సులను కేటాయించారు. అందులో ముందస్తుగా 75 వెహికిల్స్ వరంగల్‌కు చేరుకున్నాయి. వాటిని ప్రారంభించనున్నారు.వాస్తవానికి ఆదివారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. కానీ మంత్రుల బిజీ షెడ్యూల్ కారణంగా ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవాన్ని వాయిదా వేశారు. సోమవారం నిర్వహించే ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు హాజరవుతారా లేదా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉందిఆర్టీసీ వరంగల్ రీజియన్ కు కేటాయించిన ఎలక్ట్రిక్ బస్సులను మొదటగా వరంగల్-2 డిపోకు కేటాయించారు. ఇక్కడ ఎలక్ట్రిక్ చార్జింగ్ పాయింట్లు, సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయ్యింది. ఇదిలాఉంటే టీజీఎస్ఆర్టీసీ వరంగల్ రీజియన్ కు 112 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించగా.. వాటిలో 19 సూపర్ లగ్జరీ, 18 డీలక్స్, 75 ఎక్స్ ప్రెస్ సర్వీసులు ఉన్నాయి.వరంగల్ రీజియన్ కు కేటాయించిన వాటిలో ఇప్పటివరకు 75 బస్సులు హనుమకొండలోని వరంగల్ 2 డిపోకు చేరుకున్నాయి. వీటిలో 19 సూపర్ లగ్జరీ, 16 డీలక్స్, 40 ఎక్స్ ప్రెస్ బస్సులు ఉన్నాయి. జేబీఎం సంస్థ నిర్వహణలో ఎలక్ట్రిక్ బస్సులు నడవనుండగా.. ఆ సంస్థ డ్రైవర్ల రిక్రూట్మెంట్ బాధ్యతను శ్రీ బాలజీ కన్సల్టెన్సీకి అప్పగించింది. దీంతో డ్రైవర్ల ఎంపిక ప్రక్రియను కొనసాగుతోంది. మొత్తం 112 బస్సులకు 260 మంది డ్రైవర్లు అవసరం కాగా.. ఇప్పటి వరకు 136 మందిని ఎంపిక చేశారు. మిగతా వారిని కూడా తొందర్లోనే నియమించి, ఎలక్ట్రిక్ బస్సులు నడిపించేందుకు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.వరంగల్ రీజియన్ కు కేటాయించిన 112 బస్సులకు మొత్తం 21 ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. వాటి పనులు వేగంగా కూడా నడుస్తున్నాయి. ఇప్పటికే ఆరు ఛార్జింగ్ పాయింట్లు అందుబాటులోకి రాగా.. వాటికి అవసరమై విద్యుత్ సరఫరా చేసేందుకు సబ్ స్టేషన్ నిర్మాణం కూడా పూర్తయ్యింది. ఇప్పుడున్న 6 పాయింట్ల ద్వారా 30 నుంచి 35 బస్సులు ఛార్జింగ్ చేసుకునే అవకాశం ఉంది. ఒక్క బస్సు ఛార్జింగ్ పూర్తి చేసుకోవడానికి గంటన్నర నుంచి రెండు గంటల సమయం పడుతుందని సిబ్బంది చెబుతున్నారు. ఒక పిన్ తో ఛార్జింగ్ చేస్తే 2 గంటలు, రెండు పిన్ లతో ఛార్జింగ్ చేస్తే గంట సమయం పట్టే అవకాశం ఉందని చెబుతున్నారు. మిగతా 15 ఛార్జింగ్ పాయింట్ల నిర్మాణం కూడా కొనసాగుతోందని ఆఫీసర్లు చెబుతున్నారు.వరంగల్ రీజియన్ కు ముందుగా 86 అలాట్ చేయగా.. ఇటీవల మరో 26 బస్సులు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో వరంగల్ రీజియన్ కు కేటాయించిన సంఖ్య 112కు చేరింది. వాస్తవానికి వరంగల్ రీజియన్ లో ఇటీవల కాలం చెల్లిన బస్సులను తొలగించడం, మహాలక్ష్మి పథకం ఎఫెక్ట్, రూరల్ గ్రామాలకు బస్సు సర్వీసుల పునరుద్ధరణ వల్ల బస్సుల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 112 ఈవీ బస్సులను కేటాయించడంతో కొంతమేర కొరత తీరే అవకాశం కనిపిస్తోంది.ముందుగా 75 బస్సులను ప్రారంభించేందుకు హనుమకొండలోని కుడా గ్రౌండ్ (హయగ్రీవాచారి గ్రౌండ్)ను సిద్ధం చేశారు. ఈ మేరకు ఆదివారం వీటిని ప్రారంభించాల్సి ఉండగా.. మంత్రుల షెడ్యూల్ ఖాళీ లేని కారణంగా ఈ కార్యక్రమాన్ని సోమవారానికి వాయిదా వేశారు. మొదట డిసెంబర్ 18న మంత్రి పొన్నం చేతుల మీదుగా వీటిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేయగా.. ఆ కార్యక్రమం వివిధ కారణాల వల్ల రద్దయ్యింది.ఆ తరువాత డిసెంబర్ 26 న ప్రారంభించాలని చూసినా కలిసి రాలేదు. ఇప్పుడు జనవరి 5న కూడా ఓపెనింగ్ కు అనుకూలంగా పరిస్థితులు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సోమవారానికి వాయిదా వేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం పూర్తయిన తరువాత ఉమ్మడి వరంగల్ జిల్లా రోడ్లపై ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు తీయనున్నాయి.

## కేటీఆర్ పై కేసు పెడితే రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

### మంత్రి పొంగులేటి



**వరంగల్:** ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం, 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ. పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని అప్డేట్ చేస్తున్నాం. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నాం. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం. రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టిస్తాం. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తాం. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర ప్రక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం.

రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ.12వేలు ఇస్తాం. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు 2 లక్షల రుణమాఫీ చేశాం. సన్న వడ్లు పండించిన రైతన్నలకు 500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో మర్చిపోయిన రేషన్ కార్డులను మేము ఇవ్వబోతున్నాం. ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో ఏం కోరుకున్నారో అవన్నీ నెరవేరుతాయి. పేదోడి సొమ్ము విదేశాలకు పంపించిన అక్రమార్కుడి పై చట్టప్రకారం కేసులు పెడితే ప్రతిపక్షాలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నాయి. ప్రతిపక్షాల చిల్లర మాటలకు మా అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని అన్నారు.

## బిజినెస్

# రూ.11 లక్షల కోట్ల సంపద ఆవిరి

దలాల్ స్ట్రీట్‌లో హెచ్ఎంపీవీవి వైరస్ కల్లోలం రేపింది. ఈ వైరస్ భారత్‌లోనూ బయటపడిందన్న తొలిరోజు వార్తలతో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఒక్క పూటలోనే రూ.11 లక్షల కోట్ల సంపద హరించుకుపోయింది. ఈ కొత్త వైరస్ భయాలతో సోమవారం బీఎస్ఈ సెన్సెక్స్ 1258 పాయింట్లు లేదా 1.59 శాతం పతనమై 77,964.99 కనిష్టానికి పడిపోయింది. ఇంట్రాడేలో 79,532-77,781 మధ్య కదలాడింది. ఉదయం యథాతథంగా ప్రారంభమైన సూచీలు.. కాసేపు స్వల్ప లాభ నష్టాల మధ్య కదలాడగా.. ఆ తర్వాత బెంగళూరులో ఇద్దరు చిన్నారుల్లో హెచ్ఎంపీవీ వైరస్ బయటపడిందనే వార్తలు గుప్పుమన్నాయి. ఇక ఆ తర్వాత మార్కెట్ల పతనం తుది వరకు కొనసాగింది. మరోవైపు ఆసియా మార్కెట్లలో బలహీన సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీలను మరింత ఒత్తిడికి గురి చేశాయి. సెన్సెక్స్ బాటలోనే ఎన్ఎస్ఈ నిఫ్టీ50 సూచీ కూడా 388.70 పాయింట్లు లేదా 1.62 శాతం కోల్పోయి 23,616కు పడిపోయింది. నిఫ్టీ 50లో 43 స్టాక్స్ నేల చూపులు చూశాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో కంపెనీల మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ.11 లక్షల కోట్ల మేర పతనమై రూ.438.79 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. సెన్సెక్స్-30లో టైటన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, సన్ ఫార్మా షేర్లు మాత్రమే 0.60 శాతం వరకు పెరగ్గా.. మిగితా 27 స్టాక్స్ నష్టాలను చవి చూశాయి. టాటా స్టీల్, ఎన్‌టీపీసీ, కొటాక్ బ్యాంక్, పవర్ గ్రిడ్, జొమాటో,



ఆదానీ పోర్ట్స్, ఇండుస్ఇండ్ బ్యాంక్, ఆసియన్ పెయింట్స్, ఐటీసీ షేర్లు అత్యధికంగా 4.41 శాతం వరకు నష్టపోయిన వాటిలో ఉన్నాయి. 176 స్టాక్స్ ఏడాది కనిష్ట స్థాయికి పడిపోయాయి. మరోవైపు వైద్య, ఫార్మా కంపెనీల సూచీలు 2 శాతం వరకు లాభపడ్డాయి. నిఫ్టీలో స్మాల్‌క్యాప్, మిడ్ క్యాప్ సూచీలు వరుసగా 2.70 శాతం, 3.20 శాతం చొప్పున నష్టపోయాయి. నిఫ్టీలో అన్ని రంగాలు పతనమయ్యాయి. పీఎస్‌యూ బ్యాంకింగ్ 4 శాతం విలువ కోల్పోయింది. కన్స్యూమర్ డ్యూరెబుల్స్, కాపిటల్ గూడ్స్, బ్యాంకింగ్, ఆటో రంగాల సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ భారత్‌లోనూ బయటపడటంతో ఇన్వెస్టర్లు ఆందోళనకు గురైయ్యారని బ్రోకర్లు పేర్కొన్నారు. ఇదే క్రమం లో ఆసియా మార్కెట్ల ప్రతికూలతను ఎదుర్కొన్నాయన్నారు.

## విదేశాలకు తరలిపోతున్న ఎఫ్‌డిఐలు




2012-13లో అత్యంత స్వల్పంగా 13.8 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు మాత్రమే రాగా ఆ తర్వాత 2023-24లోనే అతి తక్కువగా నికర ఎఫ్‌డీఐలు నమోదయ్యాయి. 2011-12, 2024-25 (ఏప్రిల్-అక్టోబర్) మధ్యకాలంలో స్థూల ఎఫ్‌డీఐలు స్థిరంగా ఉండగా దేశం నుండి తరలిపోయిన పెట్టుబడులు బాగా పెరిగాయి. నికర ఎఫ్‌డీఐలు తగ్గడానికి ప్రధాన కారణం దేశం నుండి విదేశాలకు నిధులు తరలిపోవడమే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-అక్టోబర్ మధ్యకాలంలో దేశం నుండి బయటికి వెళ్లిన సొమ్ము 34.1 బిలియన్ డాలర్లు. గత సంవత్సరం ఇదే కాలంలో ఇది 26.4 బిలియన్ డాలర్లుగా నమోదైంది. దేశం నుండి తరలిపోతున్న పెట్టుబడులు 2017-18 నుండి పెరుగుతూనే ఉన్నాయి. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) మందగించడం, కార్పొరేట్ లాభాలు పడిపోవడం ఈ పరిస్థితికి కారణమని ఈవై ఇండియా ప్రధాన విధాన సలహాదారు డీకే శ్రీవాత్సవ తెలిపారు. 'ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణల నేపథ్యంలో ప్రపంచ వాణిజ్యం భారత్‌కు అనుకూలంగా లేదు. ఎగుమతులు, పెట్రోలియం ధరలు, సరఫరాలకు సంబంధించి మనం ఇప్పుడు క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాము. ఇప్పుడు ప్రపంచంలో సౌకర్యవంతంగా ఉన్న ఏకైక ఆర్థిక వ్యవస్థ అమెరికాయే' అని ఆయన చెప్పారు. 'ప్రస్తుతం నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితి, అమెరికా ఎన్నికల ఫలితాల కారణంగా పెట్టుబడిదారుల వైఖరిలో మార్పు వచ్చింది. ఫలితంగా దేశంలోని సొమ్ము డాలర్ల రూపంలో ఆస్తులుగా మారిపోతోంది' అని న్యూఢిల్లీలోని గ్రాంట్ థ్రాన్‌టన్ భారత్ సంస్థ భాగస్వామి రిషి షా తెలిపారు. సెక్యూరిటీల మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే విదేశీ ఇన్వెస్టర్లు ఇప్పుడు ప్లాంట్లు, ఫ్యాక్టరీల వంటి వాస్తవిక ఆస్తుల్లో కూడా ప్రత్యక్ష పెట్టుబడులు పెడుతున్నారని ఆయన చెప్పారు. కాగా అధికారిక గణాంకాల ప్రకారం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు.. ఒక దేశానికి చెందిన పెట్టుబడిదారు మరో దేశంలో స్టాక్స్, బాండ్లు, మ్యూచువల్ ఫండ్స్ వంటి ఆస్తులు కొనుగోలు చేస్తే అతనిని ఎఫ్‌పీఐ అంటారు) గత సంవత్సరం ఏప్రిల్-డిసెంబర్ మధ్యకాలంలో భారతీయ మార్కెట్ల నుండి రూ.2.5 లక్షల కోట్లను తరలించారు.

## పాతాళానికి రూపాయి



ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువ వెలవెల పోతోంది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత క్షీణించి నూతన రికార్డ్ కనిష్టానికి పడిపోయింది. సోమవారం డాలర్‌తో రూపాయి విలువ మరో నాలుగు పైసలు పతనమై డాలర్‌తో 85.83 కనిష్ట స్థాయికి దిగజారింది. భారత కరెన్సీ చరిత్రలోనే ఇది మరో రికార్డ్ కనిష్ట స్థాయి కావడం ఆందోళనకరం. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో 85.77 వద్ద తెరుచుకున్న రూపాయి విలువ.. ఇంట్రాడేలో ఏకంగా 85.84 కనిష్ట స్థాయిని తాకింది. స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, ఇతర దేశీయ బలహీన ఆర్థికాంశాలు రూపాయి విలువను ఒత్తిడికి గురి చేస్తున్నాయి. గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు బ్యారెల్ ధర 0.31 శాతం తగ్గి 76.27 డాలర్ల వద్ద ట్రేడింగ్ అయ్యింది. ఎఫ్‌ఐఐలు వరుసగా తరలిపోవడానికి తోడు భారత విదేశీ మారకం నిల్వలు డిసెంబర్ 27తో ముగిసిన వారంలో 4.122 బిలియన్ డాలర్లు తరిగి 640.279 బిలియన్ డాలర్లకు పడిపోవడం భారత కరెన్సీపై ప్రతికూల ప్రభావం చూపింది.

# ఈపీఎఫ్‌వో కనీస పెన్షన్ రూ.5 వేలకు పెరగనుందా?

ఫిబ్రవరి 1న సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో ఆమె వివిధ రంగాల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో జూఖీగా కింద కనీస పెన్షన్‌కు ఐదు రెట్లు, ఎనిమిదవ వేతన కమిషన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని, అత్యంత ధనవంతులపై అధిక పన్నులు విధించాలని కార్మిక సంస్థలు సోమవారం డిమాండ్ చేశాయి. వచ్చే బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ట్రేడ్ ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని ఏటా రూ. 10 లక్షలకు పెంచాలని, తాత్కాలిక ఉద్యోగులకు సామాజిక భద్రతా పథకాన్ని తీసుకురావాలని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీమ్‌ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1న సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో ఆమె వివిధ రంగాల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. ట్రేడ్ యూనియన్ కో-ఆర్డినేషన్ సెంటర్ (టియుసిసి) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి తివారీ సమావేశానంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే చొరవను ప్రభుత్వం విరమించుకోవాలని, బదులుగా అల్ట్రా రిచ్ వ్యక్తుల కోసం నిధులు సేకరించి అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రతా నిధులను సేకరించాలని అన్నారు. అయితే అదనంగా




రెండు శాతం పన్ను విధించాలి. వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారతీయ మజ్దూర్ సంఘ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పవన్ కుమార్ మాట్లాడుతూ.. ఉద్యోగుల పెన్షన్ స్కీమ్, 1995 (ఈపీఎస్-95) కింద చెల్లించాల్సిన కనీస పెన్షన్‌ను ముందుగా నెలకు రూ.1,000 నుంచి రూ.5,000కి పెంచాలని, ఆపై వీడీఏ (వేరియబుల్ డియర్‌నెస్) భత్యం) కూడా జోడించాలన్నారు. అలాగే పింఛను ఆదాయానికి పన్ను మినహాయింపు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు ఎనిమిదో వేతన సంఘాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని కుమార్ అన్నారు.

## బీసీసీఐ కీలక చర్యలు..!

# దేశవాళీ క్రికెట్‌లో సీనియర్ ఆటగాళ్లు?

ఆస్ట్రేలియా వేదికగా జరిగిన బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో టీమిండియా ఓటమి పాలైంది. సిరీస్‌లో భారత బ్యాటింగ్ లైనప్‌పై ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆస్ట్రేలియా పర్యటనలో విఫలమైన స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు ఇతర క్రికెటర్లను సైతం దేశీయ సీజన్‌లో తమను తాము నిరూపించుకోవాలని సూచించే అవకాశాలున్నాయి. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో ఇబ్బందికరంగా తయారైంది. రోహిత్, విరాట్ పేలవ ప్రదర్శన నేపథ్యంలో టెస్టుల్లో ఇద్దరి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. జట్టు ప్రదర్శన నేపథ్యంలో బీసీసీఐ వేగంగా స్పందించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని మాజీలు సూచిస్తున్నారు. ప్రస్తుతం రంజీ ట్రోఫీ రెండో రౌండ్ మొదలుకానున్నది. విజయ్ హజారే ట్రోఫీ వన్డే టోర్నమెంట్ సైతం జరుగనున్నది. దేశీయ సీజన్ ఫిబ్రవరి వరకు కొనసాగనుండగా.. క్రికెటర్లు అందరూ దేశవాళీ టోర్నీలో ఆడాలని కోచ్ గౌతమ్ గంభీర్, దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్ ఇప్పటికే సూచించారు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌ను పిలిచి దేశవాళీ టోర్నీల్లో ఆడేలా




విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి సీనియర్ క్రికెటర్లతో మాట్లాడించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. విరాట్ కోహ్లి చివరిసారిగా 2012లో ఢిల్లీ తరఫున యూపీపై ఘజియాబాద్‌లో రంజీ ట్రోఫీలో ఆడాడు. ఇక రోహిత్ శర్మ చివరిసారిగా 2015లో రంజీ ట్రోఫీలో పాల్గొన్నాడు. రోహిత్, విరాట్ రిటైర్మెంట్ ప్రకటించినా.. ఇద్దరి స్థానంలో ఆరుగురు క్రికెటర్లు పోటీపడుతున్నారు. ఇందులో తమిళనాడు ఎడమచేతి వాటం ఆటగాడు బీ సాయి సుదర్శన్ గట్టి పోటీ ఇస్తున్నాడు. భారత్-ఏ తరఫున ఆస్ట్రేలియా ఏతో జరిగిన టెస్టులో సెంచరీ సాధించాడు. హెర్నియా ఆపరేషన్ కారణంగా రీహాబిలిటేషన్‌కు వెళ్లాడు. ఫిట్‌నెస్ సాధిస్తే జూన్‌లో ఇంగ్లండ్‌తో జరిగే జట్టులో చోటు దక్కే అవకాశాలున్నాయి. కర్నాటక ఆటగాడు దేవ్‌దత్ పడిక్కల్‌తో పాటు రుతురాజ్ గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్, రజత్ పాటిదార్ పోటీలో ఉన్నారు. స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లో రజత్ పాటిదార్‌కు అవకాశాలు వచ్చినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. స్వదేశంలో ప్రతికూల పరిస్థితుల్లో అద్భుత ప్రదర్శన చేయగలిగిన బ్యాట్స్‌మెన్స్ కోసం సెలక్టర్లు కన్నేశారు. ఆస్ట్రేలియన్ టూర్‌లో అభిమన్యు ఈశ్వరన్ జట్టులో అవకాశం లభించినా.. బ్యాటింగ్ టీమ్ మేనేజ్‌మెంట్‌కు నచ్చలేదు. సర్ఫరాజ్‌కు ప్లేయింగ్ చోటు దక్కలేదు. ఆస్ట్రేలియాలో జస్ప్రీత్ బుమ్రా తప్ప మరే బౌలర్ రాణించలేదు. సిరాజ్ 20 వికెట్లు తీసినా.. పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. ప్రసిద్ధ్ కృష్ణ సిడ్నీ టెస్టులో ఆరు వికెట్లు తీసినా బౌలింగ్‌లో నిలకడ లోపించింది. ఆకాశ్ దీప్ సైతం ఆకట్టుకోలేకపోయాడు. ఆస్ట్రేలియా సిరీస్‌లో గాయం కారణంగా సిడ్నీ టెస్టుకు దూరమయ్యాడు.

# రోహిత్, విరాట్‌కు మద్దతు ప్రకటించిన యువరాజ్ సింగ్..!

ఆస్ట్రేలియా వేదికగా జరిగిన బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో ఓటమి తర్వాత టీమిండియా ఆటగాళ్లపై మాజీలతో పాటు అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేలవమైన ఫామ్‌తో ఇబ్బందిపడుతున్న ఆటగాళ్లకు మాజీ ఆటగాడు యువరాజ్ సింగ్ మద్దతుగా నిలిచాడు. రోహిత్ శర్మ, విరాట్‌పైనే విమర్శలు చేయడం సరికాదన్నారు. గత కొన్ని నెలలుగా టెస్టు ఫార్మాట్‌లో భారత్ ఓడిపోతూ వస్తున్నది. న్యూజిలాండ్‌పై స్వదేశంలో టీమిండియా 0-3 తేడాతో ఘోరంగా పరాజయం పాలైంది. స్వదేశంలో మూడు అంతకంటే ఎక్కువ టెస్టుల్లో భారత్‌కు ఇదే తొలిసారి క్లీన్‌స్వీప్. అదే సమయంలో పదేళ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో భారత్ 1-3 తేడాతో ఓటమిపాలైంది. రెండు సిరీస్‌లో ఓటమికి బ్యాటింగ్‌లో రాణించకపోవడమే కారణమని మాజీలు ఆరోపించారు. ముఖ్యంగా రోహిత్, కోహ్లీని లక్ష్యంగా చేసుకున్నారు. యువరాజ్ మాట్లాడుతూ.. తన వరకైతే న్యూజిలాండ్‌తో టెస్టుల్లో ఓడిపోవడం మరింత బాధాకరమని పేర్కొన్నారు. స్వదేశంలో 3-0 తేడాతో సరికాదన్నారు. ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోవడం ఇప్పటికీ ఆమోదయోగ్యమైందేనని.. ఎందుకంటే గతంలో రెండుసార్లు గెలిచారని.. ఈ సారి దురదృష్టవశాత్తు టీమిండియా ఓడిపోయిందన్నారు. గత కొన్నేళ్లుగా ఆస్ట్రేలియా జట్టు ఆధిపత్యం కొనసాగిస్తుందని.. ఇది తన అభిప్రాయమని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో కోహ్లీ సెంచరీ చేసినా.. తొమ్మిది ఇన్నింగ్స్‌లో కలిపి 190 పరుగులు మాత్రమే చేశాడు. రోహిత్ శర్మ ఐదు ఇన్నింగ్స్‌లో 31 పరుగులు మాత్రమే చేశాడు. వీరిద్దరిపైనే విమర్శలు చేయడం అన్యాయమని యూవీ పేర్కొన్నారు. గతంలో వారిద్దరు సాధించిన విజయాలను మర్చిపోతున్నారని.. ఈ కాలపు గొప్ప క్రికెటర్లలో ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో



భారత్ బలంగా పునరాగమనం చేస్తుందని స్పష్టం చేశారు. రోహిత్, కోహ్లీతో పాటు హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌పై తనకు పూర్తి నమ్మకం తెలిపాడు. సిడ్నీ టెస్టు నుంచి రోహిత్ శర్మ తప్పుకోవడంపై యూవీ ప్రశంసించాడు. మ్యాచ్ నుంచి తప్పుకోవడం చాలా పెద్ద విషయమని.. గతంలో కెప్టెన్ దూరం మ్యాచ్‌కు దూరంగా ఉండడం తాను ఎప్పుడూ చూడలేదని తెలిపాడు. తనకంటే ముందు జట్టును నిలబెట్టడమే రోహిత్ శర్మ గొప్పదమని పేర్కొన్నారు. అతను గొప్ప కెప్టెన్ అని.. మనం గెలిచినా.. ఓడియా అతను గొప్ప కెప్టెన్‌గా మిగిలిపోతాడని పేర్కొన్నారు. రోహిత్ కెప్టెన్సీలోనే వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఆడామని.. టీ20 ప్రపంచకప్ గెలిచామని గుర్తు చేశాడు యూవీ. జట్టు ప్రదర్శనను విశ్లేషిస్తూ విమర్శకులు సంయమనం పాటించాలని యూవీ సూచించాడు.

## స్పోర్ట్స్

### చాంపియన్స్ ట్రోఫీలో హార్దిక్, షమీ రీఎంట్రీ ఖాయం!

### జైస్వాల్, నితీశ్‌కు ఛాన్స్ దక్కేనా..?



చాంపియన్స్ ట్రోఫీకి సమయం దగ్గరపడుతున్నది. ఈ క్రమంలో జట్టు కూర్పుపై అభిమానుల్లో ఉత్కంఠ నెలకొన్నది. మినీ వరల్డ్‌కప్‌గా భావించే.. ఈ మెగా టోర్నీ ఈ ఏడాది పాకిస్థాన్, యూఏఈ వేదికగా జరుగనున్నది. ఫిబ్రవరి 19 నుంచి మొదలవనుండగా.. ఈ టోర్నీకి బీసీసీఐ ఇంకా జట్టును ప్రకటించలేదు. ఆస్ట్రేలియాలో టెస్ట్ ఓటమి తర్వాత సెలెక్టర్లు కూర్పు విషయంలో తీవ్రంగా చర్చించి తుది జట్టును ప్రకటించే ఛాన్స్ ఉంది. అయితే, టెస్టులకు, వన్డేలకు భారీ తేడా ఉంటుంది. ఈ క్రమంలో త్వరలోనే సెలక్షన్ కమిటీ తుది జట్టును ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. గతేడాది భారత జట్టు జూన్ తర్వాత ఎక్కువగా వన్డేలు ఆడలేదు.

**ప్రయోగాలు జోలికి పోకపోవచ్చు..**

గౌతమ్ గంభీర్ హెడ్‌కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాక భారత జట్టు కేవలం ఒక వన్డే సిరీస్ మాత్రమే ఆడింది. శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా ఓటమిపాలైంది. ఆ సమయంలో సెలెక్టర్లు దాదాపుగా జట్టులో కొత్త ముఖాలకు చోటు కల్పించారు. అయితే, ఐసీసీ మెగా ఈవెంట్‌లో పెద్దగా ప్రయోగాలు చేసేందుకు అవకాశం లేదు. రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగే అవకాశాలున్నాయి. అయితే, మిగతా వారిలో ఎవరికి అవకాశం దక్కనుందో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం అందరి దృష్టి ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాపైనే ఉంది. గాయం కారణంగా చాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటాడా? లేదా? అన్న అనుమానాలున్నాయి. అయితే, బౌలింగ్ భారమంతా బుమ్రాపైనే ఉన్నది. అలాగే, మహ్మద్ షమీ, హార్దిక్ ప్యాండ్యాలు పునరాగమనం చేసే అవకాశం ఉంది.

**జట్టు ఎంపికకు జనవరి 12 చివరి తేది..**

చాంపియన్స్ ట్రోఫీకి జట్టును ప్రకటించేందుకు జనవరి 12 చివరి తేదీ. అయితే, మార్పులు చేసేందుకు ఫిబ్రవరి 13 వరకు అవకాశం ఉంటుంది. ఇటీవల కాలంలో భారత క్రికెట్‌లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. గతేడాది శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో వైస్ కెప్టెన్సీ నుంచి హార్దిక్‌ను తప్పించి శుభ్‌మన్ గిల్‌కు ఆ బాధ్యతలు అప్పగించారు. చాంపియన్స్ ట్రోఫీలో హార్దిక్, శుభ్‌మన్ గిల్‌కు కాకుండా మరొకరికి వైస్ కెప్టెన్సీ ఇచ్చేందుకు అవకాశం ఉందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌గా ఉంటే.. వైస్ కెప్టెన్సీని బుమ్రాకు ఇచ్చే ఛాన్స్ ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు ఇంగ్లండ్‌తో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు కూడా జట్టును ప్రకటించనున్నారు. వన్డే సిరీస్‌తో పాటు చాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేసే జట్లలో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని తెలుస్తుంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆటగాళ్లను పరీక్షించేందుకు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ సన్నాహకంగా ఉపయోగపడనున్నది.

# హీరోయిన్‌గా మెగా డాటర్ రీ ఎంట్రీ

టాలీవుడ్ మెగా డాటర్ నిహారిక కొణిదెల సినిమాలకు మళ్లీ రీ ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తమిళ చిత్రం మద్రాస్ కారన్  లాంటి బ్లాక్ బస్టర్ కొట్టిన మలయాళ నటుడు షాన్ నిగమ్ ఈ సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. కలైయరసన్, ఐశ్వర్య దత్తా కీలక పాత్రలు పోషిస్తున్నారు.ల ఈ సినిమాకు వాలిమోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం పొంగల్ కానుకగా.. జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. మద్రాస్‌లో జరిగిన యధార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది.





## అనిల్ రావిపూడితో మెగాస్టార్ మూవీ.. ముహూర్తం ఫిక్సయినట్లేనా.?

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ఇటీవల వరుస సినిమాలకు ఒకే చెబుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెలతో సినిమా ఒకే చేసిన మెగాస్టార్ మరో క్రేజీ కాంబోను లైన్‌లో పెడుతున్నాడు. పటాస్, ఎఫ్ 2, ఎఫ్3 సినిమాలతో సూపర్ హిట్‌లు అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో చిరంజీవి ఒక సినిమా చేయబోతున్నాడు. అయితే ఈ సినిమా సంక్రాంతి కానుకగా అధికారికంగా ప్రారంభం కాబోతున్నట్లు తెలుస్తుంది. సినీ ప్రముఖుల సమక్షంలో జనవరి 15న పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకుని జూలై నుంచి రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ చేయనున్నట్లు టాక్. షైన్‌స్క్రీన్స్ సంస్థ నిర్మించనున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్ కథానాయకుడిగా నటిస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం'. ఈ చిత్రం జనవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇక వశిష్ట దర్శకత్వంలో చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ సినిమా 'విశ్వంభర' వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

## ఆర్జే బాలాజీ సూర్య 45 చిత్రానికి టైటిల్ ఫిక్స్

కోలీవుడ్ స్టార్ యాక్టర్ సూర్య వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి ఆర్జే బాలాజీ దర్శకత్వంలో నటిస్తోన్న సూర్య 45. ఈ చిత్రానికి టైటిల్ ఫిక్స్ చేశారన్న వార్త ఒకటి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ చిత్రానికి పెట్టైక్కరన్ టైటిల్‌ను ఫైనల్ చేశారని, దీనిపై అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని కోలీవుడ్ సర్కిల్ సమాచారం. మరి రాబోయే రోజుల్లో ఆర్జే బాలాజీ టీం నుంచి అఫీషియల్ అప్‌డేట్ వస్తుందేమో చూడాలి. ఈ చిత్రంలో ఆర్జే బాలాజీనెగెటివ్ రోల్‌లో కనిపించనున్నాడట. ఈ చిత్రానికి సాయి అభ్యాంకర్ సంగీతం అందిస్తున్నాడు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమా మీద అంచనాలు భారీగానే ఉన్నాయి. స్క్రిప్ట్‌లోని కోర్ పాయింట్‌పై ప్రభావం పడకుండా సూర్య సార్ కోసం చాలా మార్పులు చేశామని.. సినిమా టైటిల్ కూడా ఫైనల్ చేశామని ఇప్పటికే ఆర్జే బాలాజీ క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన సూర్య చేతిలో గొడ్డలి పట్టుకున్న ప్రీ లుక్ స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. సూర్య మరోవైపు స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో సూర్య 44 లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రానికి రెట్రో టైటిల్‌ను ఫిక్స్ చేశారు.రెట్రో టైటిల్ టీజర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది.



# 'పుష్ప 2 రీలోడెడ్'

## 20 నిమిషాల డిలీటెడ్ సీన్స్ యాడ్ చేస్తున్న మేకర్స్.!

అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బాహుబలి 2 రికార్డుతో పాటు బాలీవుడ్ అత్యధిక కలెక్షన్ల రికార్డును బద్దలుకొట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ క్రమంలోనే పుష్ప 2 మేకర్స్ సినిమా లవర్స్‌కు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో విడుదలకు ముందు డిలీట్ చేసిన 20 నిమిషాలను యాడ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. జనవరి 11 నుంచి యాడ్ చేసిన 20 నిమిషాల డిలీటెడ్ సీన్స్ జత చేయనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ డిలీటెడ్ సీన్స్‌లో పుష్ప ఎంట్రీ సీన్‌లో వచ్చిన ఫైట్‌లో వాటర్‌లో పడడంతో కట్ అయిన సీన్‌ను యాడ్ చేస్తుండగా.. దీనితో పాటు కన్నడ నటుడు తారక్ పొన్నప్పతో వచ్చే యాక్షన్ సీన్‌ని కూడా జత చేయబోతున్నట్లు తెలుస్తుంది.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com